
# మాష్టర్ సి.వి.వి గారి సత్యయోగం

## " భృక్త రహిత తారక రాజయోగం - మెమరి అండ్ మెమొరాండం"



# ముందుమాట

మాష్టర్ సి.వి.వి గారి యోగ విధానం –" భృక్త రహిత తారక రాజయోగం " గురించి తెలుగులో సవివరణ మైన గ్రంథాలు మార్కెట్లో లేవు. మాష్టర్ గారి యోగ విధానం గురించి ఈ గ్రంథం ఎన్నో సంవత్సరాల క్రితం "మెమరి అండ్ మెమొరాండం"గా ప్రచురించపడింది. దీని కాపీలు ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ ఉన్న ట్లుగా లేవు.. అందుకే రామ్తామీడియా తరుపున ఈపుస్తకంలోని కొద్ది భాగం ఈపుస్తకంగా అందిస్తున్నాము.

మాష్టర్ సి.వి.వి. నమస్కారమ్..........

సెప్టెంబర్–2016, రవిందర్,హైదరాబాదు.

డి.టి.పి.. కె.ఎస్.రావు గారు.

వెల– అమూల్యం...

××××××××××××××××××××××××××××××××××××××××××××××××××××××

## MASTER NAMASKARAM

పూజ్య మిత్రులు శ్రీ D. Narayana Rao వ్రాసిన **"Memory and Memorandum"** అను యోగ ప్రచురణాన్ని స్థాలీపులాకంగా చూడగలగటం మహద్భాగ్యంగా భావిస్తున్నాను.

గతించిన శతాబ్దకాలంలో **Blavatsky, Aravind** లు వ్రాసి లోకానికి అందించిన **Secret Doctrine, Life Divine** వంటి ప్రపంచ ప్రఖ్యాత రచనలవలె, **Master C. V. V.** అనుగ్రహించిన **"Memory and Memorandum"** అన్న దివ్యవిరచనం అతగయమూల్యమూ, గుప్త విద్యా సంకలితమూ అయియున్నది. దీనిని అస్మన్మిత్రులు అనువదించి అందరికీ అందుబాటు కావించటం ముదావహం.

భృక్త యోగాన్ని ప్రతిపాదించే ప్రచురణములే కొలది. శ్రీ గురుదేవులు అనుగ్రహించిన **Notes** ఎంతో దుర్గ్రాహ్యము అనిపిస్తుంది. అమదులోని భానా సాహిత్యము, భావ పరిపాకమూ, తత్వహృదయమూ వారి అనుగ్రహంతో యోగ అనుభూతితో మాత్రమే ఆకళించుకొనదగినవి. వారే అన్నారు " నా యోగ మార్గమును పరిపూర్ణముగా గురుతిం చుట యెవరికిని సాధ్యముకాదు" అంటే ఎంతో తపస్థాన, ఎంతో మధనం, ఎంతో అధ్యయనం ఉంటేగాని యోగసాధనా మార్గమూ, యోగమార్గ ప్రతిపాదక గ్రంథ విరచనం సాఫల్యం కాంచనేరదు. **"Master's Yoga Journal"** లో శ్రీ నారాయణరావుగారు కొన్న యేండ్లుగా గురుదేవుల యోగ రహస్యాలను వ్యక్తంచేస్తూ వస్తూనే ఉన్నారు. ఈ నూతనాను వాద ప్రచురణం వారి తత్వ చింతనానికి సమగ్రరూపం అనవచ్చును.

**Master** గారే అన్నారట: – నాయోగాన్ని ససిగా అనుష్టించుటకు శ్రద్ధళువులుకాని మీరు నా **Records** ను చూస్తారా "అని, అన్నట్లుగానే మనలో ఎక్కువమందిలో సాధనా పరతంత్రతయేగాని గూఢమూ, గుప్తమూ, తపోమాత్ర సాధ్యం, చింతనైకలభ్యం, అయిన యోగతత్వాన్ని గ్రహించే ప్రయత్నం కనుపింపదు. కాని శ్రీ నారాయణరావుగారు గుర ుదేవుల రచనలను తరచిచూచి వానిలోతులను సందర్శించే ప్రయత్నంలో ఈ ప్రచురణం ప్రత్యేక ప్రాముఖ్యాన్ని సంతరిం చుకొంటున్నది. కాబట్టి యిది మన యోగ మార్గమును ప్రాకాశింపజేసే కరదీపిక. మన యోగోద్యమం, మన యోగ వి ుత్రమండలి – శ్రీ నారాయణరావు గారికి ఋణపడియుంటుంది. ఈ ప్రచురణం భృక్య యోగమునకు సంబంధించిన యావద్విషయ సంజాతానికి అమూల్యమైన గనిగా , నిధానంగా భావింప దగియున్నది. తొలి వంద పేజీలలో ఆ విషయాలు తార్కికంగా తర్క సహంగానూ, వీని నడుమ **"Memory and Memorandum"** యొక్క అనువాదం మధ్యమణిగానూ కూర్చబడి యుండటం గమనార్హం.

యోగ స్వరూపం హేతుబద్ధమన్నారు. అది వైదికమ్గాని అవైదికంకాదు అన్నారు. దేహం నశ్వరమైనా మన ధ్యేయం అమృతత్వ సాధనం కాబట్టి ఆవశ్యకమే అన్నారు. యోగానికి, శాస్త్ర విజ్ఞానానికి – అనగా **Science** కు

వైరుధ్యం లేదని చూపేరు. నాలుగు సాధనా మార్గాలు చూపి వాని తారతమ్యమును విచారించారు. ఇతర యోగ మార్గాలతో మన యోగము తారతమ్య విచారం చేసి ప్రాశస్త్యాన్ని నిరూపించేరు. **Olidere III Name** యొక్క ఆంతర్యం వ్యాఖ్యాంతం ఆయింది. మన నవయోగం కేవలం యోగ మార్గం మాత్రమేకాక **Moulding line** అన్న విషయాన్ని స్పష్టం చేశారు. **New Model Pituitary regulations** లో మొదటిదానిలో **Stability formation** విషయమైన సూచన **(Indication)** పొందుపరుపబడి యున్నదన్నారు. **Twelve Specifies** కూ **Thirteen planetary forces** కూ మధ్యనున్న సమయం చూపెట్టారు. " భృక్త రహిత తారక మార్గం" అన్న ప్రకరణభాగం **Too Technical** గా కనుపించినా చక్కగా, సమగ్రంగా ప్రతిపాదితం అయింది. **"12000 Masters adjustments"** ప్రాముఖ్యం వివృతం అయింది. **Method of finding the boring number" – ……..** పేజీలో విశదం చేశారు. ఈ తీరుగా ఎన్నో యోగ రహస్యాలకు ఈ బృహత్ప్రచురణం ఆకరమైయున్నదన్న వినయం సువ్యక్తమై యున్నది.

సోమరాజుపల్లి వెంకట్రామయ్య **M. A**
తెనాలి

**20-5-87**

## మాష్టర్ సి. వి. వి. నమస్కారమ్స్

## పరిచయము

యోగ మిత్రులు శ్రీ డి. నారాయణరావుగారు ప్రచురించుచున్న మాష్టర్ సి. వి. వి. యోగదర్శిని అయిన పుస్తకమును చదివితిని. వారియొక్క కృషి యోగ సాధకుకలకు చాల అవసరము. ఎఅబక వారిని అభినందించు చున్నాను. ఈ సి. వి. వి. యోగము మనలో పనిచేయు విధానమును గురించి కొంత వివరముగా తెలిచికొందము. ఇందు వర్ణింపబడిన యోగవిశేషములు నా అనుభవమునకు సంబంధించినవే.

మాష్టర్ సి. వి. వి. గారి యోగాభ్యాసమంతయు అంతరంగ సమారాధనకు సంబంధించినదే కాని బయటకు తెలియవచ్చునట్టి ఆడంబరము ఏమియు ఉండదు. ఇందుకు ఉదాహరణము బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మాష్టరు సి. వి. వి. గారిని దర్శించుటయే. పూర్వము శ్రీ శాస్త్రిగారు కొన్న సంవత్సరములుగా అనారోగ్యముతో బాధపడేవారు. ఆరోగ్యము పొందుటకై బహిరంగ సాధనములన్నియు ఆశ్రయించి చూచిరి. మంత్రములు,జపములు, వ్రతములు మొదలగునవేగాక అన్ని వైద్యవిధానములను ఆశ్రయించి చూసిరి. ఏవీ వారిని రక్షింపజాలక పోయెను. అట్టి ప్రనాదకరమగు స్థితియందు శాస్త్రిగారు కుంభకోణము వెళ్ళి మాష్టరుగారిని దర్శించవలెనని కోరుకొనిరి. ఆ భావము మనస్సున కందినవెంటనే శ్రీ శాస్త్రిగారికి కొంత ఊరట కలిగినది. కుంభకోణము రైల్వేస్టేషనులో దిగినప్పుడు ఎంతో హాయిగొలిపెను. స్టేషన్ నుండి మాష్టరుగారి యోగాలయమునకు బండిలో వెళ్ళునపుడు ఆబండివాడు మాష్టరు గారియుక్క యోగమహత్తును గురించి వర్ణించి చెప్పెను. అందువలన శాస్త్రిగారికి ఉత్సాహము పెరిగెను. మాష్టరుగారి యోగాలయమునకు చేరినపుడు అచటనున్న స్వాములవారు ఎంతో ప్రేమతో శాస్త్రిగారిని పలకరించి కౌగలించుకొని బండిలోనించి దించెను. అప్పుడు శాస్త్రిగారికి సంతృప్తి కలిగెను. ఈ మంచి మార్పులు అన్ని యు శాస్త్రిగారు మాష్టరు గారిని చూడకముందే జరిగెను. అనగా మాష్టరు గారిలోని దివ్య చైతన్య ప్రభావమును యోగమహిమను వారికి దూరముగా నున్న వారియందు గూడ ధారాళముగా ప్రసరించుచున్నదని భావము. ఆ తరువాత శాస్త్రిగారు మాష్టరు గారిని దర్శించినపుడు మాష్టరుగారు చెప్పిన మాటలు వేదవాక్కులు. " నీ ఆరోగ్య రక్షణభారము నాది". అదే విధముగా శాస్త్రిగారు మంచి ఆరోగ్యవంతులైరి. తన చుట్టునున్న వారినందరిని ఈ యోగములో ప్రవేశపెట్టిరి. శాస్త్రిగారి యోగ మహత్తువలన అకాలమృత్యువు వాతబడకుండ ఇప్పటికి బ్రతికియున్నవారు పెక్కురు కలరు. అట్టి వారిలో నేనొకను. నాకు శాస్త్రిగారిచ్చిన బోధ ఇట్లున్నది. " ఈ యోగాభ్యాసము చేయుటయనగా ఏమి చేయకుండుటయే. మాష్టరు

సి, వి. వి గారిని సంపూర్ణముగా శరణుజొచ్చుటయే. భక్తి విశ్వాసములతో నీవు ఉదయ సాయంకాలములయందు 6 గంటలకు నమస్కారము చేయుము. కనులను మూసికొని పరమార్ధ కుతూహలివై కూర్చుండుము. మాష్టరు సి. వి. వి.గారొ యుక్క కృప అన్ని యోగ క్రియలను నడుపును. నీవు వారి శరణుజొచ్చిన చాలును. అందరియొక్క క్షే మమును గోరి అందరికి ఆనందము లభించవలెనని ప్రార్ధనచేయుము. చాలును. మాష్టరుగారు ఎవరికి ఏ సమయమున ఎంత యోగశక్తి నందించుట అవసరమో అంత భాగమును మాత్రమయ మాష్టరుగారు పాఠకుల కందింతురు. నీవు అధికముగా కోరిననూ అది లభించదు. అంతయు మాష్టరుగారి అనుగ్రహము.".

శ్రీ శాస్త్రిగారి యోగమార్గమును అనుసరించి మేము సాధనచేయుచున్నాము. యోగ సమావేశములకు ఎందరో యోగమిత్రులు హాజరగుచుందురు. వారి ఆధి వ్యాధులను గురించి తెలిసికొనుట ఎప్పుడు ఉండదు. అది అంతయు మాష్టరు గారికే వదలివేయుము. శ్రీవారి అనుగ్రహము వలన ఎందరికో సంపూర్ణ ఆరోగ్యము లభించు చున్నది. అసాధ్యమైన రోగములతో బాధపడువారుగూడ ఈ సాధనలో పాల్గొని మంచి ఆరోగ్యమును పొందు చున్నారు.

ఇటీవల ప్రార్ధనా విధానములో శ్రీ శాస్త్రిగారు ఒక నూతన విధానమును ప్రవేశపెట్టిరి.

" నీవు సమావేశమునకు వచ్చిన యోగమిత్రుల ఆరోగ్యము చక్కబడ వలయునని ప్రార్ధించుట వదలివేయుము. మాష్టరుగారి దివ్య స్మరణ ఒక్కటియే నీకు స్థిరముగా నిలబడి యుండినచాలును".

" మీ శరీరమును గురించిన ధ్యానముగాని, మీ ప్రాణశక్తిని గురించిన ధ్యానముగాని, మీ మనస్సును గురించిన ధ్యానముగాని మీకు ఇక ఉండరాదు. మాష్టరు సి. వి. వి. గారి ధ్యానమొక్కటి మాత్రముండవలెను. మీరు అంతయు మాష్టరునందు సమర్పణ చేయుడు. ఏకాగ్రమగు చిత్తముతో మాష్టరును ధ్యానము చేయుడు. అప్పుడు మీకేకాగ్రమగు వృత్తి లభించును".

" మాష్టరుగారి యొక్క దివ్యమైన తేజస్సు అందరిలో నిండారును. అందరియొక్క శరీరములు ఆనందాను భవమును పొందును" అని సెలవిచ్చిరి. ఆపైన శాస్త్రిగారు ఇచ్చిన యోగానుష్టానమే ఇప్పుడు నడచుచున్నది. ఈ యోగ సమావేశమునకు వచ్చిన సాధకుల ఆధి వ్యాధుల గురించిన ఆలోచనలతో ఇప్పుడు నడచుటలేదు. అయినను ఆ ప్రార్ధనా సమావేశములకు వచ్చిన వారికి శాంతము, సుఖము లభించుచున్నది.

శ్రీ నారాయణరావుగారు రచించిన యోగదర్శిని గ్రంధములోని మెమరీ – మెమొరాండం అన్న శీర్షిక క్రింద వర్ణించిన యోగాభ్యాసమునకు మా ప్రార్ధనా సమావేశములలో జరుగుచున్న యోగానుభవమునకు కొంత పోలిక యున్నది.

# మెమరీ – మెమొరాండం

మెమొరాండం అనగా మన ప్రజ్ఞయొక్క పరిధి అనగా జ్ఞానము విస్తరించునట్టి అవకాశము – ఈ విధముగా జ్ఞానము విస్తరించినప్పుడే మనలో అసాధారణమైన ప్రజ్ఞపనిచేయును. మెమొరాండంలో ఒక్కొక్క చిన్న విభాగము యొక్క ప్రభావమువలన మనలో సరిక్రొత్తఆలోచనలు విశేషమగు ప్రజ్ఞలు పనిచేయును. అలా పనిచేయునపుడు మనశరీరమును గురించిన, ప్రాణమును గురించిన జ్ఞానము ఆలోచనలుగూడ వెనుకపడిపోవును. శరీరమును గురించి స్పృహకూడ తొలగి పోవును. అట్టి స్థితినే గిడ్డీనెస్ లేక సమాధి యందురు. అది యొక దివ్యమగు యోగస్థితి. ఆ స్థితియందు నీ మనస్సుగూడ వేరుగ పనిచేయదు. ఒక దివ్యమగు స్పృహ యందు మనఃస్సు కలసిపోవును. అప్పుడే నీకు ఒక మెరుపు వలె జ్ఞానము ప్రకాశించును. దివ్య స్పృహ మూడు విధములుగా సాధన క్రమములో కనిపించినప్పటికి నిజమునకు ఒకే విధమైన సాధన. అట్టి స్థితిని పొందిన సాధకునకు ఒకమెరుపువలె జ్ఞానము ప్రకాశించును అని ఈ గ్రంధము యొక్క ......వ పేజీ ....., ..... పంక్తులలో చక్కగా వివరింబడినది.

" మన మార్గములో ఈ త్రివిధ మగతలు ఏకకాలమందే పని చేయవలయును. అట్లా పనిచేసినపుడు ఒక మెరుపువలె జ్ఞానము ప్రకాశించును".

ఈ వాక్యమును సాధకుడు భక్తితో ఆరాధన చేయదగిన మహావాక్యము – అభ్యాసము చేసి అనుభూతికి తెచ్చు కొనవలసినట్టి యోగసిద్ధి.

" మానవునకు ఒక ప్రజ్ఞాపరిధి గలదు. జగత్తుకుగూడ ఒక ప్రజ్ఞాపరిధి గలదు. వీటివలననే ప్రజ్ఞలో లోపము అనగా మగత ఏర్పడుచున్నది. పరిధిమీద కాక ప్రజ్ఞ కేంద్రమునుండి పనిచేసినచో ఈ మగత ఉండదు"

ఇప్పుడు మేము ప్రార్ధనా సమావేశములలో చేయుచున్న ప్రార్ధనలో మన ప్రజ్ఞ అనునది నేరుగా ఉండుటలేదు. మన ప్రజ్ఞ అన్నది అంతయున్నూ అనగా అన్నమయము, ప్రాణమయము, మనోమయము అయినదంతయునూ మాష్టరు మయము అగుచున్నది. మాష్టరు యోగ కేంద్రమునందు కలిసిపోవుచున్నది. అలా కలిసినప్పుడు ఆ సాధన చేయునట్టి మాకు పూర్ణమగు జాగ్రత్తస్థితియే యుండునుగాని మగత యనునది ఉండనే ఉండదు. ఆ మెరుపువలె మెరయునట్టి దివ్యానుభవము మన పరధుల నన్నిటినీ దాటి మహా తేజోవంతముగా పనిచేయుట తెలియుచున్నది. ప్రార్ధనా సమావేశ ములలో నున్నవారు కోరిననూ, కోరకున్ననూ వారి లోపములన్నియూ చక్కదిద్దబడుట జరుగుచున్నది. సమావేశమునకు హాజరుకాలేని వారికిగూడా ఈ మెరుపు చైతన్య ప్రభావము అందుచున్నది. ఈది చాల వింత గొలుపునట్టి యోగాను భవము.

మాష్టరు సి వి.వి. గారు ఈనూతన యోగవిధానమును **1910** వ సంవత్సరమ మే 29వ తేదీన ప్రారంభించిరి. సత్యయోగము అని మొదట దీనిని వ్యవహరించెడివారు. ఒంగోలులో **M. N.** గారు సాధనచేయునప్పుడు గూడ సత్య యోగ సాధకమండలి అనియే వ్యవహరించెడివారు. ఇంతకు పూర్వము యోగ సాధనములు ఎన్నియో గలవు. అవి సామాన్యముగా ఆ సాధన చేయునటువంటి సాధకునికొక్కనికే ఫలితము నిచ్చు నటువంటివిగా రూపొందించబడినవి. హఠ యోగాదులు సాధన చేయువారికి మాత్రమే యోగ ఫలితముల నిచ్చుట జరుగును. ఈ వ్రతములు, యజ్ఞములు మొదలగునవిగూడా చేయునటువంటివారి యొక్క ఇష్టములను సమకూర్చునవిగానే ఉన్నవి. మాష్టరు సి.వి.వి గారి యోగానుష్టానములో సాధకులందరకు యోగసాధనాఫలము లభింవవలెనని కోరిరి. అందరిలోనూ ఉన్నటువంటి లోపములను చక్కదిద్ది మానవుల నందరను దివ్య మానవులుగా మార్చవలయునన్నదే ఈ యోగము యొక్క పరమ లక్ష్యము. ఈ యోగసాధనలో కూర్చున్నప్పుడు మనలో నూతనమగు యోగ చైతన్యము పనిచేయుట ప్రారంభమగును. నూతనమగు ఉత్సాహము సాధకులైన వారందరి యందునూవిస్తరించును. వారిలోని వ్యాధులు, బాధలు క్రమముగా తొలగిపోవుట ప్రారంభమగును. ఈ శరీర నిర్మాణ ధర్మమునకు అనుకూలముగనే ఈ యోగశక్తి పనిచేయుట ఒక విశేషము. అనగా శరీర ధర్మములను అనుసరించియే శరీరమును ఒక దివ్యమగు పరిణామమునకు తీసికొని వచ్చుటకు ఈ యోగము సహాయపడుచుండును. కనుక యోగ సాధకులలో జరుగు యోగక్రియ వెలుపలినుండి చూచువారికి వింతగానూ, విడ్డూరమగానూ కనిపించును. ఈ యోగసాధన చేయువారి లౌకిక ప్రవర్తనముగూడా వింతగాగాని,

విద్దూరముగాగాని యుండరాదని మాష్టరు సి.వి.వి. గారు బోధించిరి. ఈ యోగ సాధనకు సమావేశమైన వారు పలుతీరుల వారుందురు.

అయినప్పటికీ మాష్టరుగారి ప్రార్ధనామహిమ అందరినీ చక్కబరచుటకే ప్రయత్నము చేయును. శరీరము శుష్కించిపోయిన పాఠకులకు పుష్టి లభించును. ఎక్కువ బరువుతో బాధపడు స్థూలకాయుల యొక్క బరువును అదే కాలమున మాష్టరు ప్రేయరు చక్కగా తగ్గించును. ఈ విధముగా పరస్పర విరుద్ధముగా నున్న వ్యాధులతో బాధపడు వారికి మాష్టరుగారి యోగానుష్ఠానము సహాయపడి ఆరోగ్యవంతులనుగా చేయుట ఇందలి విశేషము. పూర్వపు యోగసాధనా పద్ధతులయందు వ్రతములు, వానిని ప్రారంభించుటకు కావలసి వస్తు సామాగ్రి, మంత్రతంత్ర ములతో కూడిన ప్రధముల నిర్వహణ, వ్రతములు సమాప్తము చేయు విధానము మొదలగువాని భారము ఈ యోగ సాధకులకు ఉండదు. భక్తి ప్రపత్తులతో మాష్టరుకు అంతయు సమర్పణముచేసి శరణాగతి భావముతో వచ్చి కూర్చుండుట ఇందు ప్రధానమగు యోగ లక్షణము. మాష్టరుగారి యొక్క అనుగ్రహము వలన ఎవరికి ఏకాలమున ఎంత యోగశక్తి లభించవలయునో అంత శక్తి పాఠకులందరకు ఏక కాలముననే లభించుట ఒక విశేషము. ఈ విషయములన్నియూ ఈగ్రంధమునందు చక్కగా వివరింపబడినవి. పాఠకులు భక్తి శ్రద్ధలతో ఈ గ్రంధమును పఠించవలెను. స్వయముగా ఇందలి యోగ అభ్యాసములను ఆచరణలో పెట్టవలెను. ఆ యోగ సాధనవలన సలిగిన ఫలితమును అందరూ పొందవలెనని మేము కోరుచున్నాము.

గుంటూరు
ప్రభవ వైశాఖ
బ॥ నవమి శుక్రవారం
21-5`87

ఇట్లు
కొత్త రామకోటయ్య

## MASTER NAMASKARAM ఒక్క మాట

**Master C. V. V. Namaskaram** ఒక తారక మంత్రము. ఎవరికి ? వారికి నమస్కరించినవారికి. మనసా, వాచా, కర్మణా: కాలప్రవాహమునబడి కొట్టుకొని పోవువాడికి పట్టుగొమ్మ. కాలాని కాలగతి తెలిసికొని తరుణోపాయము నాలోచించుకొనుటకు. అట్లే అయోమయ అంధకారస్థితిని తరించుటకు చేతిలో దీపము **(Torch light).** ఈ కాలప్రవాహమున చేతనా చేతనములన్నియు, కాలక్రమమున తమ అస్థిత్వమును కోల్పోవుచున్నవి. బుద్ధి జీవులైన మానవులు అట్టి నిస్సహాయస్థితిని తెలిసికొని, తరుణోపాయము గానక, కనిపించని దటవములకు మొరపెట్టు కొనుచున్నారు.

ఏ ప్రాణ తత్వము నుండి యీసృష్టి నేటివరకు కొనసాగినదో, అట్టి తత్వము తనలోని సత్య, నిత్య, ఆనంద ములను కూడ ఈ సృష్టిక్ప్రసాదించవలెనని సంకల్పించిన కారణముగనే మానవ మూర్తి **"Master C. V. V."** గారి అవతరణము. వారి మూర్తిమత్త్వము **(Personality)** దయ, గాంభీర్యములతో నిండి తిణికిసలాడుచు, చేయిచాచి అడిగినంతలో గ్రహించి భరించగలిగినంత మేరకు, పొంగి ప్రవహింపజేయ సిద్ధముగా నున్నట్లు తోచును.

విశాల విశ్వమునకు వెనుకనున్న నిర్గుణ పరబ్రహ్మము యొక్క అమతతాంతములలో జనించిన "నూతన సంకల్పము" ను సిద్ధింపజేయుటకు, శ్రీ మాష్టరుగారు భూమిని కేంద్రముగా చేసికొని, మూర్తీభవించిన ఆదితత్వముగా కార్యక్రమమును నడుపుచున్నారు. అట్టి కార్యక్రమములోని ప్రధమచర్యగా, ప్రస్తుత సృష్టి పరిణామములో నూతన **"Principle"** ను ప్రవేశపెట్టిరి. దాని ప్రభావముననే విశ్వములోని ప్రతి అణువు, ప్రతి జీవియు తికెరుక లేకయే నూతన సంకల్ప ఫలసిద్ధివైపు పరుగిడుచున్నది. ఈ కార్యమును, ఇంకా త్వరిత పరచుటకు, ప్రస్తుత సృష్టి పరిణామముల లోయిదివరకే అత్యున్నత స్థితి నందుకొన్న మానవులలో (శ్రీవారిని సమీపించిన వారిలో) కూడ ఈ నూతన **Principle** ను నేరుగా, ప్రవేశపెట్టిరి. ఈ నూతన **"Principle"**త్వరితగతిన ఫలప్రదమునొనర్ప శ్రమించుట, సంకల్పశక్తియు కార్య దీక్షయుగల మానవులకు తక్షణ కర్తవ్యమైనది.

ఈ కర్యవ్య ప్రేరణయే శ్రీయుతులు దిడిగి నారాయణరావు గారిని, శ్రీ మాష్టరు గారు ప్రసాదించిన సాంకేతిక శబ్ద సాహిత్యమును యధాతధముగా తెనిగించి అందరికి అందించునట్లు చేసినది. అట్టి ప్రేరణ కారణముగ, శ్రీయుతులు రాయసం బుచ్చి రామచంద్రరావుగారు, మద్ది సుబ్బారావుగారు, **P.** కేదారేశ్వరరావుగారు, **R.S.P.** శాస్త్రిగారు, **K.** రాజా రావుగారు, **K.** రంగాచార్యులుగారు, **P.** నరసింహారావుగారు, **P.V. D** గుప్తగారు నిర్విరామ కృషిచేసి ఈ సాహిత్యమునువెలువరింప పీనిక వహించిరి. ఇకపై చదువరులుగూడ ఈ నూతన సంకల్పసిద్ధికి శ్రమించి, తాము సత్ఫలితములను పొంది, తమతోటి వారుకూడ తత్ఫలితములను పొదుటకు దోహదము చేయుదురుగాక !


ఆదితత్వము ప్రసాదించ సంకల్పించిన "సత్య, నిత్య, ఆనందములను" పొందిన మానవాళి (మనతోకూడ) స్వరూప స్వభావము లెట్లుండగలవో, ఆ ఆది తత్వమునకే ఎరుక. మన ఊహ కందని స్థితి, ఊహకందనాంత మాత్రమున ఆశ విడుచుకొనగలమా? ఆ సంకల్పము ఆద్యతనభావిలో సిద్ధించవలెననెడి తీవ్రమైన ఆకాంక్షతో తపస్సుచేసి మనముగూడ అట్టి స్థితికి అర్హత సంపాదింతుముగాక. ఈ యోగ (తత్వ) సాహిత్య సదవగాహన, వజ్ర సంకల్పములతో యోగ సాధనయే ఆ తపస్సు.ఈ యోగ మార్గమే నూతనమైనది. యోగ సాహిత్యము క్రొత్తది, దాని సహాయమున అపారమైన ఆ పరమాత్మ తత్వమును మానలోనికి ఆహ్వానించి, ఇముడ్చుకొని, స్థిమితపడి, మనకు ప్రసాదించ సంకల్పించిన సత్య, నిత్య, ఆనందములను అనుభవింతముగాక.

సర్వశక్తిగల **(OMNIPOTENT)** "ఆదితత్వ సంకల్ప"కారణముగ సాధనలోనికి వచ్చిన "సత్యయోగము" నెఱవేతకపోవుట అనునదిలేదు. ఆ సంకల్పము శీఘ్రముగ నెఱవేరవలయునని మన తపస్సు.

ఘడియారం చంద్రమౌళీశ్వరశాస్త్రి

గుంటూరు 21-5`87

# Master C. V. V.గారి జాతకము



[ధ్రువనాడి అంతర్గతము]

ఓం

మాష్టరు సి. వి.వి.గారు

జననమందిన కాలము

శ్రీ విభవనామ సం॥ర శ్రావణ బ॥ 1

జయవారము, ధనిష్ఠ 2 చరణమున

ఉదయాది ఘ.10-36 వి.లకు

(4-8-1868, 10-20 A. M.)

నిరయనము ననుసరించి గ్రహస్థితి

| | | |
|---|---|---|
| చంద్రుడు | 27°-54' | మకరరాశి |
| రవి | 20°-27' | కటకం |
| బుధుడు | 1°-22' | కటకం |
| శుక్ర | 24°-10' | మిధునం (వక్రీ) |
| కుజ | 1°-33' | మిధునం |
| గురు | 22°-23' | మీనం (Stationary) |
| శని | 7°-14' | వృశ్చికం (Stationary) |
| రాహు | 4°-47' | సింహం |
| కేతు | 4°-47' | కుంభం |


జననకాలమునకు కుజదశాసేషము సం. 3-7 నెలలు


| | | | |
|---|---|---|---|
| గు | | | కు.శు |
| కే | రాశి | | ర.బు |
| చం | | | రా |
| | శ | | లగ్న |

| | | | |
|---|---|---|---|
| | | రాశి | |
| | అంశ | | బు |
| ర. గు | | | ల |
| | కే | కు | చం.శ |

సాయనము ననుసరించి గ్రహస్థితి

| | | |
|---|---|---|
| చంద్రుడు | శత 4 పాదం | కుంభం |
| రవి | 12° | సింహం |
| బుధ | 23° | కర్కాటకం |
| శుక్ర | 16° | కర్కాటకం |
| కుజ | 23° | మిధునం |
| గురు | 14° | మేషం |
| శని | 29° | వృశ్చికం |
| రాహు | 26°...37 | సింహం |
| లగ్న | 17° | తుల |




శ్రీవారు లోకమునకు నూతన యోగమార్గమును
ప్రసాదించిన శుభదినము 29-5-1910
రాత్రి గoll 8-30 నిll లకు

## మాష్టరు సి.వి.వి.

నసధవకలివర్షే, వైభవే, కర్కిమాసే,
ధరణితనుజవారే, వారుణార్ఘాంత్యపాదే,
ప్రభవతిహి పురోయం తౌలలగ్నే మహాత్మా
పరపురుషకటాక్షాత్ స్వేన సిద్ధాత్మయోగీ. 1

బ్రహ్మాంశోఽయం మహాత్మా
మునిజనమహితో బ్రహ్మతుల్యావతారః
సాక్షాద్బ్రహ్మప్రభావః
“ప్రణతనిజజనాన్ స్వాత్మతుల్యాన్ కరోతి”
పంచాశద్వాచ పశ్చాత్
సముతితమహిమా కేన వాఙ్మాయతేఽస్య?
ప్రాయో యోగప్రభావాత్
విజితమృతిజరో బ్రహ్మలోకాతిచారీ 2

సాక్షాద్బ్రహ్మాంశజాత స్సకల గుణగణై
ర్భ్రహ్మతుల్య శ్చిరాయుః
భూమ్యాం శిష్యాధికానపి నయతి పరం
బ్రహ్మవాక్యోక్తియోగాత్
ముక్తస్త్రైగుణ్యబంధాత్ గ్రహగతిజఫలం
తస్య వక్తుం న శక్యమ్
యస్మా ద్బ్రహ్మాదితుల్య స్సురగణ సహిత
శ్చిత్రచారిత్ర యుక్తః 3

ఆత్మజ్ఞానపరాయణోఽతి నిపుణో బౌద్ధప్రధానో గుణీ
హృష్టోలౌకికమార్గతో న చలతి ప్రఖ్యాతశిష్యవ్రజః
సౌమ్యోక్తి ర్బహువిత్తదారయః సద్రహ్మ తేజోజ్వలన్
అత్యాయుర్విజితేంద్రియో నతనృపో వైరించయోగోభవేత్ 4

భృగుసుత హిమసూన్వోః కర్మగే మిత్రభాగే
సురగురు సప్తమస్థే విత్తగే సూర్యసూనౌ
దినకర ఫణిలాభే ధర్మగే భూమిపుత్రే
ఉడుపతి సుతరాశౌ జాయతే బ్రహ్మతుల్యః 5

గాథాంశే తులాలగ్నే లగ్నేశే కర్మరాశిగే
వృశ్చికాంశే కమలనాథే లగ్నాధీశే బలాన్వితే 6
లాభే కటకాంశగే హేళి, పంచమే ఝుషగాంశగే శశీ
భాగ్యే అజాంశగే భౌమే, కర్మే మృగాంశగే బుధే 7

ద్యూనే తులాంశగే జీవే, విత్తే మీనాంశగే శనౌ

లేయే వృశ్చికాంశగే రాహుః పంచమే వృశ్చికాంశగే శిఖీ 8

తద్దేవతా ద్యవక్తద్యం, మానషోఽయం భవేద్ధ్రువమ్
గౌరవర్ణ శరీంః స్యాత్, సమగాత్రః ప్రగల్భవాన్ 9
సువర్ణ సదృశో దేహః, ద్విపంచాశ త్తమవత్సరాత్
రూపౌదార్యగుణైర్యుక్తః, ప్రసన్నముఖ, నేత్రవాన్ 10

అన్యేఽపాకృతదేహః స్యాత్ పునర్జన్మ న విద్యతే
ధ్వజమత్స్యాంకితౌ పాణీ, దేహే లాంఛవనం యుతః 11

విద్వావా నింగితజ్ఞశ్చ, నీచభాషా సమర్ధకః
ఇంగితజ్ఞో, గుణగ్రాహీ, సర్వదా సరసప్రియః 12

పరేంగితజ్ఞ శ్చతురః సర్వేషా మపి మైత్రవాన్
వాహనా త్పతనం చైవ, తన్మూలాచ మహావిపత్ 13

స్వీకారయోగశ్చాస్యస్యాత్, అన్యవర్గే భవిష్యతిః
బాల్యే స్వీకారయోగః స్యాత్, తత్పితామృతిమాదిశేత్ 14

స్వీకారాత్పూర్వకాలేతు, తత్పితా మృతి మాదిశేత్
పితృష్వస్రా స్వీకృతః స్యాత్, జాతకోఽయం నసంశయః 15

తత్పితా ప్రబలశ్చేతి, బహుక్షేత్రాధికారవాన్
బుద్ధియుక్తి కలావిజ్ఞః మృదుభాషీ ప్రియంవదః 16

అదృష్టశాలీ ధర్మాత్మా, దారద్వయమతో భవేత్
ద్వితీయాఽదృష్టశాలీచ, భర్తార మనువర్తతే 17

భర్తృవాక్యానుసారీ స్యాత్, పరబ్రహ్మ సమాజ్ఞయా
బ్రహ్మలోకాదివృత్తాంతం, వేత్తీ యోహప్రభావతః 18

స్థానాత్ స్థానేషు సంచారః జాతకస్య న సంశయః
అనేకమిత్ర సంపన్నః ఖండభూపాలమైత్రకృత్ 19

ప్రభూణా మపి తౌల్యేన, వస్తువాహన సౌఖ్యవాన్
ఆబాల్యా దమితః శ్రీమాన్, సర్వలోక పురస్కృతః 20

వివిధాద్భుత చారిత్రం, దుర్లభం తు కలౌ యుగే
వేద వేదాంతతత్వజ్ఞః, తత్త్వవిత్ తత్త్వబోధకః 21

వేదశాస్త్రార్థతత్త్వజ్ఞః, బ్రహ్మనిష్ఠాపరోభవేత్
సమదృష్టియుతో లోకే, సర్వేషాం నయనప్రియః 22

స్వేనైవ దృషయోగః స్యాత్, పూర్వజన్మ ప్రభావతః
యోగీశ్వరో దానశీలః, మహాశౌర్యపరాక్రమః 23

దైవసాన్నిధ్య మాదేశ్యమ్, బహుసంరక్షకో భవేత్
సాత్వికో గుణవాంశ్చేతి, శ్రీమాన్ దీనదయాపరః 24

దాక్షిణ్యశాలీ దాతాచ, సర్వేషాం ప్రియదర్శనః
ఆత్మజ్ఞానీ, సుధర్మాత్మా, యోగానుష్ఠానవాన్ భవేత్ 25

బహుశిష్య సమాకీర్ణః, సద్గోష్ఠి సమలంకృతః
ఇహలోకేతు విఖ్యాతః, సాధూనా మపి మైత్రవాన్ 26

సాధుసంగమ మాప్నోతి, కోపహీనో భవేద్ధ్రువమ్
పిత్రార్జితం బహుస్వం స్యాత్, స్వార్జితేన విహీనవాన్ 27

పిత్రార్జితంచ సర్వేషాం, విక్రేష్యతి పదే పదే
జాతకః ప్రబలో ధీమాన్, సర్వేషా ముత్తమోత్తమః 28

బ్రహ్మలోకాది వృత్తాంతం, వేత్తా యోగ ప్రభావతః
శిష్యాణాంచ తథా విద్యా, తస్యానుగ్రహ మాత్రతః 29

స్వానుగ్రహేణ మూకంచ, కుర్వన్ పండితసత్తమమ్
వ్యాధిగ్రస్త నరాణాంచ, దృఢగాత్రంస్వతేజసా 30

తస్య వాక్యాను సారేణ, శిస్యాణాం హృది తేజసః
జాతకోక్త్యనుసారేణ, స్వస్తివృద్ధి స్సదా భవేత్ 31

జాతకః ప్రబలో ధీమాన్, బ్రహ్మతేజో జ్వలన్నపి
బ్రహ్మధ్యానపరాణాంచ, శిష్యాణాంచ తథా భవేత్ 32

విచిత్రహర్మ్యారామాణాం, వాపీకూప తటాకకృత్
అమానుషకృతి శ్లోకే, లోకాలోకేషు దర్శన 33

యోగమార్గప్రదశ్చేతి పరబ్రహ్మప్రసాదతః
విశాలగృహనిర్మాణం, శిష్యమూలా త్కరిష్యతి 34

నిత్యమన్న ప్రదాతాస్యాత్, బ్రహగమసాన్నిధ్య మాదిశేత్
ద్వితీయ భార్యయా సౌఖ్యం, వేత్తీ యోగప్రభావతః 35

బ్రహ్మలోకాది వృత్తాంతమ్, భార్యామూలా త్కరిష్యతు
జాతకోऽనుగ్రహేణైవ, దివ్యం చక్షుః ప్రదాస్యతి 36

దేశాంతరేషు విఖ్యాతః, సాక్షాద్బ్రహ్మేవ చాపరః
మంత్ర దేవద్విజాతీనం, స్థాపనం చ తథాభవేత్ 37

అనేకాశ్రితరక్షస్యాత్, విప్రాణాం పూజకో భవేత్
యోగప్రాబల్య మాదేశ్యమ్, బ్రహ్మసాన్నిధ్యమాదిశేత్ 38

సద్గోష్ఠిభి ర్యుతో ధీమాన్, బ్రహ్మవాక్యం శ్రుణోతిచ

స్వశిష్యా ఏవ యత్కించిత్, అస్యపూర్ణకృపాస్పదాః 39

జన్మకర్మాదివృత్తాంత, మన్యేషాం బ్రూయతే ధ్రువమ్
విరాట్సమానో భగవా, నావిర్భూయి మహీతలే 40

కేషాంచి దద్భుతాకార, మమరత్వం కరిష్యతి
సువర్ణసదృశో దేహో, ద్వాత్రింశల్లక్షణో భవేత్ 41

అన్నదానం విశిష్టం స్యాత్, శిష్యమూలా త్కరిష్యతి
బ్రహ్మావాక్యానుసారేణ, ఆశ్రితానాం సురక్షకః 42

బ్రహ్మణోహి సదా ధ్యానమ్, బ్రహ్మణైవ సుభఅషితమ్
ఇహలోకే మహాత్మాచ, వక్తవ్యం బహుళో భవేత్ 43

ఫలాని గ్రహచారేణ, సూచయంతి మనీషిణః
కో వక్తా తారతమ్యస్య, తమేకం వేధసం వినా 44

కలౌ యుగప్రభావేణ, పండితై ర్దూషణం భవేత్
పశ్చా త్సౌఖ్య మవాప్నోతి, విద్వదాగమనం భవేత్ 45

12–5–1922 తేదీన మాష్టర్‌గారు స్థూలమును వీడిరి. కనుక మిగిలిన శ్లోకములు వ్రాయలేదు.

## జిజ్ఞాసువులకు ఈ యోగపద్ధతి

ఈ యోగపద్ధతి 1910 మే మాసాంతమున అతి నిరాడంబర పరిస్థితులలో ప్రారంభమయినది. అయ్యది ఈ యుద్యమ ప్రతిష్ఠాపకులయిన **Master C. V. V.** ఈ భూమండలమున నూత్న పరిణామ ప్రకరణమును ప్రప్రథమమున స్థాపించుటకై స్థూల మానవ కేంద్రముగా ఏర్పడిన సమయమని చెప్పవచ్చును. దీనిని క్రింద తెలుప బోవు కారణముల వలన ప్రత్యక్షానుభూతి మార్గమని నిర్వచింప వచ్చును. వారు తమ పూర్వ స్నేహితులను, బంధు వులను కొందరిని చేర్చి కోరిన వారి కెల్లరకు పంచియిచ్చుటకై తమ హసతగత మయియున్న ఆత్మోన్నతి కనువగు సాధనోపాయములను తమతో కలసి అనుష్ఠించిన యెడల మానవ విజ్ఞాన చరిత్రము విని యెరుగనట్టియు ఈ వ్యక్తి లోకమున దగినట్టియు సిద్ధ్యున్నతుల పదములను వారు పొందగలరని బోధించి తన్మూలమున ఈ సంఘమునకు ప్రాతిపదికను వేసిన వారైరి. ఈ నూతన మార్గ ప్రారంభము సర్వచైతన్యమున కాకరమయిన ఆ యాదికారణము యొక్క అనుగ్రహ సంజాత మనియు ఎన్నడును మఱి ఏ మానవుడును చేసినదియు-చేయగల్గినదియు కాదనియును ఆయన తన యిచ్ఛవచ్చినప్పుడు ప్రస్తుత సృష్టి విధానములో ప్రవేసించి పరిణామ పథమున నూతన ప్రజ్ఞను కల్గించు ననియు, తన నూతన విధానములోనికి చేరగోరువారిని యదృచ్ఛచే చేర్చుకుని వారియందును వారి ద్వారా విస్తృత సాధనములను కల్పించుకొనుననియు ముందుగా మనము స్పష్టముగ తెలిసికొనవలసి యున్నది. నిమ్నావస్థయందున్న సృష్టి క్రమమున ఉత్తమగణ్యమగు మానవజాతి కంతకు అనువర్తించి ప్రస్తుత సృష్టి పరిస్థితులనుబట్టి కాలబద్ధుడయి యున్న ప్రతివ్యక్తికిని నిత్యత్వమును పొందింపగల జీవితోత్తేజమును ఇచ్చుట ఈ నూతన విధానముయొక్క పరమార్థ మయి యున్నది. మానవ సామాన్యునిచేగాక ఆదికారణుడయిన యాపరమ పురుషునిచే ప్రతిష్ఠించబడిన ఈమానవ విధాన ము యొక్క ఉద్దేశ్యమును చక్కగా గ్రహింప వలయునన్నచో, యోగమానగా నేమి ? ఈ సృష్టి క్రమములో మానవుని స్థానమేది ? ఆత్మవికాస సాధనమయిన ఈనూత్న ధర్మము మనవు నెచ్చట చేర్చుచున్నది ? అని యించుక విచారింప వలసియున్నది. మఱియును పైన చెప్పిన నూతన పరిణామ ప్రకారము ప్రకృతము సృష్టించబడిన పదార్థములలో ఉత్తముడయిన మానవుని సమగ్ర విలక్షణత్వ సమన్వితమయిన క్రొత్త పదార్థముగా మార్చునది కనుక దీనికి "నవవిధాన" మని పేరిడితిమని మఱువగూడదు.

ప్రస్తుతమున్న అన్ని యోగమార్గముల యందును, రహస్య తంత్రములయందును మానవుడు పొందదగిన గమ్యస్థానమొక్కటియే. అనగా ఈ నూతన మానవ ఒరిణామ ప్రకారము ననుసరించి మానవ ప్రకృతిలో అంతర్గర్భిత మైన శక్తుల ననుసరించి భౌతికపరిధుల నతిక్రమించి ఉన్నతావస్థలో మహానంద మనుభవించుటయే ఆ సమాన ధర్మ మయియున్నది. స్థూలశరీరము తన స్వాభావికాశక్తతచే సమాధి పారవశ్యము మహానందస్థితి మొదలగు నుదాత్తావస్థల యొత్తిడిని ఒక్క బిగువున భరింపజాలకుండుటచపేదో ఒక విధమయిన స్థూలశరీర విస్తృతికి పాలుగావలసి వచ్చినది. అనగా స్థోల దేహమున కేదో విధముగా నష్టము కలిగించుటచేతనే యోగము సిద్ధించుచున్నది. అందుచేతనే ఈ యోగ సాధనలలో కొన్నటియందు స్థూల శరీరము నుపేక్షించుటయు, క్లేశపెట్టుటయు సంభవించుచున్నది. స్థూలశరీరమును విడువలిదే సమగ్ర ముక్తిని పొందజాలమని చెప్పు సిద్ధాంతులును కలరు. ముక్తియన నేమియో సంపూర్ణముగా తెలియక పోవుటయే కాక ఈ సిద్ధాంతమునల స్థూలదేహ నిర్మాణము యొక్కయు తత్కార్యముల యొక్కయు విలువలను గుర్తింప లేకున్నవి. సమాధిస్థితియందు లభించునటువంటి జ్ఞానమంతయు, ఒక వస్తువును ముఖాముఖిగా జాగ్రదవస్థలో చూచి నప్పుడు కలుగు జ్ఞానముయొక్క నిశ్చయము లేక, స్వప్న ప్రవేశముగనే మనము గమనించవలసి యున్నది. జాగ్రదవస్థలో నుండు జ్ఞానమునకును, సమాధ్యవస్థలో నుండు జ్ఞానమునకును కలుగు పరిచ్ఛిన్నతయే ఈ లోపమునకు కారణము. జాగ్రదవస్థలోని విషయములు ఇ,త వివరముగా జ్ఞాపకము పెట్టుకొన్నను, ఒక యవస్థనుండి రెండవ యవస్థకు మార్పు శీఘ్రముగా కలిగినను, నూతన పరిస్థితులు వింతగనే కన్పట్టును. ఈపూర్వసాధనలలో ఎట్టి యౌన్నత్యమును సంపాదించినను ఒకయవస్థలో నున్నప్పుడు ఇతరావస్థలలోని పరిస్థితులతో ఏకకాలమున సంబంధము లేకపోవుటయు తన్మూలమున కలిగిన పరిచ్ఛిన్నతయు ఈపద్ధతులలోని పెద్దలోపముగ నున్నది. ఈలోపము వీరవలంబించు సాధన

ములకు సంబంధించినదికాక, మానవ ప్రకృతి యందలిది అనియే చెప్పవలసియున్నది. వీరవలంబించు సాధనలు మానవ ప్రకృతి కనుగుణముగనే యున్నది. అపరిచ్ఛిన్న జీవితమును, అపరిచ్ఛిన్న జ్ఞానమును సాధ్యపరచునట్టి పరిస్థితులు మానవ ప్రకృతిలో లేవని స్పష్టమగుచున్నది. ఈ నూతన విధానము అపరిచ్ఛిన్న జీవితమునకును, అపరిచ్ఛిన్న జ్ఞానమునకును కేంద్రమును కల్పించుటయే పనిగా పెట్టుకొన్నది. కనుకనే దీనికి నూతన సృష్టి యనియు, నవ్యపరిణామ మనియు నామములు. సృష్టి పరిణామము యొక్క ప్రస్తుత స్థితిలో ఈ యుత్కృష్ట కార్యమును సాధారణ మానవుడు కానీ, అతిమనునశక్తి సంయుతులగు లోకపాలకులుగానీ సంకల్పించక, ప్రారంభించక, లోకాతీతుడయిన ఆదికారణుడే ఏల పూనుకొనెనో, మనము సులభముగా గ్రహింపవచ్చును. ఈ యాదికారణమే సృష్టిలోని భౌతికాంతరువులో ఉన్నత పదార్థమగు మనుష్యుని లోనికి దిగి, అవసరమైన మానవ పునః సృష్టిని కావించుచున్నది. ఎవరు తన మొదటి స్థూల మానవ స్వరూపమున ఈనూతన విధానమున కధిష్ఠాత అయ్యెనో, ఎవరియందు, ఎవరి ద్వారమున ఈనూతన విధానము కేంద్రీకరించుకొని విజృంభించెనో, ఆ మహాపురుషుడు భాషా సౌలభ్యముకై 'మాష్టరు' అని పిలువబడును.

ఈ నవవిధాన ప్రకారము ఆదర్శమును ఆచరణలోనికి తెచ్చు మార్గమును, దృష్టి భేదముతో నిర్వచించ వచ్చును. దీనికి ఉదాహరణముగా ప్రపంచము యొక్క ఉత్తమ నిర్వాణ విషయమున మన విజ్ఞానము ప్రసరించినంత వట్టు అతి ప్రాముఖ్యవంతమగు సంగతిని ఈ సందర్భమున పొందుపరచ వచ్చును. పతంజలి యోగ సూత్రముల యందు కాకున్నను, యోగుల యనుభవమును, యోగ వాఙ్మయమును ఇంచుక పరిశీలించిన వారైనను కుండలిని గూర్చి వినియుందురు. ఒక విధముగా చూచిన కుండలినీశక్తి యొక్క ఏదేనొక ప్రభేదమును ఆధారముగా ప్రతిపా దింపనియోగమే లేదు. ఈ కుండలిని – దానియొక్క యంతర్నిర్మాణము ఏ విధమైనదియు ఎక్కడినుండి అది వచ్చి నదియు అది యెక్కడ ఎందుల కుంచబడినదియు ఎవరిచేతనైనదియు దానియొక్క శక్తులెట్టివి దాని భవిష్యత్తేమి అనియు మనకు వివరించు విస్తృత ప్రమాణము కానరాదు. ఇట్లు ప్రశ్నించుట సులభముగాని ప్రత్యుత్తరించుట మిగుల కష్టము. కండలిని యొక్క సమగ్రవృత్తాంతమును వివరించుననువులేదు. కాని ఒకటి రెండు సముచిత సూచనలను వివరింతుము. మూల ప్రకృతియొక్క నిర్మాణ హేతుభూతమగు మూలకందమై కుండలిని యున్నది. అది అంతర్గర్భిత మైన శక్తితో కొన్ని కొన్ని కార్యములను జేయు నిర్ణీత శక్తులను కలిగియుండి తన ఆంతరిక ప్రకృతిని ప్రస్తుతము వివరించుటకు బాధ్యత లేనిదానివలె తనలో మాత్రము సంపూర్ణముగా సంలగ్నమై ప్రపంచము నొకా నొక సంబంధము ననుసరించి తెలియుటకు గాక కొన్ని బాహ్య కేంద్రముల ద్వారమున కార్యముల యొక్క నిర్విధాన విభాగము ననుసరించి కొన్న విధానములను బాహ్యముగా ప్రదర్శించుటకు మాత్రమే పని చేయుచు కొంతకు గొంత బాహిర పుచ్చుచున్నది. అదియునుగాక అయ్యది మన స్వల్పకాంక్షలకును వినోదములకును లోబడి యుండునా ? మనమే ఆ కుండలిని యొక్క కార్యస్వరూపులము, క్రీడాస్వరూపులమును. సమస్త విశ్వమును ఏకైక కుండలిని యొక్క కార్యముగా మనము తలపోసిన దాని ఆది సృష్టినుండి అనుజ్ఞ వచ్చునంతవరకును తమ రూపములో మాత్రమే విలీనమైయుండు ఆ కుండలిని యొక్క శక్తిని మనమూహింపవచ్చును. కుండలిని బేదించుటకును, వశపరచుకొనుటకును బాహ్య సంయోగముచే అనువుకాని యట్లు నిర్మింపబడియుండ ఎట్టి యోగియైనను కేవలము దానిలీలలకు లక్ష్యముగా బద్ధుడై యుండగా కుండలినిని తనయొక్క శక్తివలన విజృంభింపజేసి దానికార్యముల యొక్కయు జ్ఞానము యొక్కయు సంపత్తును వశపరచు కొనునని మనము సామాన్యముగా నుదువుట అర్థములేనిది. ప్రప్రథమము నుండియు అమిత జాగ్రత్తతో పరీక్షింపబడుచు బాహ్యముగా వ్యక్తీకరించుటకు కేంద్రసంలగ్నమైన ఉత్తేజకశక్తి ఈకుండలినికే ఈయబడి యున్నది. ఆ యుత్తేజకశక్తి తనలోనుండి బాహ్యమునకు కార్యముయొక్క ముఖ్య సాధ్యతాశక్తిని నిరూపించుచు మనుష్యునిలో నుండి స్వతంత్రమును, స్వయంపూర్ణమును సత్యమున పరిమిత విశ్వమును నిర్మించు కేంద్రముగా నిలుచుచున్నది. ఈ కుండలినిని నిర్మితమై ప్రభువును స్వీకరించుటకయి నిరీక్షించుచున్న దేవాయతనముతో నుపమింప వచ్చును. నేటికి ప్రభువందులో నివసించుటకు వచ్చియున్నాడు. ఒక విధముగా చూచిన ఈప్రపంచమున నూతనముగా ప్రతిష్ఠింపబడిన విధానము యొక్క ప్రాముఖ్యము స్పష్టపడుచున్నది. ఈ నూతన పరిణామదృష్ట్యా విచారించిన ప్రస్తుతము ప్రపంచములో మన ముత్తమమనుకొను వస్తువులు కూడ కేంద్రరహితములును, వ్యక్తిత్వ రహితములును అగుటవల్ల

ఇందనుక స్వతస్సిద్ధములు కానివియు ప్రస్తుతోత్తమ సృష్టియంతయు ఆభానమాయనునట్లుగా క్షణికములు మాత్రమే అయియున్నవి. ఇంతదనుక మనము వ్యక్తిత్వము కూడి కొంటి మనుమాట బూటకమై ఇక నుండి మాత్రమే మనము వ్యక్తులమగుటయును సంభవించుచున్నది. ఇక నుండియు ఆత్మ వ్యక్తిత్వముతో కార్యములు సంభవింపదగిన ప్రదర్శనము అయియున్నది. స్థూలముగానిది ఈ నూతన ఋజుమార్గానుష్ఠానము వలన మనము పొందదగిన స్థితియై ఉన్నది.మనము నూతన మార్గ విధానముయొక్క స్థూల విజ్ఞానమును సంపాదించుటకు కొంత ప్రయత్నింతము. మనష్యుడు లేక మానుషజీవిత జాగ్రత్తయును కుండలినియొక్క సత్యకార్యమిందనుక ప్రారంభింపబడలేదు. కనుక మానవావయవ నిర్మాణమునకు సాధ్యమైనంత వట్టు, కుండలినీ కార్య జాతముయొక్క పద్ధతి ననుసరించి – నిరూపింపవలసి ఉన్నది. ఎచ్చటనైనను – ఏకార్యమైనను– దాని రూపము నేర్పఱచు ప్రకృతియొక్క నియమములకు బద్ధమైయున్నది.ప్రస్తుత నిర్మాణ విధాన ఫలితముగా తెలియదగిన లోకముల యందలి– అంతరము లందలి– కార్యములందలి– వైవిధ్యము కుండలినియొక్క నిజకేంద్రము లేకపోవుటచేతనే కలిగినదని మనము సులువుగా తెలిసికొన వచ్చును. ప్రస్తుతము సహజ కుండలినులయొక్క యాకృతులుగా మాత్రమే యున్న మన యందు ఎప్పుడు కేంద్రము శాశ్వత జీవకళికను ప్రవేశపెట్టికార్యమును ప్రారమభించునో అప్పుడు మాత్రమే అట్టి అసంపూర్ణతయు జాగ్రత్తతో కూడిన కార్యముల యందలి విచ్ఛిన్నతయును మాసిపోవును. పోగలవు. మఱియొక విధముగ చూచిన ఈ నూతన పరిణామ ప్రకారము స్థూలశరీరమునుండి ఉత్తమము వరకును ఒక్కటిగనే సర్వ శరీర స్వభఅవములను ప్రదర్శించుచు మన సాధన సామాగ్రి యంతయు ఏకాకారమైనట్లుచేయు ప్రతి కుండలిని యొక్కయు ఆత్మీయ నిర్వాణము ఏక పదార్థము మాత్రమే అని తెలియ వచ్చును. ప్రస్తుతము "ఇనీషియేషన్" అని పిలువబడు నూతన జ్యోతిః కళిక ప్రవేశ ప్రయోజనము సృష్టిలోని ఈ నిమ్మ పదార్థమునందు అనగా మానవని స్థూలమునందు సత్యమును పరమమును అగు పరమ పురుషునియొక్క అనుప్రవేశమునుగా చెప్పవచ్చును. ఇనీషియేషన్ ప్రారంభ నిమిషము నుండియు ఈ నూత్నాంతః పూరణము పూర్ణముగా – మన మనుకొనుచున్న ఈపరిమిత స్వల్పావకాశములను మన ప్రతికార్యముల యందును మన నావరించియున్న అపార సముద్రాయమాన అవకాశమున నిలిపి– దానియుక్క పరిపూర్ణ స్వభావమును కల్పించుకొను నంతవరకును అయ్యది జరుగుచునే యుండును. ఈనూతన పరిణామ మార్గమున సాధన యనగా ఒక విధమగు నూతన పూరణమును నూతన క్రియలకు తయారు చేయుటకును సాధన యన మాష్టరుగారి హస్తములయందు విభాగమునకు నిక్షిప్తము అయినట్లును ప్రార్ధనములని చెప్పబడు నియమిత పదములను కలిగి యుండుటయును ఇంతవరకు పొందదగినట్టియు తెలియదగి నట్టియు ఉన్నతస్థితుల కన్నిటికన్న మిన్నగా – శాశ్వత స్థితిని కలిగించు అభివృద్ధి మార్గమే ఆ మార్గమని నిరూపించ వచ్చును.

వివరింపబోవు సూక్ష్మ కారణమువలన ఈ యుద్యమము మానవజాతికంతకును ఆవశ్యకమయినది. కావున మానవజాతి యంతయు నిశ్చయముగా దానిలోని కాకర్షింపబడును. కావున ప్రత్యేక ప్రచారము దీని కేమాత్రమును అవసరము లేదు. ఇయ్యది పరమ పురుషుని కార్యము కావున మానవజాతి దీని కేర్పడియున్నది. మానవజాతికై ఇది యేర్పడియున్నది. ప్రస్తుతమున్న మానవుల యొక్క సర్వములగు లోటులును ఆ దివ్య సంకల్ప సమీపమున అల్పములు. ఒక పురాణ ప్రమాణ గ్రంధము నిర్వచించినట్లు యముడు గూడ తన కష్టతమమగు పదవినుండి–ఇంకనుండి దాని యావశ్యకత యుండదు కావున విడివడును.మన మధ్యకు ఆ సర్వస్వతంత్ర పరమపురుషుడు వచ్చి యున్నాడు. కావున అడిగిన ప్రతివ్యక్తికిని ఈ మార్గమున ఇనీషియేషన్ ప్రసాదింపబడును. ప్రాతమార్గములయందు శిష్యుడగుటకు వలయు అర్హతలును, యోగ్యతలును, యదార్ధములు కావు కనుక పాటింపబడవు. స్థితి శాశ్వతము అతి మహత్తర భావమున అందఱను సమానముగా పూర్ణత్వమును పొందించుటయే ఈ నూతన వికాసమార్గముయొక్క ఆదర్శమని చెప్పవచ్చును. ప్రాత పద్ధతులయందు గూడ మనమందరమును సమానస్థితియందున్న వారమే. ఏలనన మనము యదార్ధమునకు పూర్ణానుస్వారులము. కావున మనమిప్పుడును అందఱము సత్యులమే కనుక ఒక్కటియే, ఉత్తమోత్తమ జీవి యనుసంధాయకుడుగా మనము ఉత్తమోత్తమాదర్శము కొరకు మనః పూర్వకముగా నావేదన పడుచున్నను, అజాగ్రత్తగా నిందు ప్రవే

శించిన కారణమునజీవన యాత్రను గడుప దగదని తలంపవలదు. వృక్షము తనయొక్క ఫలమువల్ల గుర్తింబడు రీతి ఈ వ్యాసభాగము. (తెలుగుసేత - శ్రీ నాగలింగం వేంకటేశ్వరశాస్త్రిగారు,)

# MASTER M. C. V. V. N

MASTERS BLESSINGS

**The Author D. NARAYANA RAO dedicates this book**

**to**

**C. V. V.**

**M. T. A.**

**and**

**to**

**all yoga Friends**

**---)o(---**

# సత్యయోగము

దీనిని భ్రిక్త రహిత తారక రాజయోగమని కూడ అందురు. భ్రిక్త రహిత తారక రాజయోగము అనే గ్రంధము శ్రీ కొత్త రామకోటయ్యగారు, శ్రీపిన్నమనేని పున్నయ్యగారు ముద్రించి మనకు ఇదివరకే అందించి యున్నారు. ఈ యోగ విషయములు చాలవరకు తెలుగు జేసి విషయ సంగ్రహణమునకు యెంతయో దోహదము చేసి యున్నారు. శ్రీ ఎక్కిరాల క్రిష్ణమాచార్యులు గారు వారి సహజ పద్ధతిలో మాష్టరుగారి జీవితమును గురించి వ్రాసి యున్నారు. **'Discovery of Masters Yoga'** అని శార్వరిగారు ఒక గ్రంధమును ప్రచురణచేసి ఉన్నారు. వారందరు స్థిత ప్రజ్ఞులు. వారు అందరు అభినంద నీయులే. మాష్టరుగారు మనకు ఈయోగమునుగురించి తెలుసుకొనుటకు వీలుగా నోట్సును వ్రాసిపెట్టిఉన్నారు. దానిని తిరుపతి వాస్తవ్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి శిష్యులు అయిన శ్రీనివాసాచార్యులుగారు ప్రింటు చేయించు చున్నారు. ఇప్పటికి మూడు, నాలుగు భాగముల వరకు ప్రింటయినట్లు తెలియుచున్నది. అట్లే మాష్టరుగారు మన కందించిన విజ్ఞాన సర్వస్వము ప్రింటులో చూచే అదృష్టము అందరికి కలుగుతుంది.-అని నా ఆకాంక్ష. మాష్టరుగారు వ్రాసిన **Memory and Memorandum** యధాతథముగా తర్జుమాచేసి ఈ గ్రంధములో ప్రకటించు చున్నాము. మాష్టరు గారి నోట్సులో ఇవ్వబడిన యోగ సంబంధమైన చిత్ర పటములను కూడా ఈ గ్రంధమున ప్రకటించుచున్నాము. జిజ్ఞాసువులు వాటిని ఉపయోగించుకొని సులభముగా క్లిష్ట విషయములను కూడ గ్రహింతురని మాకోరిక. అట్లే యోగ జర్నలులో ఇది వరకే సమాధానము ఇచ్చిన కొన్ని ప్రశ్నలకు తిరిగి అదే సమాధఅనములు చెప్పి ప్రశ్నోత్తర పద్ధతిలో గుప్తము, క్లిష్టము అయిన కొన్ని విషయములు తిరిగి చెప్పటమైనది. ఒకటికి రెండుసార్లు చెప్పడము అనేది ఒక రకపు బోధనా పద్ధతి కాబట్టి పునర్ముద్రణ, పునర్వ్యాక్య అను దోషములను పాఠకులు మన్నింతురుగాక. భ్రిక్త రహిత తారక రాజయోగమును గుంటూరు మండలములో యోగ ప్రతిష్ఠాపన చేసిన శ్రీ **M.N.** గారు దీనిని "సత్యయోగ" అని అన్నారు కనుక మేము దీనిని సత్యయోగ వివరణ క్రిందనే భావించుచున్నాము. మాష్టరుగారు స్థూలమును వీడిన తరువాత ఏమి జరిగినది, ఈ యోగము ఎంత మటుకు పూర్తి అయినది, ఇంకా ఏమైన మిగిలియున్నదా అనే విషయములు ముగింపు అనే చివర భాగములో చర్చించడమగును. **"A.T.M"** ఎవరో **"M.T.A"** ఎవరో అన్ని విషయములు మాకు తెలిసినంతవరకు అనుమాన రహితముగా, అర్థవంతముగా, ఆ ముగింపులోనే చెప్పటమైనది. ఇది వరకు ఇట్టి గ్రంధము వాంఛనీయము అని అనుకున్నాము. ఇప్పుడు ఇది వాంఛనీయమే కాదు. కర్తవ్యము అని కూడ తెలుసు కున్నాము.

## మాష్టర్ సి. వి. వి. గురుభ్యోనమః

1. ఉపోద్ఘాతము : మనము వున్నాము. విశ్వము వున్నది. అందులో గ్రహములు, నక్షత్రములు, అనంతమైన ఆకాసంఉ, అనేక పదార్థములు, వాయువు, నీరు, అగ్ని మొదలైనవి అన్ని వున్నవి. ఈ విశ్వమునకు మనకు వున్నట్లే ఒక ఆది స్థితి వుంటే అది ఎట్లా వుండాలి? అది శూన్యమా ? లేక పరిపూర్ణమా ? శూన్యమునుండి శూన్యము వచ్చునే కాని సృష్టి ఏర్పడదు. కాబట్టి ఆది స్థితి ఒక పరపూర్ణస్థితి అయివున్నది. దానిని వేదాంత పరిభాషలో ఆదిబ్రహ్మత్వము అన వచ్చును.

సృష్టి యెట్లా జరిగి వుండాలి ?

ఒక చలన రహిత స్థితి నుండి చలన సహిత స్థితి యేర్పడుటయే ప్రథమ సృష్టి స్థితి అయివుండవలెను. అంతటా అది జరిగివుంటే పరిపూర్ణత స్థితికి లోపము వస్తుంది. కాబట్టి అచలనము ఒకచోటనే జరిగి వుండవలయును. ఒక రకముగా అది ఆదిశక్తి ప్రాదుర్భావమే. ఈ శక్తి క్రమతః పెద్దదయి, విజృంభించి పరమాణః స్వరూపములలో బయలుదేరి అనేక బ్రహ్మాండములను సృష్టించి వుండవలయును. పూర్ణ బ్రహ్మతత్వములో, పూర్ణశక్తి తత్వములో కూడా, పూర్ణప్రజ్ఞ సంకల్పము వుండి వుండవలయును. అనగా ఆత్మతత్వము రెండింటిలోనూ వున్నదనే భావన.

ఫిగర్. 1 ( పేజీ : 16)

ఆది, అనుపాదక, ఆత్మ - అనే మూడు విభజనలలో అనుపాదక స్థితినిపొందిన ఆది శక్తినుండియే ఆత్మతత్వము

వచ్చివుండవలయును. ఆత్మ అనే దానిలో మూడు బీజాక్షరములు గలవు. అవి అ-త-మ. ఆకారము పురుష బీజము. మకారము పురుష బీజము. మధ్యలోవున్న 'త' కారము-మాయాబీజము. 'త' అనే అక్షరము తనువునకు, రూపమునకు సంజ్ఞకనుక ఆత్మ తత్వములోని కేంద్రములో ప్రకృతి తత్వము యొక్క మాయాబీజము వున్నందున ఆత్మ కూడా సెంటరు ట్రిక్ క్రియేషన్ అని యీ గ్రంధకర్త అభిప్రాయము.

పరమాత్మస్థితినుండి విడిబడిన ఆత్మల వాటికేంద్రములలోవున్న ఈ లోపమువల్లనే తిరిగి పరమాత్మ స్థితికి పోలేక పోవుచున్నవి. అనగా మాయాతత్వ కేంద్రముగా గల ఆత్మ, శుద్ధ పరమాత్మ తత్వములో యిముడుటకు వీలులేదు. కనుక సృష్టిలోకి వచ్చిన యే ఆత్మకు పరిపూర్ణస్థితి వచ్చిననూ, ఆ ప్రధమ స్థితిలోలయముగాక వేరుగనే వుండవలసి వచ్చినది. రూపము, గుణము యేర్పడిన ప్రతిదానికి ఆదిలో కలిసే అవకాశము లేదు. ఆదితత్వమునకు దగ్గరగా వుండి ఒక మోక్ష స్థితి లేక, కన్సొలేషన్ లేక తృప్తిని పొందుచున్నవి. ఆదితత్వము, ఆత్మతత్వముకన్నా విశిష్ఠమైనది. ఆత్మజ్ఞానము ఎంత పొందిననూ, ఆత్మ ఏదో ఒక సూక్ష్మకోశములో వుండవలసినదియే కాని, ఆదితత్వములో జీర్ణము కాదు. దాని వ్యక్తిత్వము కూడా పోదు. అట్టి మహోన్నత స్థితిని పొందిన ఆత్మలే మనకు భగవంతుడుహా, అవతారమూర్తులుగా యేర్పడుచున్నారు కాబట్టి ఆత్మ తత్వమునకు పైది, ఆది తత్వమునకు క్రిందిది అయి, ఆదిశక్తి పనిచేయుచున్నది. అదియే ఆదిశక్తి. తరుబాతది పరాశక్తి. తరువాత మహాశక్తి. ఇట్లే తర తమ భేదములను గ్రహించవలయును.

మాష్టరుగారు త్రిమూర్తుల విషయము చెప్పుచూ వారిని త్రివిధ శక్తులను కట్టడిచేసిన త్రివిధ పురుషులు అని చెప్పినారు. ఈపురుషతత్వమును, శక్తితత్వమును ఈలోకము కూడా ఆడ, మగ తేడాలతో మనము చూచుచున్నాము. విశేషమేమనగా యెవరున్నూ పూర్ణ పురుషత్వమునుగాని, పూర్ణ శక్తి తత్వమునుగాని పొందివుండలేదు. ఇది అంతా చూ<sup></sup>స్తసృష్టి అంతా పురుష, ప్రకృతుల కలయిక అయివున్నది. వీటి తర తమ భేదములే ఆసమానర్వమునకు కారణములైవున్న వి|బహ్మ, శక్తి, పడుగు పేక వంటివి. వీనిని ఒకచోట వర్ణంచుచూ, "ప్రోతం-ప్రోతం-యధావిద్ధి" అన్నారు.

ఆదిశక్తియే అనుపాదక శక్తిని పొందిగాని, ఆత్మగా రూపుపొందిగాని వుండి వుండవలయును. పరమాణు స్వరూ పరమాణు స్వరూపములలో విజృంభించిన శక్తికి మూలము హీట్, అనగా వేడి, అనగా అగ్ని, విడివడినశక్తివలన దూరము అనగా ఆకాశము, కాలము యేర్పడుచున్నవి. చలనము వలన వేగము, వేగము వలన వాయువు, వాయువు వలన శబ్దము యేర్పడుచున్నవి. పరమాణువుల పరివర్తన ననుసరించి జలము, ధాతువులు, భూగోళము యేర్పడు చున్నవి. ప్రధమ స్థితిలో యివి మహాసూక్ష్మ రూపములలో జరిగి యుండవలయును. ఈ అనంత కాలములో యివి స్థూలరూపమునకు వచ్చి వుండవలయును. వికసించిన కొలది యేర్పడిన ప్రధమఖాళీ స్థితి అనగా శూన్య స్థితియే నిర్గుణ పరబ్రహ్మ తత్వము, సృష్టిగా రూపొందిన పిదపఅది సృష్టి బ్రహ్మ తత్వము అయివున్నది.

2. బ్రహ్మతత్వము త్రివిధములు :- వివరణ : 1. ఆది 2. నిర్గుణ 3. సగుణము. ఈ నిర్గుణమే శూన్యమైతే యీ శూన్యములో అనేక స్థితులు కలవు. ఆ స్థితులు అన్నియు పూర్తి అయిన తరవాతనే సగుణముగా నిలచినది. మాష్టరుగారు ఈ శూన్య స్థితిని 13 భాగములుగా విభజించిరి. అవి 1. నిల్ 2. గాన్ 3. లెస్ 4. యెమ్టీ 5. వాక్యూమ్ 6. నథింగ్ 7. నాట్ 8. నో 9. నవ్ 10. నన్ 11. వాయిడ్ 12. వేకెంట్ 13. నిహిల్. ఈ పదమూడు స్థితులు పూర్తి అయిన తరువాతనే స్థిరత్వము పొందిన సగుణ స్థితి యేర్పడినది. మానవుడు సృష్టి బ్రహ్మ తయారుచేసిన లోకములలో చివరకు వచ్చినవాడు.

పరమాణువు మధ్యవున్న అవ్యక్తమైన కేంద్రములోని ఈ పరమాణు భాగములే ఎలక్ట్రాన్, న్యూట్రాన్, ప్రోటాన్ మొదలైనవి. కేంద్రముపై ఆధారపడి కేంద్ర నిర్ణీత పద్ధతిలో ఒక పరిధిలో తిరుగుచున్నవి. వీటికి ఆత్మవిషయక పరిజ్ఞాన మున్నట్లు కన్పించదు. శక్తి వున్నది. కేంద్ర పరివర్తి యగు శక్తికి ప్రాణము లేదు. ఈకేంద్రము శూన్యము వలె వుండును. కాని శూన్యము కాదు. ఈ ఎలక్ట్రాన్, ప్రోటాన్ మొదలైన వాటిని ఒక నిర్ణీత పద్ధతిలో వుంచగలిగిన నేర్పు, లేదా జ్ఞానము వున్నట్లు మనము గ్రహిమచవచ్చును. దీనిని జ్ఞానము అనుటకన్న స్వభావము అనుట మంచిది. ఈ ఎలక్ట్రానుల, ప్రోటానుల యొక్క సంఖ్య మారినప్పుడు, మూల పదార్ధము కూడా మారుచున్నది. కాబట్టి ఈ పరమాణు తత్వములో "మారుట" అనునది కూడా వున్నది. అయితే దీనిలో ప్రాణము లేదు. జీవము కూడా లేదు. జీవతత్వమే ఆత్మ తత్వము.

ఆత్మతత్మమే బ్రహ్మ తత్వము. ఇది పదార్థము కాదు. అనిర్వచనీయము. ప్రాణము బ్రహ్మతత్వము నుండి సంక్రమించ వలెను. శక్తి పదార్థము నుండియే యేర్పడుచున్నది. బ్రహ్మ, శక్తి, ఈ రెండూ కలసి పనిచేసినదే సృష్టి. సృష్టి ప్రారంభము అనేది ఎప్పుడు జరిగినదో మన వూహకందదు. మానవుడనేవాడు యేర్పడక ముందు జరిగినది. మానవుని మేధస్సుకు ఇంకా ఆ సర్వజ్ఞత యేర్పడలేదు. పరమాణు మూలమైన సృష్టిలో మార్పు అనేది సహజము. అది దాని స్వభావము. బ్రహ్మతత్వములో మార్పు లేదు. యిప్పుడు మనలో వున్నది బ్రహ్మతత్వముకాదు.కాబట్టి మనము రెండువిధములుగా అభివృద్ధి పొందవలయును. ఆత్మసంబంధములో పరిపూర్ణత, ప్రకృతి సంబంధములో పూర్ణ శరీరము. చిర, స్థిరరూపము, లేక శరీరము యేర్పడినచో పూర్ణమానవుడు యేర్పడుచున్నాడు. యోగము అంటే రెండింటి కలయిక. పూర్ణ స్థితిలో శక్తి, బ్రహ్మతత్వములు కలసి, నిలచి, పని చేసినచో పూర్ణ సృష్టి జరుగును. పూర్ణ మానవుడు ఉద్భవిమచును. దీనికే ఈ యోగము.

3. మాష్టరుగారు భ్రిక్తరహిత తారక రాజయోగమును గురించి యిచ్చిన వివరములు : మాష్టరుగారు మనకు అమదిమచి యోగవిజ్ఞానమును బట్టి కొన్ని సంగతులు తెలుసుకొనవచ్చును. ఆది బ్రహ్మతత్వములో శీతలత్వము కలదు. అది ఘనీభవించి వుండును.దానినే మనము "హిడెన్స్" అనవచ్చును. ఈ గుప్త స్థితిని మాష్టరుగారు "హిడెన్స్" అని యుండిరి. అచట యేర్పడిన సంకల్పమునే "హింట్" అన్నారు. హింట్ అనగా ఒక సూచన. ఈ హిడెన్స్ యెచట వుండి పనిచేయుచున్నదో దానిని "పిట్యూటరి" అని అన్నారు. ఈపిట్యూటరి అనేది బ్రహ్మాండముల సృష్టింపు లేక బ్రహ్మీ స్థితి. ఈసృష్టి యావత్తు బిందువులో ప్రారంభమై అండముగా నిలిచినది. ప్రతి అండములో ఆకాశము కలదు. ఆకాశము అంటే "స్పేస్". అది సంకోచ వ్యాకోచముల వలన కలుగుచున్నది. అతి చిన్నదైన స్థితిలో అది "శ్వాన్". శ్వాన్ అంటే హంస. పూర్ణ విస్తరణ తరువాత అదే బ్రహాండము లేక విరాటు రూపము అగుచున్నది. ఈ సంకోచ, వ్యాకోచముల వలన శ&ఆస యేర్పడుచున్నది. అనగా "బ్రీతింగ్", ఆదితత్వము నుండి లోకాలోకములు బహిర్గతమైనపుడు నిశ్వాస మగుచున్నది. ఉచ్ఛ్వాసముద్వారా అంతర్గతమైనపుడు గుప్తమగుచున్నది. ఈ ఉచ్ఛ్వాస, నిశ్వాసములలో వున్నదే ప్రాణము. ఇదియే సృష్టికి ఆధారము. అనంత ప్రాణము విస్తరించి బహిర్గతమై, లోకాలోకములను సృష్టించును, ఈ ప్రాణమునకు మూలస్థానము ఆదిబ్రహ్మతత్వమే. అయితే విశ్వాల నిండా, లోకాల నిండా అది అనేక రూపములలో, అనేక దేహములలో పనిచేయుచునే వున్నది. ఆప్రాణము పోయిన దేహములు కూడా నశించుచున్నవి.ఆ ప్రాణము ఆదిలో పూర్ణమైననూ అంత్యములో క్షీణస్థితిని పొందుచున్నది. సృష్టి విధానములో ఈప్రాణము అనేది పూర్ణమై, సర్వత్రావున్నచో సృష్టి నశించదు మాష్టరుగారు మొదట చేసిన "ఎక్స్పరమెంట్" అనగా ప్రయోగములో ప్రయత్నించి సఫలమైనది. ఈప్రాణవిషయములోనే మాష్టరుగారు యీఅనంతప్రాణమును యీ భూమి వరకు తీసుకుని వచ్చిరి. ఇపుడు యీ యోగసాధకులందరకు ప్రాణము అనంతముగనే లభ్యమగుచున్నది. అయితే శరీరాదులకు యేర్పడుచున్న రోగములు, చావులు, యింకనూ వుంటూనే వున్నవి. ఈసృష్టి గ్రహ, నక్షత్ర, పితృదేవ, దేవ వర్గములపై ఆధారపడి, ఒక చతుర్ముఖ బ్రహ్మ సంకల్పమువల్ల యేర్పడుచున్నది. ఈ పైచెప్పిన బ్రహ్మ, దేవ, పితృ, నక్షత్ర, గ్రహాదులకు పరిపూర్ణత్వము లేనందున, ఈ సృష్టికి పరిపూర్ణత రాలేదు. ఈపైచెప్పిన వారికి ఈ సృష్టి ఏర్పాటుతో స్థిరత్వములేదు. పూర్ణజ్ఞానము లేదు. పూర్ణ ఆనందము లేదు. సృష్టి యొక్క మూలము ఒక మహా ప్రకృతి యనుకొనిన, ఆ మహాప్రకృతి మారుచునే వున్నది. రక్షణము మారుట దాని స్వభావము. ఈ చతుర్ముఖ బ్రహ్మ ఒక విధముగా మహాప్రకృతిలోని భాగమే. మార్పు అనేదే లయము. మార్పు అనేదే పునః సృష్టి. మార్పు అనేదే లోకాలోకములకు కారణము. మార్పు అనేది కాలప్రమాణమునకు కూడా కారణము. ఆది స్థితిలో వున్న పూర్ణత్వము మనకు సంక్రమించుట లేదు. ఆది స్థితిలో ఒక కేంద్రము లేదు.

ఈ సృష్టికి మూలము, ఒక కేంద్ర స్థానము. ఈసృష్టికంతకు కేంద్రస్థానముగా ఆదిశక్తి వున్నది. కాని అది బ్రహ్మ కాదు. అది బ్రహ్మతత్వము. ఆది శక్తికి మూలమైయున్నది. సృష్టి పూర్ణత్మపొందవలెనంటే, కేంద్రము, శక్తినుండి లేక ప్రకృతు నుండి కాక పురుషత్వము, లేక ఆదిబ్రహ్మతత్వమునకు మార్చవలయును.

1. గమనించదగిన విషయములు :

మాష్టరుగారు మనకు అందిమచిన విషయములలో ఈక్రిందివి చాలా ముఖ్యమైనవి. 1) ఇక్జల్ట్ 2) అక్కల్ట్

3) గ్యాస్ ఎయిర్ 4) స్పిరిట్ 5) బిందు 6) అణువు 7) పరమాణువు 8) జీవ.

1) "ఇక్కల్ట్ " ఇది పరమ శీతల స్థితి."కూల్" అనవచ్చును. 2) "అక్కల్ట్" అనగా హీట్ , వేడి లేక ఉష్ణము. దీనివలన ప్రధమస్థితియైన ఘనస్థితినుండి ద్రవీకరింపబడుచున్నది. 3) "గ్యాస్ ఎయిర్" మూడవ స్థితిలో ఆ ద్రవించి నది వాయురూపములో నిలచుచున్నది. 4) "స్పిరిట్" నాల్గవ స్థితిలో అనంత వాయుతత్వము నుండి ఖండికలై, త్రుంపులై ఒక పరిమిత విస్తీర్ణత కలిగిన స్పిరిట్ అగుచున్నది. 5) "బిందు" అయిదవస్థితిలో ఈ స్పిరిట్ సంకోచమువలన బిందువు అగుచున్నది. ఈబిందువు ఘనీభవించి ఆరవస్థితియైన అణువు అగుచున్నది. ఈబిందువు బ్రద్దలై ఏడవస్థితియైన అనేక పరమాణువు లగుచున్నది. ఈ పరమాణువులు యింకనూ సూక్ష్మములై ప్రాణస్థితిని పొంది ఎనిమిదవ స్థితియైన జీవు లగుచున్నది. ఈజీవతత్వమునకు క్రమతః ఆత్మ, బుద్ధి, మనస్సులు యేర్పడి మానవ రూపము పొందుచున్నవి. ఆత్మ, బుద్ధి, మనస్సు కలసిన స్థితిని ప్రాణకళ అని అన్నారు.

ఇట్లే ఈ సృష్టి విధానమునకు ఒక వరుసక్రమము చెప్పియున్నారు. ఆత్మ విషయములో కూడా 4 రకములుగా చెప్పియున్నారు. 1) పరమాత్మ 2) ప్రవేశాత్మ 3) అంతరాత్మ 4) జీవాత్మ.

5. సృష్టివిధాన వరుసక్రమము :

ఆది బ్రహ్మస్థితినుండి బయలుదేరినది, అది ప్రకృతిస్థితిలోనికి వచ్చుచున్నది. ఈ మహా ప్రకృతిలోనికి, లేక ఆది ప్రకృతిలోనికి యేదైతే ప్రవేశించినదో అదియే ప్రధమసృష్టి. దానిని వరుస క్రమములో 1) ప్రవేశ, 2) వ్యాపక, 3) గతి, 4) కిరణ, 5) ఆరోగ్య, 6) భ్రిక్త, 7) రహిత అను ఏడు స్థితులుగా తెలుసుకొనవలెను. అనగా ఒకసారిగా సృష్టి ఏర్పడలేదు. ఈ అనంతతత్వమును ఒక అనంతమైన "స్పేస్" గా తీసికొనినచో అటువంటి అనంతములు

ఫిగర్ 2

ఫిగర్ 3 ( పేజీ 22)

ఆదిలో అణంతములుగా కలవు. ఈచర్య వ్యక్తావ్యక్తములకు కూడా అందని స్థితిలో జరిగినది. కాలము అనునది అప్పటి కేర్పడలేదు. కాలము అనునది దేశముతోనే యేర్పడినది. అనగా "స్పేస్", "టైమ్" ఒకేసారి యేర్పడినవి. టైమునుబట్టి స్పేసున్నూ, స్పేసునుబట్టి టైమున్నూ నిర్ణయించు కొనవలసినదియే కాని యితరత్రా వీలులేదు. ఇపుడు మనము "ప్రవేశ" అనే మొదటి స్థితిని గమనించు చున్నాము.ఆ ప్రవేశము చేసినది, వ్యాప్తి చెందినది. వ్యాప్తివెంది నందువలన దానికి గతులు, మార్గములు యేర్పడినవి. మార్గములో పయనించు విధానము వలన అనగా గతి యేర్పడుటవలన ఆదికిరణ మైనది. "రే" ఆకిరణ మేక్షణస్థితిని పొందక "ఆరోగ్య" అయినది. ఈ ఆరోగ్య స్థితినుండి భ్రిక్తస్థితి యేర్పడుచున్నది. ఈభ్రిక్తమే, యమ్.టి.ఏ స్పేస్ లోనికి ప్రఎశించిన బ్రహ్మతత్వము. భ్రిక్తమునుండి బహిర్గతమై రహితమైన స్థితిని పొందు చున్నది. ఈ రహితస్థితినుండి బహిర్గతమైనదే తారకము. ఈ తారకస్థితినుండి "మానిఫెస్టెడ్ ఆఫ్ సెల్యూట్" సగుణ బ్రహ్మతత్వము యేర్పడుచున్నది. కనుక తెలుసుకొనవలసినది. అది బ్రహ్మతత్వమునకు వచ్చులోపల, ఒక ఖాళీఇ ఒక భ్రిక్తము, యేర్పడి ఈ సృష్టికి, ఈ ఆదికి మధ్య ఒక అడ్డంగా లేక కందకముగా యేర్పడుచున్నది. దీనినే "నిర్గుణము" అని కూడా అన్నారు.

ఫిగర్ 4

ఫిగర్ 5 ( పేజీ 23)

ఈ నిర్గుణములో కూడా అనేక దశలు వున్నవి. నిర్గుణముయొక్క చివరి దశ ఈ సృష్టి బ్రహ్మతత్వమునకు మూలమై యున్నది. ఈ సృష్టిలో యేదియున్నూ నిర్గుణమును దాటజాలదు. అందువలననే అది బ్రహ్మతత్వము అందుబాటు లోనికి రాలేదు. ఆదినుండి వచ్చిన మాష్టరుగారు ఆ పనికై వచ్చినందున వారు అది బ్రహ్మతత్వములో ఒక కేంద్రమును నిర్మించి అచటినుండి "నిర్గుణము" అనే కందకము పైన ఒక వంతెనను సగుణ బ్రహ్మతత్వ ప్రధమ స్థితి వరకు నిర్మించి యున్నారు. దీనిని ఈ యోగ పరిభాషలో "హయ్యర్ బ్రిడ్జి" అంటారు.

ఇపుడు తెలుసుకొనవలసినది ఒకటి వున్నది. ఈ "యమ్. టి" అనగా ఖాళీ వున్న స్థితి. ఒకరకమైన బ్రహ్మ స్థితి.

యేర్పడిన సృష్టిలో రెండు విధఅనము లున్నవి. 1) అవతరణ (ఇన్‌వల్యూషన్) 2) పరిణామము (ఎవల్యూషన్) అవతరణ అనునది ఆత్మవిషయకమైనది. పరిణామము అనునది ప్రకృతి సంబంధమైనది ఒక రకము. ఒకటి బ్రహ్మ తత్వము రెండవది ప్రకృతి తత్వము. కాబట్టి బ్రహ్మమునుబొక విధముగా చూచిన దానిని మూడు రకములుగా వూహించవచ్చును. 1) యమ్. టి ఆఫ్ సెల్యూట్ 2) ఇన్ వాల్యూడ్ ఆఫ్ సెల్యూట్ 3) ఎవాల్యూడ్ ఆఫ్ సెల్యూట్. ఈ మూడు కలసిననే పూర్ణసిద్ధి. పరపూర్ణ ప్రకృతి రూపములో, పరిపూర్ణ బ్రహ్మ తత్వము నిండి భ్రిక్తము రహితమైం అనగా ఖాళీ లేకుండా పోయినదయి నిలచిన మానవుడు, అమృతత్వము పొంది పూర్ణజ్ఞానముతో, పూర్ణ ఆనందముతో, పరిపూర్ణ తత్వముతో నిలచుచున్నాడు. ఈ సృష్టికి యిదియే గమ్యము. ఈ గమ్యమయ చేరగనే సృష్టి ఆగిపోవును అస అనుకొనుట అజ్ఞానము.

ఈ సృష్టిని పరిశీలన చేయవలయు ననిన ఈ సృష్టి రూఒమున వున్న కుండలినిని పరిశోధించవలయును. సృష్టిలోని అన్నిదశలు కుండలినిలో వున్నవి. సృష్టి రహస్యము లన్నియు కుండలినిలో కలవు. సృష్టి ప్రధమ స్థితియే కుండలినియొక్క ప్రధమ స్థితి. ఇక కుండలిని అనే దానిని, దాని రూపపునాదులను, దాని కార్యక్రమములను దాని స్థితిని తెలుసులొందము. సృష్టి ఆరంభమే కుండలిని ఆరంభము. సృష్టిలోని మార్పులన్నియు కుండలినిలో కలవు. కుండలిని పరీక్షించి దానిలోవున్న భ్రిక్త రహస్యములను తెలుసుకొనిన మీదటగాని ఆది బ్రహ్మత్వ సిద్ధి కలుగదు.

మనము చూస్తున్న ఈ గ్రహములు, నక్షత్రములు, అన్ని ఒక అండములో వున్నవి. ప్రతి అండములోను ఒక చతురస్రము కలదు. వ్యాసమునకు ఊర్ధ్వముగా ఒక త్రిభుజము, క్రిందుగా ఒక త్రిభుజము కలసి చతురస్రము అగుచున్నది. పైనుంచి కింది వరకు 14 లెవల్సు యేర్పడగా క్రిందవున్న యేడు లోకములలో 6వ దగు బుద్ధిక్ లెవల్ నుండి ఈ సృష్టి జరుగుచున్నది. ఇది అంతయు ఒక వృత్తములో యిమిడ్చిన మనకు కొంత అవగాహన యేర్పడును. ఇటువంటి వృత్తములు 100 కలవు. ప్రతి వృత్తములోను చతురస్రము కలదు. దీనినే "విరాట్" అందురు. ప్రస్తుత సృష్టి అంతయు ఒక మహా విశ్వములోని 6వ విరాట్‌లో బుద్ధిక్ లెవలులో జరుగుచున్నది. ప్రస్తుత సృష్టికి మూలము ప్రణవము. అనగా "ఓం" ఈ బుద్ధిక్ లెవలులోని విరాటు లన్ని,టిలోను సృష్టి పూర్తి అయినచో, బుద్ధిక్ లెవలు పూర్తి అగును. తరువాత మెంటల్ లెవలులో సృష్టి ప్రారంభమగును. ఇటువంటి మహా విశ్వములు యిప్పటికి 84 జరిగిపోయినవి. ఈ 84 మహా విశ్వముల అధిపతులను బ్రహ్మలు అనవచ్చును. ఇపుడు వారందరు, వారికై యేర్పరచిన స్థానములో విశ్రమించుచున్నారు. ఒక దానిపై నొకటి ఈ విశ్వములన్నియూ నిలువుగా లిలుచుని వున్నవి. అనాదిలో ప్రధమముగా యేర్పడిన బ్రహ్మాండము అన్నిటికన్న పైన వుండును. ప్రస్తుత సృష్టిని జరుపుచున్న బ్రహ్మాండము అడుగున వుండును. దీనినే మాష్టరుగారు ఎమ్. టి. ఎ. అని అన్నారు. ఆదినుండి వచ్చిన అణు స్వరూప బ్రహ్మాండము మారి, క్రమతః మానవుని సృష్టించు చున్న దానిని A. T. M అన్నారు. అనగా "ఆది టరన్డ్ మాన్" అది బ్రహాండములుగా, నిలువుగా నిలబడినప్పుడు దానిని M. T. A. అనుచున్నాము. ఇప్పటివరకు అనగా ఈ యోగము ప్రారంభమునకు పూర్వము వరకు ఎంత పెరిగిననూ, ఆదితో "లింక్" యేర్పరచుకొనలేక పోయినది. కారణము ఆది, ఆదినుండి బహుదూరము, బహుకాలము గడిచి వచ్చినది. ఈకాలమే, ఈదూరమే అడ్డంగా నిలచినందున ఆదిస్థితికి తిరిగి పోలేకపోయినది. ప్రస్తుతము మాష్టరుగారు ఆదినుండి తనంతట తానుగా వచ్చి M. T. A లో జొరబడి తనద్వారా ఆదిస్థితికి "కనెక్షన్" యిచ్చియున్నారు. ఒక తకముగా ఈ M. T. A ని మహా ప్రకృతి అనవచ్చును. దీనికి పైనవున్న నిర్గుణము యిప్పటికి పరతత్వమును అందుకొనగలిగినది, ఇట్లే ఈ మహావిశ్వములను కుండలినీలుగా కూడా చెప్పబడినది. ప్రస్తుత సృష్టి నాల్గవది. దీనికి పూర్వము ధాతు, వృక్ష, మృగ వర్గములు యేర్పడినవి. ఈనాల్గవదైన మానవ సృష్టి 4వ కుండలినిలో జరుగుచున్నది. ఆదినుంచి వచ్చిన ప్రధమ కుండలిని ధాతువర్గమును, ద్వితీయ కుండలిని వృక్ష వర్గమును, తృతీయ కుండలిని జంతు వర్గమును, చతుర్ధ కుండలిని మానవ వర్గమును సృష్టించెను. ఈ ప్రధమ కుండలినికి ముందు వున్న సూక్ష్మ కుండలినిలో కేంద్రము కలదు. ఆ కుండలినిలో నిర్గుణమే కలదు. అనగా ఖాళీ. అచటనుండి సృష్టికి వచ్చిన అణువులు రిటార్డయి రెండుగా చీలి సృష్టి విధానమును నడిపి, రెండుగావున్న ఆ రెండు భాగములు తిరిగి ఒకటయి, కేద్రము వైపు పయనించి, అచట స్థలము లేకపోగా M. T. A గా వర్టికల్‌గా, అనగా నిలువుగా బ్రహ్మాండ సోపానములను

యేర్పరచుకొన్నవి. M. T. A అనేది ప్రకృతియే. కుండలినీలుకూడా ప్రకృతి అయితే నిలువుగా విస్తరించినది M. T. A అంటారు. అడ్డముగా విస్తరించిన దానిని కుండలిని అంటారు. వీటి రెంటికి మూలము శక్తియే. పైన చెప్పిన 84 బ్రహ్మాండము లన్నియు ఈ నాలుగు కుండలినీలలో యేర్పడినవే. కనుక సృష్టి విధానములో బ్రహ్మాండముల నిర్మాణమంతయు కుండలినీల నిర్మాణము.

ప్రతి పరమాణువుకు ప్రధమ దశ ఒక బిందువు అని అనుకొనిన దానికి కేంద్రము, పరిధి రెండు వుండును. ఈ బిందువును నిలువుగను, అడ్డముగను విభజించిన అది నాలుగు భాగములగుచున్నది. మొదటి భాగము యొక్క ప్రధమ స్థితిలో యేమియు వుండదు. కాని అదికూడా ఒక సూక్ష్మ బిందు స్థితియే. బిందువు వెంబడి బిందువు పరిధిరేఖలో పయనించిన తిరిగి ప్రధమ స్ధితికి చేరదు. బిందువు దానికి వృత్తాకారము నిచ్చు చున్నది. ఆ ప్రధమ బిందువును లేక పాయింటును ఆపరిధిలోని చివర పాయింటు తాకుచూ పోవునే కాని, దాని లోనికి జొరబడలేదు. కనుక అచటినుండి ఆ చివరి బిందువు టాన్‌జెంటుగా పైకి పోవునే కాని ఆ పాయింటును గాని, దాని కేంద్రమును గాని చేరలేదు. ఆ రెండు పాయింట్లు కలిసినచోట మనము సత్యము అనే దానిని వూహించిన, ఆ సత్యము టాన్‌జెంటుగా పోయి మోషన్ అనగా చలనమును యేర్పరచునేగాని అన్యధాకాదు. అట్లు ఆ పాయింటు దగ్గర యేర్పడిన చలనమును ట్రూత్ మోషన్ అందురు. ఈ చలనము ఈధరులో జరుగు చున్నది. ఇది ఈథర్ చీల్చుకుని లైనుగా పోవుచున్నది. పోను పోను ఈ చలనములో "ట్రూత్" లేక సత్యము అనేది క్రమతః తగ్గి "ట్రిక్" అనగా మాయగా మారుచున్నది. అందువలననే ఆది బ్రహ్మతత్వములో నుంచి విడబడినదేదియు తిరిగి ఆ స్ధానము చేరలేదు. ప్రకృతిలో భాగముగనే వుండిపోవును. ఆదిలో వున్న ప్యూర్ మెమరి ఈవిధముగ ట్రిక్‌మెమరి అయినది. పూర్ణప్రజ్ఞకు చుట్టుమాయావరణ మేర్పడగనే అది ట్రిక్ మెమరి అగుచున్నది. ఆవరణ యేర్పడిన తరవాత దానిని క్రిందికి నెట్టివేయ బడుచున్నది. నెట్టివేయబడిన ట్రిక్‌మెమరి నిర్మాణస్ధితికి వచ్చి, అక్కడనుండి ఖగోళచక్రములోని మీనరాశికి చేరి, మీనమునుండి కుంభమునకు, మకరమునకు, ధనస్సుకు, వృశ్చికమునకు, తులకు, కన్యకు, సింహమునకు, కర్కాటకమునకు, మిధునమునకు, వృషభమునకు, మేషమునకు పైనుంచి రాశియిక్క మొదటి డిగ్రీనుండి భూమిపై జన్మకు వచ్చుచున్నది. మేషమునుండి జన్మ పరంపరలు పొంది చివరకు మీనరాశి చివరపాయింటు నుండి పైకి వెళ్ళి నక్షత్రరూపమును పొందుచున్నది. మీనమునుండి మేషము వరకు $360^{\circ}$ కాగా ఒక్కొక్క రాశికి 30 డిగ్రీలు యేర్పడుచున్నవి. ప్రతి రాశిలోవున్న 360 డిగ్రీలకు 360 జన్మలు వచ్చును. 300 నాడి అంశలు కాగా మిగిలిన 60 బ్రీతింగ్స్ ప్రిన్సిపుల్‌గా పనిచేయుచున్నవి. రాశిలోని ప్రతిభాగము గ్రంధియై జన్మను యిచ్చుచున్నది. శుక్ల శ్రోణిత సంయోగము వలన సృష్టి జరుగుచున్నది. ఇది ఆదిలోని బ్రహ్మ, శక్తుల కలయికలాగానే జరుగుచున్నది. జన్మమునకు వచ్చు పరమాణు స్వరూపమునవున్న జీవి రెండుగా మారి, ఈ జన్మముల క్రమమును పొంది తిరిగి ఒకటై నక్షత్రరూపమున వుండటము జరుగుచున్నది. ఇదియే హాఫ్‌కప్ ప్రిన్సిపుల్. జన్మమునకు వచ్చు జీవి పూర్ణప్రజ్ఞను కాక, రాశి ప్రజ్ఞను మాత్రమే పొందుచున్నది. దీనినే " ఛీఫ్ ఇంటెలిజటన్స్" అని అందురు. దీని కార్యకలాప పధకమును "ఛీఫ్ లైన్" అందురు. ఇది గ్రహములవలన, నక్షత్రముల వలన, రాశుల వలన యేర్పడుచున్నది. ఈ విధానము నడిపించువారిని అగ్నిషత్‌పితృాస్, బర్హిషత్ పితృాస్ అందురు. ఒకరు శరీరము, లక్షణములను, రెండవవారు అహమును, గుణములను యిచ్చుచున్నారు. ఇది సృష్టి మానవ జన్మ విధానము. ఇది పరిణఅమ విధానము కూడ. ఈ పరిణామ విధానము చాలా బలమైనది. దీనికి లోబడియే మానవ జన్మలు యేర్పడుచున్నవి. ఇప్పటి మానవ విజ్ఞానమునకు ఈ పరిణామ విధానమే కారణము. ఇది సమిష్టిలోనే జరుగును. జన్మ పరంపర అనగా మేషము నుండి మీనము వరకు జన్మములను పొందినవారు ధృవకళ లేక ధాతుకళ అనే స్ధితిని పొందుచున్నారు. జీవాత్మ సృష్టి విధానము లోపలకు మానవుడుగా రాకమునుపు గ్యాసియస్ ఫారముతో వుంటుంది. అది యెవరికి పుట్టవలెనో యేర్పాటు అయిన పిదప ఆతమడ్రి వద్దకు చేరి, తండ్రి శరీరములో శుక్ల నిర్మాణము పూర్తి చేసుకుని తల్లివద్దకు చేరుచున్నది. తల్లియొక్క గర్భములో పిండీత్పత్తి జరిగిన తరువాత, ఆ పిండము శిశురూపము దాల్చి, తల్లి గర్భమునుండి బయల్వెడలిన పిదప ప్రధమ

శ్వాస ద్వారా శిశువు లోనికి జొరబడి, శిశువుయుక్క హృదయస్థానమున నిలచి, శిశువుయొక్క వెన్నెముక క్రింద వుండు కుండలినిని నడిపించుచున్నది. ఈకుండలిని కూడా ఆదేహ నిర్మాణము ననుసరించియే పనిచేయును. ఇక్కడ శిశువు జన్మించినది మొదలు పనిచేయుచూ ఆయుర్దాయము పూర్తికాగానే కుండలిని స్థానముపై కెగసి హృదయస్థానమందుగల జీవునకు ఆ వరరాగా నిలచి అనగా కవరుగా మారిబయటకు వచ్చుచున్నది. ఈ రూపమును ఈథరిక్ అంటారు.

ఈథరిక్ అనేది ఆస్ట్రల్, ఫిజికల్ శరీరముల మధ్య సంధానకర్తగా యేర్పడుచున్నది. అనగా ఇది లింగ స్థూల రూపముల మధ్యలోవున్న యాతనాశరీరము. ఈశరీరమున్నంత కాలము పునర్జన్మమునకు వచ్చుటకు అవకాశము లేదు. జీవి ఈథరిక్‌ను వదలి, లింగ శరీరమును ఆశ్రయించి, పైకిపోయి, రాశి చక్రములో వున్న "క్విల్" నుండి పునర్జన్మయొక్క రూప, పునాదులను పొందగలుగునేగాని, అన్యధా వీలులేదు. ఈలింగస్వరూపము ప్రతిమానవునకు ఒక ఫొటోగ్రాఫిక్ నెగెటివ్‌గా పనిచేయుచున్నది. పూర్వ వృత్తాంతమంతయు యీ లింగస్వరూపములో వుండును. ఒక రకముగా మానవుని కార్యకలాపము లన్నిటికి యిది ప్రతిబింబము. ఇది చిత్ర రూపములో గుప్తముగా వుండుట వలననే మనము సాధారణ భాషలో చిత్రగుప్తుడు అనుచున్నాము. గుప్త చిత్రమునకు ప్రతిబింబము చిత్రగుప్తుడు.

## మానవ శరీరము – సప్తలోక వివరణ

ఈ యోగములో కొన్ని నూతనస్థితులను లేక లెవెల్స్‌ను చెప్పియున్నారు. అవన్నియు మాష్టర్‌గారు యోగా నోట్స్ నందు వ్రాసియున్నారు. ఆదిస్థితి వరకు వెళ్ళిన మాష్టర్‌గారు సగుణబ్రహ్మమునుండి, ఆది వరకు గల స్థితులను, మార్గములను చెప్పియుండుట విశేషము. ఇదివరకు యెవరుకూడా యీ విషయములను చెప్పినట్లు తెలియదు. ఒకవేళ చెప్పిననూ మాష్టరుగారు వాడిన సాంకేతిక పదములలో మాత్రము కాదు. భౌతిక శరీరమును శాశ్వతముగా నిలుపుటకై వారు "పసిఫిగ్రిటి" (Pusfiegrity) అనే స్థితిని పొందుటకు ప్రయత్నించిరి. ఈ వర్కు వలన మానవునకు ఆకలి, దప్పులు వుండవు. అనగా శరీరపోషణకు కావలసిన ఆహారమును తననుండియే వుత్పత్తి

ఫిగర్ 6 (పేజీ 29)

చేసుకొనుటయో లేక శరీరస్థితియే మారి ఆకలి దప్పులు లేకపోవుటయో జరుగును. ఇది బ్రహ్మతత్వములోనిది. అనగా ప్యూర్ లెవెల్ లోనిది. దీని తరువాత "రిఫ్లెక్షన్" (Reflection) అనే స్థితి వున్నది. రిఫ్లెక్షన్ అంటే ప్రతిబింబము అనవచ్చును, అక్కడనుండి హీలింగ్, హౌలింగ్, హెూలింగ్, హాలింగ్, తిరిగి హీలింగ్ అనే స్థితులను పూర్తిచేసుకుని లెంట్ వన్ అనే లెవలు దగ్గర ప్రథమ సూక్ష్మకుండలిని లేక అండము ఆగినది. అదేవిధముగ రెండవ సూక్ష్మకుండలిని నాన్‌వైలెంట్, వైలెంట్, వైలెంట్ మ్యాబ్, బడ్డర్, వార్ట్జ్ వార్ట్జ్‌లెంట్, ప్రిమాన్స్ లిమిట్, అనే స్థితులను ఫారం చేసినది. తరువాత మూడవ సూక్ష్మకుండలిని హైలోబ్స్‌వన్, ఎటెంప్ట్ వన్, ఎనర్జి వన్, మినిట్స్ వన్, సెకండ్స్ వన్ అనే లెవల్స్ పూర్తి చేసి ప్రథమ స్థూలకుంటలిని సెంటరు పాయింటువద్ద ఆగిపోయినది. రెండవ సూక్ష్మకుండలిని వైలెంట్ లెవెల్ నుండి ప్రథమ స్థూలకుండలిని ప్రారమభమైనది ఇపుడు చెపిన్ర లెవెల్స్ అన్నీ వరుసలో ఒక లంబరేఖలో నిలచి యున్నవి. ప్రథమ స్థూలకుండలినిలోని కేంద్రస్థానము నుండి కుడి వైపుగా అడ్డముగా వెళ్ళినచో "ఎబ్బింగ్ స్టాగ్‌నెంట్" అనేస్థితి యేర్పడుచున్నది. ఈ సెంటరునుండి క్రిందికి వెళ్ళినచో మైక్రో ప్రొలాంగ్ మెమరి, కుండలిని, అనే స్థితులు వచ్చుచున్నవి. ఈ సూక్ష్మకుండలినీలుగా చెప్పబడిన వన్నియు ఇదివరకు వ్యక్తముకానివి.

### మైక్రో:

మైక్రో అనే స్థానము ప్లెంటి ప్రాణమును పొందిన స్థానము. దాని కింద మెమరి వుండును. ఈ రెంటికి పైన స్టాగ్‌నెంట్ వుండును. స్టాగ్‌నెంట్ అంటే నిలకడగా చలనము లేకుండా వున్న స్థితి. "ఎబ్బింగ్" అంటే సంకోచ, వ్యాకోచములు గలిగిన స్థితి. అనగా అతి సూక్ష్మస్థితినుండి అతి సంకోచ స్థితికి వచ్చును జారి చలన రహిత స్థితిలో వుండును. దానిని "ఎబ్బిఫ్డ్ స్టాగ్‌నెంట్" అంటారు. ఇదివరకు చెప్పినట్లు యీ లెవల్సును మాష్టరుగారు 1922 వ సంవత్సరము ఫిబ్రవరి

11వ తేదీన చివరి కాంగ్రిగేషన్‌లో చెప్పియున్నాఉ. ఈ విషయమును మాష్టరుగారి శిష్యులైన పోతరాజు నరసింహం గారు వ్రాసికొనియున్నారు. ఈ విషయమును "డయాగ్రం" ద్వారా సులభముగా తెలుసుకొనవచ్చును.

## డయాగ్రం

"పస్‌ఫిగ్రిటి" అంటే యేమిటి? అది మన శరీరములో యెట్లా యేర్పడుతుందో మాష్టరుగారు చెప్పియున్నారు. 1922-3-31 వ తేదీ శుక్రవారం ఉదయం 7-20 లకు యీ విషయమును నోటుచేసియున్నారు. ఈ పస్‌ఫిగ్రిటి వర్కు పూర్త అయినచో మానవుని శరీరములోని ప్రతి అణువుకు క్రొత్త శక్తి అందివుండెడిది. మాష్టరు శరీరములో యీ వర్కు పూర్తికాలేదు.

### ఫిగర్ 7 (పేజీ 31)

లాప్రస్, (Lapress) లైబ్రఫ్ (Lieberf) అనే హెడ్డింగ్ క్రింద యీ విషయము చర్చించియున్నారు. ఇది అంతయు ప్యూర్ లెవెల్ లోనిది. మానవునిలో పస్‌ఫిగ్రిటి వలన ఆత్మతత్వమును, ప్యూర్‌మెమరి వలన బ్రహ్మజ్ఞానమును పొందుటకు అవకాశము కలదు.

## సప్తకోశములు

1) మహాపర నిర్వాణము, 2) పర నిర్వాణము, 3) నిర్వాణము 4) విజ్ఞానము 5) మనోమయము 6) ప్రాణమయము 7) భౌతికము. ఈ ఏడు లెవలులకు ఏడు రూపములు కలవు. నిర్వాణ, పరనిర్వాణ, మహాపర నిర్వాణ, యీ మూడింటిని ఒకే ఆనందమయకోశముగ చెప్పబడినది. మానవునిలో అంతర్గతముగా విశ్వమంతా వున్నది. విశ్వమునకు మానవుడు ఒక ప్రతి

### ఫిగర్ 8 (పేజీ 32)

బింబము. మానవునిలోని మార్పు విశ్వములోను, విశ్వములోని మార్పు మానవునిలోను తప్పక ప్రభావించును. కనుక ప్రజ్ఞఅనేది మానవునులో అంతర్ముఖమై పనిచేసినచూ బాహ్యమంతా గోచరమగును. నిజముగా మానవుడు తనను తాను తెలుసుకొనినచో సర్వస్వమును తెలుసుకొనును. బ్రహ్మత్వము కేవలము విజ్ఞానము కాదు. బ్రహ్మత్వములో కేవలము సృష్టి చేయు ప్రజ్ఞకూడా కలదు. రూపనిర్మాణము చేయలేని వానికి బ్రహ్మత్వము వచ్చినదంటే హాస్యాస్పదము. మానవుడు తన ప్రజ్ఞతో సర్వ విషయములు తెలుసుకొనగలిగి యున్నాడు. దీనికి మార్గమే యోగము. మాష్టరు ఈ సప్త శరీర ప్రజ్ఞలను ఒకేసారి పనిచేయించి యుండిరి. ఎనిమిదగు పరాతత్వము నుండి పనిచేసిన యిది సాధ్యమగును. ప్రతిదానికి కాలము, రూపము వున్నది. ఇది అనేకమైన స్థితులలో, అనేక పథకములను, గతులను, యేర్పాటుచేసి పనిచేయించుచున్నది. వీటిని టైమ్‌టేబుల్ అనవచ్చును. ఒక్కొక్కరికి ఒక్కొక్క టైమ్‌టేబుల్, ఒక్కొక్క వర్గమునకు ఒక్కొక్క టైమ్‌టేబుల్ వున్నది. ఈటైమ్‌టేబుల్‌నే మెమొరాండము అనవచ్చును మెమొరాండములో మెమరి కలదు. ఈ మెమరిని ప్రజ్ఞ అని అనుకుంటే వివిధ శరీరములకు, వివిధ లోకములకు వివిధ ప్రజ్ఞలు కలిగి యీ సృష్టి విధానమును నడుపుచున్న దానిని ఖగోళ ప్రజ్ఞ అంటారు. అందులో 12వ భాగమును రాశి ప్రజ్ఞ అంటారు. అట్లే నక్షత్రములకుకూడా ప్రజ్ఞలు కలవు. నక్షత్రములు

### ఫిగర్ 9 (పేజీ 33)

దేవ,మానవ, రాక్షస గణములుగా పనిచేయుచు భిన్నత్వమును సృష్టించుచున్నవి. కొన్ని ఊర్ధ్వముఖములుగను, కొన్ని అధోముఖములుగను, కొన్ని వంటరిగను, కొన్న జంటగను, కొన్న గుంపులుగను వుండును. వీటిని "మిల్కివే" అనగా

పాలపుంతలో గమనించవచ్చును. సూర్యుడుకూడా ఒక నక్షత్రమే.

అండఇ పిండ, బ్రహ్మాండములు కూడా ఒక టైమ్‌టేబుల్ ననుసరించి పనిచేయుచున్నవి. ఈ పనిచేయడము సక్రమముగా నిర్వహించుటకు "విధి" కారణమైతే ఆవిధిని కుండలిలో చూడవచ్చును. కుండలిని పనిఈవిధి నిర్వహణయే విధి ప్రకారము శరీరమును తయారుచేసి, కొంతకాలము నడపి, తిరిగి లయము చేయుచున్నది. అట్లే విశ్వకుండలిని ఒక విశ్వమును, తిరిగి ఇంకొక విశ్వమును, మరియొక లోకమును సృష్టించుచున్నది. ఇది అనంతము. ఇదే ప్రకృతి. దీని మార్పే పరిణామము, ఇది చైతన్య స్వరూపము.

కుండలినిని సర్పముతో పోల్చిరి. ఈ సర్పమునకు అన్నిటికి వున్నట్లే చేతన, అచేతన, లేక ప్రజ్ఞ, నిద్ర అను రెండు స్థితులు గలవు. కుంలిని శక్తిని తమ యిష్టానుసారము నడిపించు వారు కొందరున్నారు. కుండలిని శక్తికి లోబడి నడచువారు కొందరు, కుండలిని శక్తిని నడిపించువారు పురుషులు, ఈశ్వరులు. కుండలిని ఆడించునట్లు ఆడువారు జీవులు, మానవులు. కుండలిని శక్తిని సట్టుబాటులలో పెట్టి తమ ఇచ్ఛానుసారముగా నడిపించగల సమర్థుడే యోగీశ్వరుడు. అయితే ఈ కుండలిని శక్తికి పరిమితి వున్నది. ఎంతదాక ప్రకృతి వున్నదో అమతవరకే కుండలిని శక్తి పనిచేయును. మానవుని కుండలినికి కూడా మూలకపాలము వరకు పనిచేయుటకు వీలున్నది.ఆ పైనున్న బ్రహ్మత్వమునకు యిది చేరుట వీలుకాని పని. అయితే కుండలిని యొక్క స్వల్ప కదలికయే మానవునకు అనేక శక్తులను యిచ్చుచున్నది. మానవునిలో మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ అను ఆరు చక్రములున్నవి. ఆ పైన సహస్రారమున్నది. అది ఒక పద్మ రూపమున వున్నది. అది సహస్రదళ పద్మమునకు పోల్చవచ్చును. ఆ పైన వున్నదే మూలకపాలము. కపాలములోని మధ్య బిందువే బ్రహ్మరంధ్రము. మానవుని శరీర మధ్యలో కుండలిని వుండును. స్థూలముగా వున్న వెన్నెముక క్రింద సూక్షరూపములో వుండును. వెన్నెముక అడుగున మూలాధార చక్రములో మధ్యన వున్నది. కుండలిని మూడున్నర చుట్లు చుట్టుకొని, తల ముడుచుకొని, పండుకొనివున్న సర్పరీతి వున్నది. ఈ స్థానమునకు అధిపతి గణపతి. మూలాధారమునుండి మూడు నాడులు బయలుదేరును. పింగళ, సుషుమ్న అనేవి వాటి పేర్లు. సుషుమ్నకు అటు, ఇటు, ఇడ, పింగళలు వుండును. ఎడమవైపున ఇడ, కుడివైపున పింగళ వుండి, ఆజ్ఞాచక్రము వరకు పైకి పోయి అచట ఇడ కుడివైపుకు, పింగళ యెడమ వైపుకు మారును. ఇది ెధారణముగ రాజయోగులందరకు తెలియును.

ఇక మాష్టరుగారు చెపిర్న విశేషములు :-

మాష్టరుగారు అందరిలో సుషుమ్న నిర్మాణము జరుగ లేదని, అది నిర్మాణమగుటకు, సహస్రార నిర్మాణము కూడా సరిగా లేదని, దానిని పునర్నిర్మించవలెనని చెప్పియున్నారు. ఆజ్ఞాచక్రము వరకు అనగా వెన్నెముకలోని హితువరకు మార్గమున్నది. కానీ ఆజ్ఞానుండి సహస్రారమునకు, సహస్రారమునుండి బ్రహ్మరంధ్రమునకు దారి యేర్పడలేదని చెప్పి యున్నారు. కుండలినీకి చలనము కలిగించి దానిని కంట్రోలు చేశి సహస్రార నిర్మాణము చేసి క్రొత్త దారులను ఏర్పరచి, కొత్త కేంద్రమును సృష్టించి, ఈ శరీరమునకు నూతన యోగము ద్వారా డెవలప్ చేయుటకై మెర్చరీ కోర్సు, యస్ కోర్సు, హెచ్. పి. బి కోర్సులను యిచ్చి యున్నారు. ఈ కోర్సులను చేయక, యే కోర్సులను చేసిననూ ఫలితము పూర్ణముగా వుండదు. శరీరములో (12,000) పన్నెండువేల సెంటర్లు కలవు. ఈ సెంటర్లను ఈ యోగ విధానము ననుసరించి యీ రెగ్యులేషన్స్ ప్రకారము ఎడ్జస్ట్ చేయవలసివున్నది. ఇవి 12,000 సంఖ్యగల మాష్టర్స్ ఓన్‌యెడ్జస్టుమెంట్ యిన్ మాష్టర్సు రెగ్యులేషన్స్ శరీరములోని 64 సెంటరులలో ప్రాణము రిటార్డు కాబడు చున్నది. ఈ ఘర్షణ స్థానములలో లోపమేర్పడిన, శరీరమునకు రోగము కలుగుచున్నది. ఈ రోగములు అరికట్టనిచో శరీరము యోగార్హత పోగొట్టుకొనుచున్నది. కాబట్టి వున్న శరీరమును తగిన స్థితిలో వుంచుటకు "బ్రీతింగ్స్" అనే కోర్సును యిచ్చియున్నారు. బ్రీతింగ్స్ అని యెందుకు అన్నారు? శరీరమునకు కావలసిన ప్రాణవాయువు శ్వాసద్వారా వచ్చుచున్నది.ఆ ప్రాణవాయువు తగినంత రాకపోయిననూ, వచ్చిననూ ఆయా స్థానములలో సరిగా పనిచేయక పోయిననూ శరీరమునకు అస్వస్థత యేర్పడుచున్నది. కాబట్టి ఈ బ్రీతింగులు అనేవి ట్రీట్‌మెంట్‌కు చాలా అవసరము. ఈ దేహమును చూచి బ్రీతింగ్ నిర్ణయము, లోన నిర్ణయము జరుపుటకు, మనిషి యొక్క ఆస్ట్రల్ శరీరమును

పరీక్షింపవలయును. ఈ వైద్య విధానములో ట్రీట్‌మెంట్ యిచ్చు వానికి ఆస్ట్రల్‌సైటు వుండవలయును. ఆస్ట్రల్ లైటులోఅనేక రంగులు కనబడును. ఆ రంగులను చూచి శరీరములోని అవయవభాగములను, వాటి ఆరోగ్య స్థితిని తెలుసుకొనవచ్చును.

ఒక్కొక్క కోర్సులో అనేక పదములుండును. ప్రతి పదము అర్ధవంతము, చైతన్యవంతము, ధ్వని, అర్ధము ఒకటే అయిన దానిని "అనమటోపియా" అని అంటారు. ఈ అనమటోపిక్ శబ్దమువలన శరీరములో మార్పులు వచ్చును. ఎచట యేమి జరుగవలెనో యే మార్పులు తీసుకురావలయునో, ఆ కోర్సుల పదజాలములోనే యిమిడియున్నది. వీటికి మూలము "ఆటోబయాగ్రఫిక్ వేవ్స్" అనగా అది స్థితిలో వున్న మాష్టరుగారి నుండి వెలువడిన శక్తి తరంగములు. శక్తివంతములైన, అర్ధవంతములైన ధ్వనులవలన అనమటోమియా యేర్పడి యీనూతన మానవ నిర్మాణమునకు దోహదము చేయుచున్నది. ఈ మానవ శరీరములోని కుండలినిపై పనిచేసి ప్రకంపనలుగా ఏర్పడి, యీ నిర్మాణ క్రియా విధానమును నడుపుచున్నది. ఈ శరీరమును ఎట్లా మార్చవలెనో, అట్లే గ్రహములనుకూడా మార్చవలసిన అవసరమున్నది. అట్లే నక్షత్రములను కూడా మార్చవలెను. ఈ గ్రహ, నక్షత్రాదులకు కారకత్వములు గలవు. ఇప్పటి జరిగిన సృష్టిలో ద్వంద్వస్థితి సామాన్యము. తర, తమ స్థితి, హెచ్చు తగ్గులు, సుఖ దుఃఖములు అన్నియూ కలవు. ఈ కొత్త విధానములో ఈ స్థితులు మారును. అట్లా మారుటకు కొన్న కోర&ఉ్సలు యిచ్చిరి. ఆ కోర్సులు సమిష్టిగానే చేయవలయును. వాటివలన ఈ గ్రహ, నక్షత్రాదుల కారకత్వము మారును. ఈ రాశుల కారకత్వము మారును. సృష్టి విధానమే మారును.

తొలుత చిర జీవన మేర్పడి, తరువాత స్థిర జీవన మేర్పడును. తొలుతలో ఆనందము కూడా కొంత పరిణతముగా పొంది పిదప పూర్ణానందము కసుగును. అట్లానే విజ్ఞానం కూడా, నిర్వాణ, పరనిర్వాణ, మహాపర నిర్వాణ లోకములలోని తారతమ్యములే దీనికి కారణము. ఒక్క పర్యాయముగా సంపూర్ణత్వము వచ్చి పడదు. ఇది క్రమతః జరుగవలసినదే. ఆది బ్రహ్మతత్వము గల మానవుడు తన సంకల్పబలము చేత ఈ గ్రహ, నక్షత్ర, రాశులకు టెలిఫోనులో వలె ఆజ్ఞయిచ్చినచో, టెలిగ్రాఫ్‌లోవలె ప్రకంపనలద్వారా, శక్తి తరంగములద్వారా మార్పులు జరిగి ఒక నూతన సృష్టికి దోహదము చేయుచున్నది. అట్టి ఆది బ్రహ్మతత్వముగల మానవుడే మాష్టరుగారు. అందువలననే సర్వమానవాళికి హితమును, మేలును, ఆయన సంకల్పించినారు. ఆయన ఆది బ్రహ్మము కనుకనే ఆయన సంకల్ప మునకు విలువ. సృష్టిలో ఆయన ఆజ్ఞకు ఎదురులేదు. మానవరూపమునవున్న ఆదికి అడ్డు ఎవరూ ఇంకా కాలేదేమి? మాష్టరుగారి శరీరము పోయినది కదా? ఈ పూర్ణత్వము వచ్చుటకు ఋజువు యేమిటి? అనే ప్రశ్నలు వుదయించుట సహజము. ఆదిలోనుండి వచ్చిన శక్తి, అనగా ఆదిశక్తి ఈ సృష్టికి మూలము కాబట్టి, ఆ ఆదిశక్తితో ఆదిబ్రహ్మ ఒక ఒప్పందమును కుదుర్చుకుని యీ నూతన సృష్టి విధానమును మొదలుపెట్టిరి. అట్లే సృష్టిలోని మార్పుకు సగుణ బ్రహ్మయైన యమ్.టి.ఏ తో సంప్రదించిగానీ యీ యోగము మొదలిడలేదు. ఈ సగుణబ్రహ్మలోని సృష్టిలోనూ నూతన చైతన్యమునకు, మార్పుకు, యమ్.టి. ఏ యే ప్రారంభము చేసినారు. అదియే యం. టి. ఏ కోర్సు. ఈ య,.టీ.ఏ నే మాష్టరుగారు తన కుమారునిగా జన్మింపచేసిరి. యం. టి. ఏ ని మార్చనిదే, యం. టి. ఏ లోని మానవ వర్గమునకు మార్పురాదు. కాబట్టి యం. టి. ఏ కి, ఆదికీ కనెక్షన్ లేదా లింక్ వుండవలయును. ఈ సృష్టికి ఆదికి మధ్య లేక ఆదికి సగుణమునకు మధ్య నిర్గుణమున్నది. ఈ నిర్గుణమును ఒక ఖాళీగా, ఒక యం. టి.గా ఒక వేకంటుగా లేక శూన్యముగా మనము వూహించుకొనవచ్చును. పూర్ణమైన ఆదితత్వమునకు లోపభూయిష్టమైన సృష్టికి మధ్యనున్న యీ నిర్గుణము అడ్డముగా నున్నది. ఒక వారధి నిర్మించవలసి వచ్చినది. ఈ వారధినే యోగ పరిభాషలో హయ్యర్ బ్రిడ్జి అన్నారు. ఈ బ్రిడ్జికి అటు, ఇటు ఆది బ్రహ్మతత్వము, సగుణబ్రహ్మత్వము వుండగా, మధ్యలో వున్న నిర్గుణము కందకముగా యీ వంతెనను యేర్పాటు చేయవలసి వచ్చినది. ఈ వంతెనకు అటు అంచు, ఇటు అంచు స్థిరముగ వుండవలెను. ఆదిలో ఒక కేంద్రము ఏర్పరచి, అక్కడినుండి ఈ స్థిరత్వ సృష్టికి ప్రయత్నించుచూ, సాధారణముగా మారే సగుణ బ్రహ్మత్వమునకు కూడా స్థిరత్వము యిచ్చియున్నారు. సృష్టిలో వున్న ప్రతి మానవునకు సగుణ బ్రహ్మ అధికారి. ఆ అధికారమునకు తలవొగ్గి, సృష్టిలోనికి వచ్చి, ఆది తత్వములోని స్థిరత్వమును యం.టి.ఏ కిచ్చి, ఆ గార్డియన్‌గా వున్న

యం.టి.ఏ కు యింప్రువ్‌మెంటు యిచ్చియున్నారు. అందుకనే మాష్టరుగారు వ్రాసిన యోగా నోట్సులో సూక్ష్మంగా "యింప్రూవ్డ్ మేడ్ అన్ గార్డియన్ హై్వా " అని అన్నారు. కనుక ఆదితత్వముతో వచ్చిన మాష్టరుగారు, ఆదిశక్తితోను, సగుణ బ్రహ్మతోను చేసుకొన్న ఒప్పందము ప్రకారము యీ నిర్మాణ కార్యక్రమము క్రమతః యెక్కువ నష్టము లేకుండా జరుగుచున్నది. అట్లుగాక మరియొక విధముగా జరిగినచో యీ భూమియే లేకుండా పోయెడిది. భూమియే లేనిచో మానవుడెక్కడ ? ఒక్కసారిగా భూమిని కదల్చి వేసిన భూమి నిల్చునా ? సూర్యుని చుట్టు నిర్ణీత పరిధిలో, నిర్ణీత వేగముతో యితర గ్రహములకు కూడా ఒక నిర్ణీత దూరములో భూమి పయనించుచున్నది. ఈ గ్రహములతో కూడి సూర్యుడు కూడా ఒక నిర్ణీత వేగముతో "వేగ" అనే నక్షత్రము వైపు పయనించుచున్నాడు. నక్షత్రములన్నియు ధృవ స్థానము వైపు పరుగెత్తుచున్నవి ఇట్లే భూమిచుట్టు తిరుగుచున్న చంద్రుడుకూడా, ఈ లింకులలో యే లింకు సడలిననూ, మారిననూ భూమిపై మానవుడు వుండుట కష్టము. వేగము వలన గాని, శీతోష్ణాదులవలనగాని, వాయువువలనగాని, యెక్కువ, తక్కువ యేర్పడినచో మానవుడు జీవించలేడు. మానవునకు కావలసిన ఆహారోత్పత్తి తగ్గినచో మానవుడు వుండడు. అట్లాగే భూమిలో జలమే లేనిచో మానవవర్గము వుండదు. కాబట్టి ఈ వొప్పందములు విపరీత పరిస్థితులు యేర్పడకుండా చేయబడ్డవి. అయితే మానవ జన్మ పరంపరకు విపరీతమైన వేగముయిచ్చి, ఆత్మవిషయిక పరిపూర్ణత్వము

పొందుటకు ఈ వొప్పందములు అడ్డుగా లేవు. మాష్టరుగారు దానిని ముందుగా సాధించి యున్నారు. ఇపుడు తేలిన విషయము 1) ఆత్మవిషయకపరిపూర్ణత్వమునకు ఆలస్యము లేదు. 2) శరీరక నిర్మాణవిధానపరిణామము క్రమము ననుసరించి జరుగవలసినదే కనుక కొంత ఆలస్యమగును. అయినప్పటికి యీ లౌకిక విధానములో తొందరగా మార్పులు తెచ్చుటకు మాష్టరుగారు ప్రయత్నించుచున్నారు.

8. తోకచుక్క :– దాని వుపయోగము.

అసలు ఈ సృష్టియే ఒక కామెట్ ద్వారా జరుగుచున్నదని సైంటిస్టుల అభిప్రాయము. భూమిలోని భౌతిక మార్పులన్నిటికీ కామెట్స్ కారణము. సూర్య మండలములో, ఈ భూమిలో, మార్పుతీసుకుని వచ్చుటకై మాష్టరుగారు కామెట్‌నే వుపయోగించి యున్నారు. కామెట్ అనగా తోకచుక్క. ప్రపంచములోని వారందరకు "హేలీ" తోకచుక్క సంగతి తెలుసు. 76 సం॥ల క్రింద యిది వచ్చినది. మరల 1986 లో వచ్చినది. 1910 సం॥లో భూమికి చాలా

ఫిగర్ 10 (పేజీ 39)

దగ్గరగా వచ్చినది. అందువలన అది అతి ప్రకాశమానమైన సృష్టికే శోభను తెచ్చినది. 1910 లో యీ కామెట్ వచ్చినప్పుడు ఆ కామెట్‌కు మాష్టరుగారి ఆస్ట్రల్ ఆది బ్రహ్మము గారి సంకల్పమును అనగా మాష్టరుగారి సంకల్పమును యింజక్టుచేసి యున్నారు. అది అపుడు తిరుగు ప్రయాణములో వున్నది. కనుక ఆ "వ్యూ" ను తిరిగి యీ భూమిపై వర్కవుటు చేయుటకు 76 సం॥ల కాలము పట్టినది. ఆ వర్కు సూక్ష్మ శరీర సంబంధమైనదే కాని భౌతికము కాదు. అపుడు కామెట్ ద్వారా ఒక పరిమిత శక్తినే మాష్టరుగారు పొందియున్నారు. దానిని ఒక వెయ్యిమంది శిష్యులకు పంచియున్నారు కాని యిఒఉడు ఆ పరిమిత శక్తిని ప్రదానము చేయుచున్నారు. కనుక మానవాళి యొక్క సూక్ష్మ శరీరములో యిది పనిచేయును. అందువలన ప్రతి మానవుని సూక్ష్మ శరీరము మారుచున్నది. ఇకముందు తీసుకున్న జన్మములో యేర్పాటు అయ్యే భౌతిక శరీరమునకు యీ మార్పు చెందిన సూక్ష్మ శరీరము ఆధారమగును. కాని ఈ గ్రహ, నక్షత్ర, పితృదేవతలు నిర్మాణకాయులు కారు. మాష్టరుగారు దీనినే చెప్పుచూ అయిదు సంవత్సరములు యీ యోగము సాధన చేసిన వారికి యీ జన్మ పరంపర వుండదన్నారు. పూర్తి నిర్మాణమునకు 10 సం॥లు కావలయు నన్నారు. మానవుని ఈథరిక్ స్వరూపము ఘనీభవించి ఒక స్ఫుటాకారము గలిగి, నూతన శరీరమునకు మూసగా పనిచేయును. ఇది వరకు, అనగా ఇప్పటివరకు వున్న ఈథరిక్ కరిగిపోయి అనగా డిజాల్వ్అయి జీవి లింగశరీరరూప సహాయముతో తిరిగి జన్మకు వచ్చుచున్నాడు. ఇపుడు ఫిజికల్ వదలిన యోగులకు ఈ లైను ప్రకారము ఈథరిక్ ఆస్ట్రల్‌ను వదలుట లేదు. కాబట్టి ఈ యోగ సాధన చేయువారు తిరిగి జన్మకు రావలసినచో గ్రహ, నక్షత్ర, పితృదేవ, రాశి

మండలముల వలన వీలుకాదు. రాశిమండలములోని గ్రంధులు లేక "క్విల్స్" తిరిగి జన్మ యిచ్చుటకు ఇధరిక్ లేకుండా వుండవలెను. కనుక ఈ యోగ సాధకులు పునర్జన్మకు రావలెనన్న, ( వారు స్వంతముగానే రావలయును.)

వార్రిటైమ్‌టేబుల్, కార్యక్రమము లేక మెమొరాండము స్వతంత్రమైనదిగానే వుండును. దీనిని "ఇండిపెండెన్స్" అన్నారు. మాష్టరుగారు చేయించిన ముఖ్యమైన ప్రార్ధనలలో ఇది ఒకటి. అయితే అపుడు మానవునకు యే లక్షణములు వుండవలెను : ప్యూర్ లవ్, ప్యూర్ మెమరీ, ప్లెంటీ ప్రాణ, పన్‌ఫిగ్రిటీ అనేవాటితో రావలసినదే. కాని మరియొక రకము కాదు. ఆశరీరతత్వము "మెర్రిలైఫ్" అంటే పూర్ణ ఆనందతత్వము. ఇవి అన్నియు ప్యూర్ కండిషన్సే. ఆది బ్రహ్మతత్వము లోనే వుండును. కనుక యికముందేర్పాటు అయ్యే నూతన మానవ నిర్మాణమునకు కారణమయ్యే కేంద్రముఆదితత్వ ములోనే ఫిక్సు కాబడును. ఇపుడు సగుణముగా వున్న సృష్టిలోనికి ఆదితత్మము ప్రవేశించుటయే యీయోగా గమ్యము. అప్పుడే అమృత తత్వసిద్ధి, ఆనంద తత్వసిద్ధి, మృత్యుంజయత్వ సిద్ధి కలిగి, బ్రహ్మవత్ మానవుడు వుండును. ఇప్పటి వరకు జరిగిన సృష్టిని మహర్షులు గ్రహ, నక్షత్రాదులను బట్టి గుణించి గ్రహించగలిగిరి. ఇక ముందు సృష్టి, ఈకారకత్వ ములు పోవును కాబట్టి"విధి" అనేది వుండదు. విధిలేనపుడు విధాతతో పనిలేదు. ఒక విధముగా చెప్పవలసి వస్తే యీదేవ వర్గ మంతయూ విశ్రాంతి తీసుకొను కాలము ఆసన్నమగుచున్నది.

## 9. మాష్టరుగారి జీవితము – యోగ ప్రారంభము:-

మాష్టరుగారి పేరు వేంకాస్వామిరావుగారు. ఇంటిపేరు కంచుపాటి. వీరు మేనత్తచే దత్తు తీసుకొనబడి, కంచుపాటి వారు అయినారు. జనక తండ్రి కుప్పుస్వామి. మేనత్త పేరు సుబ్బమ్మ. జనక కుటుంబము అతి బీదది. అమ్మవారి సత్రము అనే గ్రామము మాష్టరుగారి జనకస్ధానము. వీరి మేనత్త భర్త వెంకట్రావుగారు చాలా భాగ్యవంతులు. అనేక ఇండ్లు, స్థలములు, పొలములు, కలిగి జమీందారువలె వెలిగిరి. గవర్నమెంటులో విలేజిమునసబుగాకూడ పని చేసిరి. మాష్టరుగారు 1868 సం॥లో ఆగస్టు 4వ తేదీ ఉదయం 10-20 లకు ధనిష్టా నక్షత్ర ద్వితీయ పాదమున కన్యా లగ్నమున జన్మించిరి. మాష్టరుగారిని గురించి ధృవనాడిలో చెప్పినట్లే "ప్రణుతనిజజనాన్ స్వాత్మతుల్యాన్‌కరోతి" అన్న వాక్యము సార్ధకమగును. దానిలో స్వతంత్రతేగాని బానిసత్వ ఛాయలుకూడా లేవు. మాష్టరుగారెవరైనది కూడా ఆ ధృవనాడిలోనే రూపింబబడినది. అట్లేగాక, భుజండరునాడి, దేవకేరళము, పరాశరహొర గ్రంధములలో కూడా చెప్పబడియున్నది. "సాక్షాత్ విరాదేవ నసంశయః" అనగా సంశయమక్కరలేదు. ఈయన విరాట్పురుషుడే? "బ్రహ్మం శ్యోయం మహాత్మ" అని అన్నారు మాష్టరుగారు. ఆది బ్రహ్మాంశ. ఇట్లే మహాత్మ అనియు, బ్రహ్మ ప్రభావము కలవా రనియు చెప్పియున్నారు.

వీరు మెట్రిక్యులేషన్ వరకు చదివినట్లు వినికిడి. అయితే ఆయన జ్ఞానము అపరిమితము. ప్రాచ్య, పాశ్చాత్య గ్రంధములను అనేకములను చదివినట్లు వారి శిష్యులు చెప్పిరి. వీఇకి ప్రధమ భార్యయగు రుక్మిణమ్మగారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలిగిరి. ఆమె మాష్టరుగారి 36వ సం॥ల వయస్సున ప్రసుతి సందర్భమున మృతి చెందిరి. అతి సున్నితమైన మనస్తత్వముగల మాష్టరుగారు దీనివల్ల మరణరహస్యము తెలుసుకొనుటకై తీవ్ర ప్రయత్నము చేసిరి. వేదములు, వేదాంగములు, ఉపనిషత్తులు, ఇతిహాసములు మొదలైనవి యెన్నింటినో సూక్ష్మముగా పరిశీలించిరి. అప్పటికే మాష్టరుగారు మంత్ర తంత్ర విద్యలలోకూడా ఆరితేరి వుండిరి.కళత్ర పుత్ర మృతి వలన మాష్టరుగారు అందరి వలె సన్యసింపక కూలంకషముగా మృతిరహస్య పరిశోధనయందు కాలము గడిపిరి. వీరు కంభకోణములో వున్న "ధియాసాఫికల్ సొసైటీ" లో సభ్యులు. యిరువదవ సంవత్సరమునుండి వీరిలో అజ్ఞాతముగా పనిచేయుచున్న ఆధ్యాత్మిక శక్తియే ఆయనకు మార్గము చూపెను. "మదర్" అని పిలువబడే వెంకమ్మగారు వీరి ద్వితీయ కళత్రము. 1906 వ సం॥లో దిగువ తిరుపతిలోని కోదండరామస్వామి దేవాలయమున వారి వివాహము జరిగెను. ఈ విషయము తిరుపతి లోని యోగమిత్రులకందరకు తెలుసును. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మాష్టరుగారిని గురించి అనేక సంగతులు చెప్పి యున్నారు. అందులో ఒక ముఖ్యమైన సంఘటన కలదు. మాష్టరుగారు మిత్రుడైన రాజారావుతో తిరుమల క్షేత్రములోని వెంకటేశుని దర్శించు సందర్భమున మాష్టరుగారు అమదరివలె నమస్కరించక పోవుటయేగాక మిత్రుడైన రాజారావుని

కూడా నమస్కరించవలదని శాసించిరి. అయిననూ రాజారావు నమస్కరించుటకు ప్రయత్నించగా చేతులు సాధ్యము

గానందున నమస్కరించలేకపోయిరి. ఈ విషయమును వేటూరి ప్రభాకరశాస్త్రిగారి కుమారుడు చెప్పియున్నాడు. ఇచ్చట మనకు కావలసినది నమస్కరించారా ? లేదా ? అన్న ప్రశ్న కాదు. వెంకటేశుడు లేక శ్రీనివాసుడు త్రిమూర్త్యాత్మక రూపము అని అందురు. కొందరి దృష్టిలో పరాశక్తియే. అట్టి సందర్భములో కూడా మాష్టరుగారు నమస్కరించ లేదనిన వారిలో అప్పటికే ఆత్మజ్ఞానము పూర్తిగా వున్నదన్నమాట. తను యెవరో తనకు తెలుసునన్న మాట. ఆది వెంకటేశునికన్న ఆది బ్రహ్మత్వము తనలో వున్నదని తెలుసును. తెలియడమేకాదు. ఆ శక్తిని ప్రదర్శించి యున్నారు. సాధారణముగా వెంకమ్మగారితో వివాహము తరువాత ఆయన యెవరో ఆయనకు తెలిసినది అని యోగ మిత్రులు అంటూ వుంటారు. వివాహాత్పూర్వము బ్రహ్మత్వము పొందెనో, వివాహసందర్భమున పొందెనో, తరువాత పొందెనో, చర్చిమచుట అవసరము లేదు. ఒక సంగతి నిశ్చయము. సాంప్రదాయ పద్ధతిలో "సిద్ధి" అనే దానిని అప్పటికే పొందియున్నారు. అందువలననే ద్వితీయ కళత్రము యొక్క పూర్వాపరములు తెలిసికొని యున్నారు. వెంకమ్మగారు యెవరో, యెందుకు జన్మించిరోకూడా వారికి తెలుసు. శ్రీవారి ఆజ్ఞవలన ఆమె జన్మకు వచ్చినది. శక్తిని శాసించలేని వాడు పురుషుడు కాదు. పురుష అనేది బ్రహ్మత్వమునకు సంబంధించినది.

శ్రీ కృష్ణుడు క్షీరపురుష, అక్షరపురుష, పురుషోత్తమ అను మూడు స్థితులను చెప్పియున్నారు.పురుషోత్తమస్థితిని సగుణ బ్రహ్మగా తీసుకోవచ్చును. కాని ఆధితత్వముతో దానిని అన్వయించకూడదు. దీనినే పూర్వీకులు విరాట్పురుష అని అన్నారు. వారి దృష్టిలో విరాట్పురుషత్వమే ఉత్తమోత్తమము, కాని అట్లు చెప్పుటకు వీలులేదు.

బ్రహ్మతత్వము శరీరమునకు సంబంధించినదికాదు. మాష్టరుగారు 38 సం॥ల వయస్సులోనే పూర్ణపురుషు లయినారు. వారికి అనేక దివ్య శక్తులున్నవి. సమాధి అవస్థలయందు బహుఅనుభవములను పొందియున్నారు. దివ్య దృష్టి అనేది వారికి సామాన్యమైన విషయము. ద్వితీయ వివాహానంతరము వారు పూర్తిగా ఆధ్యాత్మికములోనే వుండిరి. అందువలనను, ఇతర నష్టముల వలనను, విపరీతమైన ఖర్చుకు అలవాటుపడిరి. ఆ కారణమున ఆస్తి తరుగ నారమభిం చెను. వేరే వ్యాపకము లేక, వృత్తిలేక కేవలము యోగాభ్యాసమనకే వారు తన జీవితమును కొనసాగించిరి. 1908 వ సం॥లో వారు సగుణబ్రహ్మత్వాన్ని సంప్రదించి ఒక ఒప్పందమునకు వచ్చిరి. దాని ప్రకారము ఆ సగుణ బ్రహ్మమాష్టరు గారి ద్వితీయ కళత్ర ప్రథమ సంతానముగా వుద్భవించు సమయమున ఒక ఎక్స్పరమెంటును ప్రారంభించిరి. మాతృ గర్భమున వున్న పిండోత్పత్తికి సహాయకారిగా జన్మమునకు వచ్చుజీవి వుండవలయును. విధిశాసించినట్లు, గ్రహాదులు నిశ్చయించినట్లు పితృదేవతలు యేర్పాటు చేసిన శారీరక, మానసిక లక్షణములు, రూప బలాదులు, ఆయువు దీర్ఘత్వము యేర్పాటు చేయవలసిన జీవి ప్రజ్ఞను వారు విడిగా వుంచిరి. మదర్ యొక్క కుండలినికి ఆప్రియాశక్తి నిచ్చి, శిశువు పోషణ, వృద్ధిచేసి ప్రసవానంతరముకూడా ప్రత్యేక విజ్ఞానమును ఆ శిశువునకు యిచ్చి, ఆ శిశువు ద్వారా ఆ సగుణ బ్రహ్మయొక్క సగుణత్వమును, సృష్టి రహస్యములను డైరెక్టుగా తెలుసుకొనిరి.ఇచట జీవ ప్రజ్ఞను విడిగా వుమచుట ఒక ప్రయోగము. జీవ ప్రజ్ఞ ప్రమేయము లేకుండా శిశుదేహమును మాతృకుండలిని శక్తి చేత వృద్ధి పరచుట రెండవ ప్రయోగము. మాయావరణ లేని విజ్ఞానమును, సత్యమును శిశువుద్వారా మాట్లాడించుట మూడవ ప్రయోగము. ఈ గర్భధారణ సమయమున మదర్ యొక్క మెమొరాండమును రోజు కొక డిగ్రీ చొప్పున పనిచేయించి, సంవత్సరము పూర్తికాగానే ఆమెలో భౌతిక ప్రజ్ఞను వేరుచేసి, ఈథరిక్ను సపరేట్ చేసి, ఆమెయొక్క లోకాలోక గమనమునకు యేర్పాటు చేయుట నాల్గవ ప్రయోగము. వెంకమ్మగారిని ఎప్పుడూ సమాధిలోనే వుంచెడివారు. అది విశేషము కాదు. సమాధిలో నుండియు, దైనందిక కార్యక్రమములను అందరివలెనే ఆమె చేసుకొనుట విశేషము. ఇందువలన తెలుసుకొనదగిన విషయము ప్రజ్ఞ అనేది సమాధిలోవున్ననూ పోకుండా వుండవలయును. దీనినే "సంప్రజ్ఞాత నిర్వకల్పసమాధి" అంటారు. ఈ పేరును చాలామంది చెప్పుదురేగాని, దాని విషయానుభూతిలేదు. సమాధులు అనేక రకములు. సృష్టి బ్రహ్మ ఒక్కొక్క రాశిలో సమాధియందు కొన్ని వేల ఏంట్లు వుండి అంతర్గత సృష్టిని చేసియున్నారు. మాష్టరుగారు మెమొరాండం పూర్తి అయిన తర్వాత కూడా చందుయొక్క లింగ శరీరమును ఆస్ట్రల్ బాడీని, తనవద్దనే వుంచుకొనిరి. ఇది అయిదవ

ప్రయోగము ఆయుర్దాయము తీరిన వెంటనే చందు శరీరము మృత్యావస్థను పొందినపుడు, భౌతికమును యివ్వటనే వుంచి, భౌతిక ప్రజ్ఞ చెడకుండా తనే పైలోకములకు వెళ్ళి"ప్లెంటీ ప్రాణా" కొరకు సెర్చిని ప్రారంభించిరి. తను ఎట్లయితే చేసెనో, మదర్‌ను, సుందరం అను స్నేహితునికూడా అనంత ప్రాణ అన్వేషణ కొరకు పూర్ధ్వలోకములకు పంపియున్నారు. సుందరం గుమాస్తాగా పనిచేస్తూ కుటుంబమును పోషించుకొనెడి వారు. అట్టి వారి జీవ పజ్ఞ ఊర్ధ్వాభిముఖమై పోయిన అనేక యిబ్బందులు పొందవలసి వచ్చును. తన కార్య నిర్వహణలో ప్రజ్ఞ చూపక ఉద్యోగ భంగమునకు దారి తీయ వలసిన పరిస్థితులు యేర్పడును. అందువలన మాష్టరుగారు తన యోగ శక్తిచే సుందరములో ఒక కొత్త ప్రజ్ఞను, న్యూ స్టెబిలిటీని యేర్పరచి, ఈ ప్రయోగములో పాల్గొనేటట్లు చేసినారు. న్యూ స్టెబిలిటీ అనే నూతన భౌతిక ప్రజ్ఞ వున్న వానిని డిస్టర్బుచేయక క్రొత్త దానిని ఏర్పాటు చేసియున్నారు. అట్లే వెంకమ్మగారిలో కూడా ఫిజికల్, ఈథర్, ఆస్ట్రల్, అనే వాటిని వేరుపరచి, అనగా సపరేట్ చేసి యీ త్రివిధ ప్రజ్ఞలను లేక సూక్ష్మ శరీరములను తన ప్రయోగములో వాడు కున్నారు. మాష్టరుగారు ఆదిన చేరుటకు తనకు ఏర్పరచిన మార్గము వేరు. మాష్టరుగారి జీవ ప్రజ్ఞ యిరువది సంవత్సరము నుండి క్రమతః క్రిందికి దిగికుండలినిని నింపి వేసినది.అందువలన అదిలో ఏ వుద్దేశ్యముతో సృష్టిలోనికి వచ్చెనో ఆవుద్దేశ్యము లేక "వ్యూ" కుండలినిని నింపివేసినది. కుండలిని రిటార్డ్ వలన మెమొరాండము మొత్తము ఆ "వ్యూ" తో నిండిపోయినది. పరిపూర్ణత్వ మానవ సృష్టియే ఆ "వ్యూ". అది కుండలిని లెవెలుకు చేరగనే అచ్చటనుండియే కాస్మాస్ యొక్క ప్రథమ స్థితికి చేరినది. ఈ మార్గమునే కామెట్ మార్గము అందురు. పైలోకములలో కామెట్ మార్గమును మాంగీ రూట్ అందురు. చందు వచ్చుటకు ఈ రూటునే ఎన్నుకొనెను. అందువలన సృష్టి బ్రహ్మకుగాని, గ్రహములకు గానీ యీ రాకపోకలగురించి తెలియదు. గానీ యీ రాకపోకలగురించి తెలియదు. ఈరూటు డైరెక్ట్‌రూటు. ఈ స్థితులకు పోవుటకు మదర్, సుందరం ప్రయాణముచేసిన దారిని కాస్మిక్ రూట్ అందురు. దీని నిర్మాణము కొరకు పది సంవత్స రములు పట్టెను.

సగుణ బ్రహ్మమునుండి ఆది స్థితికి వెళ్ళిన రూట్ డైరెక్టురూటే. అందరకు అది సాధ్యము కాదు. భూమిపై కర్మానుభవము అంతా పూర్తి కాని వ్యక్తి అచటకు పోలేరు. పోయిననూ ట్రిక్ అనగా "మాయ" తనను దాటి పోనీయదు. అందువలననే యిక్కడ నుండి ఆదికి వెళ్ళుటకంటే, ఆదినుండి యిచ్చటకు వచ్చుట సుకరము. మాష్టరుగారి జన్మకు యిదియే కారణము. పైగా పైలోకములలో ప్రాణులకు క్రియాశక్తి వుండదు. క్రియాశక్తి భౌతికములోనే వున్నది. కాబట్టి కృషి ఎప్పుడూ యిచ్చటనే, యీ భూమిమీదనే జరుగవలెను. మానవునిలో వున్న మూల కపాలము హయ్యస్టు లిమిట్. అది దాటి ఏ కుండలిని శక్తి పనిచేయదు. ఆదినుండి వచ్చిన శక్తి మూలకపాలమును బోర్ చేసికొని కుండలినిని చేరి యీ సృష్టి విధానమునే మార్చగల్గును.. ఈ యోగములో రెండు ప్రక్రియలు గలవు. (i) హీలింగ్ (ii) మోల్డింగ్. సగుణముగా వున్న యీ పిండాండములో కుండలినియే పనిచేయగలదు. అట్లే విశ్వములో విశ్వకుండలిని పనిచేయును. కుండలిని శక్తి దేహమును బాగుచేసి పునర్నిర్మాణము చేసి, తగిన స్థితిలో వుంచును. అది అనగా, మాష్టరుగారు తానంతట తానే దిగివచ్చి మానవ శరీరములో ప్రవేసించి, "ఆల్‌బిట్" అనే కేంద్రమును సృష్టించి అచ్చటినుండి "న్యూమానిఫెస్టేషన్" ను పూర్తి చేయుచున్నారు. అనగా ఆల్‌బిట్ అనేది **M.T.A** లోని ఒక స్వతంత్రమైన ప్రదేశము. దీకి, యితర వాటికి సంబంధములేదు. అనగా కనెక్షన్ లేదు. ఈ సృష్టి విధానము పూర్తి అయిన పిదప మానవుని శరీరము దివ్యశరీరముగా మారుచున్నది. అపుడు "ఆల్‌బిట్" స్థానము రద్దుఅయి మాష్టరుగారు "హిడెన్స్" లోనే వుందురు. అపుడు "హెడెన్స్" యిదివరకటి లాగా గుప్తము కాదు. హెడెన్స్ వెనుకటివలె ఒక ప్రక్క నుండి పనిచేయక దాని సెంటరునుండియే పనిచేయును. అక్కడనుండి వర్టికల్ లెవెల్స్ ఏర్పడును. దేహములో షట్చక్రములు వున్నవని వాటికి కేంద్రములు వున్నవని యిదివరకే చెప్పియున్నాము. ఈ నూతన యోగ మార్గములో యివి అన్నియు ఒకే షట్చక్రములో పనిచేయును. ఇతర యోగములకు, యీ యోగమునకు గల ముఖ్యమైన తేడా యిదియే ఈయోగములో కుండలినిని చైతన్యము చేయుటకు నానా అవస్థలు పడవలసిన అవసరములేదు. ఆదియొక్క సంకల్ప మాత్రముననే కుండలిని చైతన్య వంతమగును. ఆదిబ్రహ్మత్వ ఆజ్ఞను కుండలిని అనుసరించుట దాని విధి. అట్లు కానిచో ఆది బ్రహ్మత్మము నామమాత్రమే. పైన చెప్పిన భావములు "ఓలిడియర్ త్రి" (Olidaire-III) అనే కోర్స్‌లో వున్నవి.

6 గంటలకు చేసే జనరల్ ప్రేయర్‌లో ప్రాక్టీసు చేయుచున్నాము. ఈ ఒలిపియర్స్ అంటే ఏమిటి ? ఆదినుండి యిప్పటివరకు అనగా మానవ నిర్మాణము వరకు జరిగిన విధానమునే ఒలిడియర్. ఒకసారిగా మానవుడు నిర్మింప బడలేదు. ప్రథమ ఒలిడియర్‌లో నరములు, బొమికలు, డైనమోలు, మోటార్సు నిర్మింపబడినవి. అప్పటి రూపము వాయురూపమే. రెండవ ఒలిడియర్‌లో ఒక సగుణము యేర్పడి, బ్రద్దలై అనేక బ్రహ్మాండములై, నక్షత్ర, గ్రహ, భూమార్గములు ఏర్పడినవి. మూడవ ఒలిడియర్‌లో ఆదినుండి బయలుదేసిన శకి ఎట్లా ప్రవేశించినదో క్రిందికి వచ్చి భూమికి ఎట్లా చేరుచున్నదో ఏఏ యిబ్బందుల వలన పరిపూర్ణ ప్రభావము బూమికందలేదో, ఎట్లా టైం ఏర్పడినదో, ఎట్లా శక్తి సంకల్పము వలన సృష్టి జరిగినదో, ఎట్లా ఈథర్ పనిచేసినదో, ఎట్లా ఈక్వేటర్ ఫారం అయినదో, ఎట్లా పిట్యూటరీ ఏర్పడినదో, ఆ పిట్యూటరీ ఎట్లా సంకల్పించినదో, అది గుప్తముగా ఎట్లున్నదో, దానినుండి డైరెక్ట్‌గా కాక ప్రక్కనుండి యీ ప్రాణప్రవాహము వచ్చినదో, ప్యూర్ మెమొరి, ట్రిక్‌మెమొరీగా యెట్లా మారినదో చెప్పబడినది.

ఈ మానవుని, భూమిని, పూర్ణస్థితికి తేవలనంటే, మూలమునుండి మార్పురావలెను. కాబట్టి ఈ ఒలిడియర్స్, ప్రిన్సిపుల్స్ కొత్త, కొత్త విధానములో చేయబడవలెను. ఇప్పటివరకు వున్న ఒలిడియర్స్ తేసివేసి కొత్త మోడల్స్ ప్రవేశ పెట్టినారు. ఇప్పుడు వర్కవుట్ అవవలసినది 10వ స్టేజి. ఇది ఎట్లా వుండవలెనో, 9వ ఒలిడియర్స్‌లోనే వున్నది. ఫిక్స్‌డ్ ఫిజికల్ ఫామ్ అనియు, న్యూ ఎవల్యూషన్ అనియూ చెప్పబడివున్నది. దీనినే మాష్టరుగారు ఆక్సిడియర్ అన్నారు. ఈసృష్టి అంతయూ ద్వంద్వ ప్రాతిపదిక మీదవున్నది. ముందు వెనుక, రాత్రి పగలు, క్రిందా పైనా, నిద్ర ప్రజ్ఞ మొదలయిన ద్వంద్వ పద్ధతిగాక ఒకే విధముగా, ఒకే భావముగ వుండిన మనకు సర్వము గోచరమగును. మనకు ఎదురుగా వున్నది తప్ప వెనకది కనబడుట లేదు. తెలిసినది ఎంతో తెలియనిదికూడా అంతే. సర్వజ్ఞత్వమునకు, బ్రహ్మత్వమునకు యీ ద్వంద్వ స్థితి చిహ్నము కాదు. ఒకటి ఒకటిగనే వుండవలయును. మార్పులేకుండా వుండవలెను.యిప్పుడున్న త్రీ డైమెన్షనల్ సృష్టిలోనే యీ లోపమున్నది. మనము ఫోర్తు డైమెన్షన్‌లో సృష్టిలోనికి ఎదగవలెను. ఆల్ డైమెన్షనల్ స్టాండింగ్ ఏర్పడితేగానీ మనము అబ్సల్యూట్ కాజాలము. ఈ యోగములో ఒక అనుసరణీయమైన పద్ధతిని మాష్టరుగారు మనకు అందుబాటులో వుంచినారు. అదియే ఒలిడియర్స్ కోర్స్. దీనివల్ల ఫండమెంటల్‌గా చాలామార్పులు వచ్చును. ఈ మార్పులను మనము భౌతికముగా, ప్రత్యక్షముగా అనుభవించవలసినది. ఇది నిజముగా గొప్ప అవకాశము ఈ యోగమునకు యిది పరీక్ష. ఇది భూమిలోను, మానవునిలోను, భౌతికమైన మార్పులు సూచించును. దీనిలో మానసికమైన ఆలోచనా పరంపరలకు తావులేదు. ఈ యోగము సత్య ప్రతిష్ఠితమైతే పై విషయములు జరిగితీరును.

10 స్పెసిఫిక్ విషయములు :

1918 సంవత్సరములో మాష్టరుగారు స్పెసిఫిక్ సంగతి చెప్పియున్నారు. దీనిని తెలిసి కొనుటకు ముందు యీథర్ అనే దానిని తెలుసుకొనవలయును. ఈథర్ విశ్వమంతా నిండియున్నదని భౌతికశాస్త్రజ్ఞులు చెప్పియున్నారు. కాని యిప్పుడు వప్పుకొనుటలేదు. కొందరు ఈథర్ అనేది 6 రకములు. 1) ఛిల్ (Chill) చల్లని ఈథర్ 2) ఎయిర్ (Air) వాయురూపము 3)హీట్ ఈథర్ అనగా వెచ్చనిది. 4) హీట్ ఆన్డ్‌లైట్ అనగా కాంతి, వేడి గల మిశ్రమముగల ఈథర్ 5) బ్రయిట్ ఈథర్ అంటే తేజస్సు గల ఈథర్ 6) డార్క్ ఈథర్ అనగా చీకటివలె నల్లని ఈథర్.

ఈ స్పెసిఫిక్‌కు మూడు లక్షణములు కలవు :

1) రూపము 2) గుణము 3) బరువు. ఈథర్ అంటే సత్యము యొక్క చలనము. ఈథర్‌లో చలనము కలిగిన ఆది, అనంతముగా వుండును. ఆది అనేది ఒకటే వున్నది అనుకుంటే అందులో సత్యము అనే స్థానము చలనమగును. ఈ చలనమునమక ఈథర్ ఒక కవరు. అనగా ఒక పొర అగుచున్నది. ఈ చలనములో సత్యము అంత ర్గతము చలనము అనే దానిని రేఖగా తీసుకుంటే పైన "లేవర్ రింగ్" అనేది వున్నది. అడుగున వున్న దాని పేరు "బిగిన్" ఈ బిగినింగ్ అనే దానిక్రింద ఈథర్ వున్నది. ఈ "లేవర్ రింగ్" చుట్టూ చలన సహితమైన ఈథర్ వున్నది. ఈ "లేవర్ రింగ్" మధ్య "లాస్ట్ ఫారెస్ట్" వున్నది. అనగా ఆనంద స్థితిలోని బ్రహ్మ లేక బ్రహ్మానందం. ఈ బ్రహ్మానందం చుట్టూ వున్న ఈథర్‌ను బయటకు పంప బడటము జరిగినది. అప్పుడు రింగు నిలబడినది. ఈ యీథర్‌ను ఆ రింగు

లేక ఆవరణ బయటికి నెట్టివేయుటకు 12 రకముల క్రియావిధానములు జరిగినవి. దీనిని అర్ధము చేసుకొనుట చాలా కష్టము. ఇది సృష్టిలోని ప్రధమస్థితులలో జరిగినది. కనుక అర్ధము అగుట కష్టము. స్పెసిఫిక్ అనగా జాగా లేక "Space fix" స్థలము లేక ఆకాశము అనేదాని నిర్మాణము. అసలు అంతటా నిండియున్న బ్రహ్మత్వములో ఒక ఖాళీ జాగా ఏర్పడినది. ప్రధమస్థితియందు వున్నదానిని సత్యము లేక సత్యబ్రహ్మము అనుకుంటే హీట్ వలన దానిలో ఒక చలనము ఏర్పడిన ఆ చలనము యొక్క మొదటి స్థితి ట్రూత్ అయితే చివరిస్థితి "బిగిన్" అగును. మొదటిది ప్రధమము యొక్క ప్రధమము రెండవది ప్రధమము. కోల్డ్‌గా వున్నది అతి కూల్డ్ అయి ఒక రాపిడి ఏర్పడిన ఆ కూల్డ్ ఆ రాపిడి వలన ఏర్పడిన వేడిమికి ద్రవించి, ఆ ద్రవించినది వాయురూపమై వేగముతో బయటకు వచ్చి ఒక్క చిన్న స్పేస్ ఏర్పడు చున్నది. అనగా ఘనీభవ స్థితినుండి ఒక అణువు లేక ఒక పరమాణువు బయటపడి సూక్ష్మముగా వున్న ఒక మైక్రో స్థితినుండి విశాల విశ్వస్థితికి వుబుకుచున్నది. ఒక పరమాణువు యొక్క అతి చిన్న రూపమునుండి పెద్ద రూపమునకు వచ్చుటలో ఒక ఆకాశము ఏర్పడుచున్నది. ఒక అనంత విశాలము ఏర్పడుచున్నది. అంతకుముందు ఆ అణువు మధ్య వున్న పదార్ధమును బయటకు నెట్టివేయబడుచున్నది. ఆ నెట్టివేయబడిన ఆవరణ బయటనే వుండును. కాని లోపలకు పోదు. అందువలన లోపల భాగములో ఖాళీలేక శూన్యము వుండును. లోపల వున్న దేదైననూ బయటకు నెట్టివేయ బడుచున్నది. అప్పుడు లోపల వున్నది శూన్యము. ఈ శూన్యము కాధా బయటకు నెట్టివేయబడుచున్నది. దీనినే మాష్టరు గారు i) " ఎయిర్ క్యారీ అవుట్" ii) "వేక్యూమ్ ఎయిర్ క్యారీ అవుట్" అని అన్నారు. మొదటి స్పెసిఫిక్ ప్యూర్ స్పెసిఫిక్; ఎందుకంటే యిది ప్యూర్ లెవెలులో ఏర్పడినది కనుక. ఈ ప్యూర్ స్పెసిఫిక్ అనేదానిలో ఎయిర్‌గాని, వాక్యూమ్ గాని ఈథర్‌గానీ లేదు. ఇది ఆకాశ స్థితి. ఇట్లే 12 స్థితులను యీ క్రింద యివ్వబడిన బొమ్మలద్వారా గ్రహించవచ్చును.

ఉదాహరణ – టెంకె – మామిడి పండు

మామిడిపండులోని టెంకె – చర్మము –మధ్యవున్న గుజ్జు–వున్న యీ మూడింటిని శంక, ట్యూబ్, లేడిస్ అని అన్నారు. దీనిని కుండలినితో పోల్చిరి. నోట్సులో యిది కుండలిని (key) " కీ " అని అన్నారు. ఈటెంకెను తీసుకుంటే దీనిలో 1) టెంకె 2) జీడి 3) జీడి పైనున్న పొర అను మూడు పదార్ధములు కలవు. టెంకె ఎండినచో జీడికి టెంకెకు మధ్య ఒక ఖాళీ ఏర్పడును. ఎండిన టెంకెను భూమిలో పెట్టి నీరు పోసినచో జీడి వుబికి చెట్టుగా మొలకెత్తును. జీడి మొలకెత్తి నప్పుడు ఖాళీలేక శూన్యము లేక పోవును. మొలకెత్తిన తర్వాత జీడి బ్రద్దలై పోవును. ఆ బ్రద్దలగుటకు ముందు పొర కూడా లేకుండా పోవును. పొరపోవుటకు ముందు టెంకె బ్రద్దలై"టెంకె" అను రూపమే లేకుండా పోవును. అనగా ఆది బ్రహ్మత్వము రెండుగా మారినప్పుడు అది జీడిగావుంటే పొర మః ప్రకృతిగాను, ఖాళీ నిర్గుణముగాను అగును. అది సగుణ స్వరూపము దాల్చిన ఆ రూపము, ఆ ఖాళీ ఆ టెంకెయు పోయి మొక్కగా మొల్చును. మొక్క చెట్టు అయి అనేక ఫలములను తిరిగి యిచ్చుచున్నది. ఈ అనేక ఫలములే అనేక బ్రహ్మాండములు. ఇది సృష్టి విధఅనము రెలిసికొనుటకు వుపయోగపడే చక్కని వుదాహరణ. ఇది కుండలిని ఏర్పడుటకు ముందు జరిగిన క్రియావిధానములు.

ఫిగర్ 11 (పేజీ 50)

స్పెసిఫిక్ – స్పెసిఫిక్ – స్పెసిఫిక్ ఇవి మూడు ఒక సరళరేఖలో ఒకదాని క్రింద ఒకటి ఏర్పడినది. ఈ మూడు ప్యూర్ లెవెల్‌లో జరిగినవి. నాల్గవ స్పెసిఫిక్ నుండి చలనము అనగా మోషన్ మారినది. అడ్డముగా అనగా హోరిజాంటల్ గాఈఅవకాశము లేక స్పెసిఫిక్స్ ఏర్పడినవి. నాల్గవదానిని ట్రిక్‌మోషను, లేషన్ లేక లావెర్ అని అన వచ్చును. అచటనుండి వచ్చిన వన్నియు ట్రిక్ మోషన్‌వలన ఏర్పడినవే. ఇవి ప్యూర్ లెవెల్స్‌లోనివి కావు. మాష్టరుగారి నోట్సులో ఈ స్పెసిఫిక్ సంగతి వివరముగా చెప్పబడినది. అందువలన వాటిని గురించి ఎక్కువ చర్చించ నవసరము లేదు. మనము తెలిసికొనవలసినది యీ స్పెసిఫిక్ లెవెల్స్‌కు పైన ఎక్స్పరిమెంటల్ స్పిరిట్ లెవెల్ వున్నదన్న సంగతి. స్పిరిట్ అనగా ఒకటే అనుకోరాదు. అనేకముగా కూడా తీసుకొనవచ్చును. ఇది ఆత్మ అనుదాని పూర్వ రూపము. మాష్టరుగారు 14 రకముల స్పిరిట్స్ సంగతి చెప్పియున్నారు. చివరి స్పిరిట్‌కు 13 పూర్వదశలు వున్నవి. ఇట్లానే

ప్లానెటరీ ప్రిన్సిపుల్స్‌కూడా 13 అయివున్నవి. రాశిమండలములో నిజముగా 13 రాశులున్నవి. 13 వ రాశి మీనరాశికి పైన వున్నది. సృష్టిలోనికి వచ్చిన, రాబోవు మానవదేహ నమూనాలు యిచ్చట కలవు. ఈలెవెలుకు ప్యూర్‌మెమొరిటచ్ కూడా కలదు. అట్లే నిర్గుణము అనేదానిలోకూడా 13 దశలు కలవు. మనము లెక్కించు గ్రహములలో యీ 13 కలవు సూర్య, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని, రాహువు, కేతువు, వరుణ, ఇంద్ర, యమ, భూమి, మొత్తము కలసి 13 అయినవి. లెక్కలలో మనము భూమిని మరచుచున్నాము. ప్లానిటరీ ప్రిన్సిపుల్స్:లో చెప్పబడిన కుండలిని ఫీటర్ అనేదే భూతత్వము. కాబట్టి సరియైన ఖగోళనిర్మాణములో 400 డిగ్రీలు వుండవలెను. ప్రస్తుతము 360° డిగ్రీలనే లెక్కించు చున్నాము. కేంద్రమునుండి లెక్కించుటవలన 360° అయివున్నవి. పరిధినుంచి లెక్కించినచో యీ డిగ్రీలు కొన్నిటిలో పెరుగును. కొన్నిటిలో తగ్గును.

ఉదా :– మానవుని తీసికొనినచో మానవాకార పరిధి పూర్ణ వృత్తముకాదని తెలుస్తున్నది. డిగ్రీల కొలతలో మానవాకారమునకు 299° డిగ్రీలు మాత్రమే వున్నవి. అట్లే అండాకారముగావున్న ప్రతివస్తువుకు వృత్తాకారముగా వున్నదానికన్నా ఎక్కువ డిగ్రీలు వుండును. ఈథర్ అనేది దాని వ్యాప్తిని బట్టి వుంటుంది. కాబట్టి ఈ నూతన విధానములో భూమిగాని, గ్రహములుగాని, మనుష్యులుగాని, ఎక్కువ స్థలమును ఆక్యుపై చేయవలెను. డెవలెప్‌మెంటుకు ఇది అవసరము. పరిరిధి పెరిగినచో అది అభివృద్ధి లక్షణము. తగ్గినచో అది లయ లక్షణము. ప్రస్తుత గణిత విధానము మనకు పూర్ణ విజ్ఞానము యివ్వనందున యిదంతా చెప్పవలసి వచ్చినది. మనము వృత్తము అని అనుకొనునది కాగితముపై గీచిన బొమ్మయేగాని వాస్తవముగా భౌతికముగా వుండుటకు వీలులేదు. ఒక పాయింటునుంటి మరియొక పాయింటును గీయుచూ, పరిధి యేర్పడి చివరి పాయింటు దగ్గరకు వచ్చినప్పుడు అది మొదటి పాయింటును కలవదు. మొదటి పాయింటు స్థానమునకు చివరి పాయింటు స్థానము బహు దూరము. కోలము, దూరము ఆనేవి ఆ రెండు పాయింట్ల మధ్యవున్న స్థితిని మార్చినవి. అది స్పైరల్‌గా తిరుగునేగాని వృత్తముగా వుండదు. సృష్టిలో ఒక పాయింటు అనేదానిని మనము తిరిగి చేరలేము. బహుదూరము, బహుకాలము, బహువేగముగా వుండుటవలన తిరిగి యధా స్థానమునకు చేరుటకు వీలులేదు. అట్లే ఆదిస్థితినుండి వచ్చిన ప్రాణిగాని, జీవిగాని, శక్తిగాని, అణువుగాని ఏదైననూ బయలుదేరిన స్థానము చేరుటకు వీలులేదు. మార్గము కూడా లేదు.

ఈ ప్రిన్సిపుల్ సత్యము ఆది భౌతికములోను, ఆధ్యాత్మికములో కూడా సత్యమే

సత్యము అంటే యదార్ధము. మార్పు లేనిది. ఈ మార్పులేని దానినుండి యీ మార్పు ఎట్లా వచ్చినది ? మార్పు వస్తున్న మాట సత్యం. అసలు బ్రహ్మము సత్యము. బృహదారణ్యకోపనిషత్తులో యీ విషయమును యాజ్ఞవల్క్య మహర్షి చర్చించి యున్నారు. "సత్యబ్రహ్మం" అనే దాని సంగతి చెప్పుచు, సత్య ం అనే దానిని వివరించారు.

స–త–య అనే మూడక్షరాల కూటమి సత్య. "స" కారము, "య"కారము రెండున్నూ సత్యమైనవే మధ్యలో నున్న "త" కారము మాయాబీజము. అందువలన సత్యములో కూడా మార్పు వచ్చుటకు వీలున్నది. స్థిరమునుండి అస్థిరము ఎట్లా ఏర్పడినదో దీనిని బట్టి గ్రహించవచ్చును. ఆత్మ విషయములో యిదివరకే చర్చించితిమి. ఇదే పద్ధతిలో ప్రణవమును కూడా పరిశీలించుదము.

అకార, ఉకార, మకారములు కలసి ఓం అయినది. ఉ అనునది మాయా బీజము. అనగా శక్తి బీజము. "అ" అనేది ఆది అయితే, ఉ, మా అనేది శక్తి. మకారముతో కూడుకున్న ఈ "ఉ"కారము వలన సృష్టి జరుగుచున్నది. ప్రస్తుత విరాట్ స్వరూపమునకు ప్రణవము మూలము. ఈ విరాట్ అయిదవది. ప్రణవమనేది నాదము. ప్రస్తుత సృష్టినాదము మూలముగా గలది. నాల్గవ విరాట్‌కు తేజస్సు మూలము. అనగా అగ్ని మూలము మనము తెలిసికొన వలసినది ప్రణవముగాని, అగ్నిగాని, జలముగాని, వాయువుగాని, ఆకాశముగాని, సృష్టిచిహ్నములే కాని సృష్టి మూలములు కావు. వాయువు వలన శబ్దము మూలమై యీ విరాట్ సృష్టి చేయుచున్నందున, ఈ విరాట్‌లో మార్పులు నాదము వలననే జరుగును. ఏఏ నాదముల వలన ఏఏ మార్పులు వచ్చునో మాష్టరుగారు గ్రహించి ఆ నాదములు ధ్వనించు కోర్సులను యిచ్చియున్నారు. వారు చెప్పినట్లు చేసినచో శక్తి ప్రవాహములలో మార్పులు కలిగి సృష్టి విధానములో కూడా మార్పులు వచ్చును.

## దివ్యదృష్టులు :

సాధారణముగా కనులతో చూచునది, భౌతికదృష్టి. ఇదికాక యోగులు అనేక దృష్టులను కలిగి యున్నారు. మాష్టరుగారికి ఆ దృష్టులన్ని సిద్ధించినవి. వారు కొన్ని కోర్సులను యిచ్చియున్నారు. ఆ కోర్సులు చేసిన వారి శిష్యులకు ఆ దృష్టులు యివ్వబడినవి. అయితే అందరకు అన్ని దృష్టులు ఏర్పడినట్లు ఎక్కడా చెప్పబడలేదు.

## ఆ దృష్టుల వివరము :

i) వర్సితయా సైటు ii) ఇగోస్టోన్ సైటు
iii) లోయినా సైటు iv) విజస్ట్రాసైటు
v) హెలివార్జ్ సైటు vi) హింటింగ్‌బోర్ సైటు
vii) మెమొరియా సైటు viii) ఆస్ట్రల్ సైటు
ix) హైసైటు

మొదటి ఆరు విధముల దృష్టులు పదార్థములను, వాటిలోని భాగములను, వాని నిర్మాణములను, మృగ వర్గమును, వృక్ష వర్గమును మొదలైన వాటిని చూచుటకు ఉపయోగపడును. మెమొరీ అనగా మైండ్‌తో చూచిన దానిని మెమొరియా సైటు అందురు. అట్లానే లింగ శరీరమును చూచుట, లింగ శరీరముతో చూచుట అనేది ఆస్ట్రల్ సైటు. హైసైటువల్లఎంత హైలెవెలులోని విషయములనైనా చూడగలుగుదురు. ఈసైటు ఎడ్జస్టుమెంట్లు 24-4-1917 సంవత్సరములో యిచ్చియున్నారు. పై లోకములోని విశేషములు, క్రింది లోకములోని విశేషములు ఇ యితరుల మనస్తత్వము తెలిసికొనుట, వారి మనసులు పనిచేయు విధానము కనుగొనుట. లింగశరీరముతో పైనుండి చూచుట, లింగశరీరములో నున్న లెవెలులు కనుగొనుట, మొదలైనవానిని, యితర దృష్టులద్వారా తెలిసికొన వీలుకలుగును. మొదటి ఆరు భౌతిక దృష్టులే మిగిలినవి దివ్యదృష్టులు.

## 12. భ్రిక్తరహిత తారక రాజ యోగవివరణ :

ఈ యోగమును మాష్టరుగారు భ్రిక్తరహిత తారకరాజయోగము అన్నారు. దీనినే సత్యయోగమని, నూతన యోగమని కూడా అన్నారు. ప్రాణాయామము వలన పతంజలి సూచించిన యితర మార్గముల వలన కుండలినిని మేల్కొలిపి, ఊర్ధ్వముగా పయనింపజేసి షట్చక్రముల కొరకు కుండలిని శక్తి తీసికొని వెళ్ళి, తిరిగి దాని యధాస్థానములో వుంచుట రాజయోగ ధ్యేయము. మాష్టరుగారు పైచెప్పిన దాని ప్రకారము 1) విత్రయోగ 2) భృగుణయోగ 3) వల్య యోగ 4) అగ్ని యోగ 5) ఆజ్ఞ్నయోగ 6) బ్రిందిత యోగ అను ఆరు యోగములను పూర్తి చేసిన వారు యోగులు. 1) హితుయోగ 2) బ్రహ్మ యోగ 3) లింభియోగ 4) శుకృత యోగ 5) లైత్ర యోగ 6) పంచ యోగ అనే ఆరు యోగములు పూర్తి చేసిన వారు తారక రాజయోగులు. తారక రాజయోగులు మాత్రమే ఈ భ్రిక్త రహిత తారక రాజ యోగ సాధనకు అర్హులు. ఈ యోగములో చేరిన వారందరు పై చెపిన్ర అన్ని యోగములు చేసినట్లు చెప్పబడలేదు. అట్టి వారిచే ఈ యోగములను వేగముగా చేయించి వాటి డెవలెప్‌మెంటును యిచ్చి ఈ యోగమునకు అర్హులుగా చేసి యున్నారు. కొందరకు వారి సంకల్ప మాత్రముననే ఆ యోగానుభాములను యిచ్చి ఈ నూతన యోగార్థులుగా చేసి యున్నారు. కాని, పద్ధతి యేమంటే, ఆ పన్నెండు యోగములు పూర్తి చేసిన తర్వాతనే ఈ యోగమును ఉపదేశింపవలయును. అనగా భ్రిక్త రహిత తారక రాజయోగములో చేరువారు పైన చెప్పబడిన యోగానుభవములను పొంది వుండవలెను. ఇది యోగ సాంప్రదాయము.

## 13. బ్రిక్త రహిత తారక రాజ యోగమునకు జ్యోతిష్యమునకు గల సంబంధము :

మాష్టరుగారికి వేద వేదాంగములు, వాటి రహస్యములు, షడ్దర్శనములు, ఉపనిషత్తులు, భగవద్గీత అను గీతాదులు, ఇతిహాసములు, ప్రబంధములు, సంగీత, సాహిత్యమయ మొదలగు వాని అన్నిటితోను పరిచయమున్నది. వీటన్నిటికంటె జ్యోతిష్యములో పూర్ణజ్ఞానమున్నది. ఈ యోగ విధానము జ్యోతిష్యము తెలియనివాని కర్ధము కాదు. రాశి కారకత్వములు, గ్రహకారకత్వములు తెలియనిదే సృష్టిలోపము లెట్లు తెలియును. లగ్న స్వభావము తెలియనిదే యేవ్యక్తి సంగతి మాత్ర మెట్లు తెలియును. కాలపురుషుని విషయము తెలిసికొనక అంతా తెలుసుకొన్నాము అని అనుకొనుట అవివేకము. సృష్టి విధానము తెలిసికొన వలయునన్న జ్యోతిష భాగము తెలిసి వుండవలెను. యీ ద్వంద్వ స్థితులకు గ్రహకారకత్వాదులు ఎట్లు కారణమగుచున్నవో తెలిసికొనవలయును. రాశి, గ్రహ, నక్ష త్రాదులతో యేర్పాటు చేయబడిన యీఛీఫ్ లైఫ్ ప్రోగ్రాం లేక టైం టేబుల్‌ను మాష్టరుగారు ఛీఫ్ లైఫ్ అన్నారు. యీ ఛీఫ్ లైఫ్ అనేది జన్మ పరంపరల అంత్యము వరకు వుంటుంది. తర్వాతగాని మానవునకు బ్రహ్మానంద ప్రాప్తి కలుగదు. అదే మెర్రీ లైఫ్ , యీ యోగధ్యేయములో మెర్రి లైఫ్ ఒకటి కనుక ఎవరు ఎన్ని జన్మలు పొందిరో, ఇక ఎన్ని జన్మలు ఎత్తవలెనో, ఏ అనుభవములను పొందిరో యే అనుభవములను పొందవలెనో తెలిసి కొనిన గాని ఫర్దర్ డెవలెప్‌మెంటు యిచ్చుటకు సాధ్యము కాదు. మాష్టరుగారికి ఇది గ్రహించు విజ్ఞానము వున్నది. అందువలన కొన్ని సూచనలను యిచ్చి యున్నారు. మేషాది రాశులకు ఒక్కొక్కదానికి 300 చొ॥ న మీన్యాంతము వరకు లెక్కగట్టిన 3600 ల జన్మలు వచ్చును. లగ్నమునుండి మీన్యాంతము వరకు లెక్కగట్టిన యింకా ఎన్ని జన్మలు ఎత్తవలయునో తెలియును. సుకృత యాక్టివిటీ ద్వారా జన్మించినవారికి లగ్నమునుండి కాక, దాని సప్తమస్థానము నుండి లెక్కించవలయును. వీరికి ప్రాణము ఆపోజిట్ రాశికళ ద్వారా వచ్చును. ఇవికాక ఏడు బోరింగు ప్రిన్సిపుల్స్ కలవు. అనగా రవి, ఛంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని గ్రహముల విధానము, మిగిలిన గ్రహములు వాటి ప్రభావము చూపునే కాని, పిండోత్పత్తి ప్రకరణమునకు సంబంధించినవికావు. ఇట్లే 27 నక్షత్రములు కూడా ఈ పిండోత్పత్తి క్రమములో ప్రమేయము కలిగి వున్నవి. ఈ రాశి మండలార్గత గ్రంధులనుండి లేక కళలనుండి లేక క్విల్స్ నుండి వచ్చుచున్న శక్తివంతములైన కిరణములవలన అభివృద్ధి పొందుచున్నవే కాని అన్యధా కాదు. విశ్వమునకు అనగా ఖగోళమునకు వృశ్చికరాశి కుండలిని మానవునకు వెన్నెముక క్రింద మూలాధార చక్రములో వున్న శక్తి స్థానమే కుండలిని. స్త్రీ శరీరములోని కుండలినికి, పురుషశరీరములోని కుండలినికి భేదము కలదు. స్త్రీ శరీరములో కుండలిని నిలువుగా వుండును. పురుష శరీరములోని కుండలిని నిలువుగా వచ్చి అడ్డముగా వుండును. అనగా ఒక కోణమును యేర్పరచుకొనుచున్నది. దానిని లంబ కోణముగా తీసుకొనవచ్చును. పుషాంగ నిర్మాణము వలన ఆ విధముగా జరుగుచున్నది. సృష్టి కార్యమునకు కాలసిన బీజోత్పత్తి ప్రసరణలు ఈ కుండలినివల్ల జరుగును. "స్త్రీ" లో అట్లు కాదు. దీనిని బట్టి క్షేత్ర , క్షేత్రజ్ఞత్వమును తెలుసుకొన వచ్చును. స్త్రీ శరీరము ప్రకృతిలాంటిది. అందు నిర్మాణక్రియ జరుగును. నిర్మాణమునకు హేతువైన శుక్ల బిందువు పురుషుని దగ్గర నుండియే రావలయును. ఇక్కడ జరిగిన విధానమే ఆదిలో కూడా జరిగినది.

సృష్టి విధానమంతయు ఒకే తీరులోనే జరిగెను. ద్వాదశ రాశులలో ద్వాదశ రీతుల సృష్టి విధానములు నడుచు చున్నవి. ద్వాదశ రాశులు మానవ శరీరనిర్మాణములో ద్వాదశ అంగములను నిర్మించును. మేషాది నుండి మీనాంత్యము వరకు కాలపురుష స్వరూపము . అనగా మూలకపాలము నుండి పాదమువరకు యిది వివిధ శరీర భాగములను సృష్టించును. శరీరమును 7 భాగములుగా చేసినచో ఒక్కొక్క భాగమునకు ఒక్కొక్క గ్రహము కారకత్వమని గ్రహించ వలయును. సప్తకోశములకు సప్త గ్రహములు కలవు. ప్రతిగ్రహమునకు ఆధిపత్యముకూడా నిర్ణయింపబడినది. రవికి సింహము, చంద్రునికి కర్కాటకము, బుధునకు మిధున-కన్యలు, శుక్రునకు తుల-వృషభములు, కుజునకు వృశ్చిక-మేషములు, గురువుకు ధనుర్మీనములు, శనికి మకర-కంభములు స్వంతరాశులు. మేషము శిరస్సు, వృషభము ముఖము, యిదేవిధముగా మీన పర్యంతము కారకత్వములు కలవు. ప్రతి అవయవమునకు ఒక రాశి అధిపతి, ఒక గ్రహము అధిపతి. అట్లే కారకత్వములు కూడా కలవు. మేషాది కాలపురుషుని అవయవములను ఏ వరుసలో తెలుసుకున్నామో అదే విధముగా లగ్నాదిగా లెక్కించుకొనవలయును. సాధారణముగా జ్యోతిష్యము

తెలిసిన వారి కందరకు ఈ విషయములు తెలుసును. పదవ స్థానమైన కర్మ స్థానము, పదకొండవ స్థానము ఈ రెండు ఏస్ట్రల్ , మెంటల్ స్థానములకు, అవి చేయు పనులకు సంబంధించినవి. సాటధారణముగా మానవుని మరణానంతరము యీ 11, 12 లు వర్కు , లేక చర్యలు చూపబడును. 12వ యిల్లు మోక్షస్థానము కూడా అయివున్నది. ఇది పూర్వ జన్మను కూడా సూచించును. రెండవ యిల్లు రాబోవు జన్మను తెలుపును. గ్రహము ఒక రాశినుండి మరియొక రాశికి మారునపుడు ముందువున్న రాశిలోని అనుభవములుకూడా రెండవ రాశిలోనికి తీసుకొనవచ్చును. రాశి గ్రహ చలనములో యీ విశేషము కలదు. లగ్నము లేక రాఖీశ చక్రము , సాయన పద్ధతిజ్ఞ కరెక్టా , నిరయన పద్ధతి కరెక్టా ?

మానవుడు ఒకే గ్రంధిలో పుట్టుచున్నాడు. అది సాయనమో, నిరయనమో తెలుసుకొనవలసినదియే, కానీ రెండూ కరెక్ట్ కాదు. అనంతప్రాణమును మాష్టరుగారు తీసికొని తన లగ్న గ్రంధుల కిచ్చినప్పుడు అది కన్యలోని నిరయన లగ్నమే కాని తులలోని సాయన లగ్నము కాదు. కనుక మనము సాంప్రదాయ పద్ధతి అయిన నిరయన పద్ధతిలోనే జాతకము చూచుకొనుట మంచిది.

## 14. లగ్నముయొక్క ప్రాముఖ్యత :

మాస్టరుగారు చెపిన్ర ఒక విషయమును తెకుసుకొనుట మంచిది. లగ్నమునకే పూర్ణ విజ్ఞానము లేక పూర్ణ ప్రజ్ఞ యివ్వవలయును , లగ్నము శుద్ధి చేయబడిన లేక అభివృద్ధి చేయబడిన జీవి అన్ని విధముల అనుభవ ములను పొందుచున్నాడు. లగ్నము కుండలిని లాంటిది. దానితో దేహ నిర్మాణ క్రియా విశేషాదులన్నియూ యిమిడి యున్నవి. లగ్నమును బట్టి జీవియొక్క చరిత్ర మొత్తము తెలిసికొనవచ్చును. అందుకై మాష్టరుగారు లగ్న అడ్జస్ట్‌మెంటు కోర్సులను యిచ్చినారు. బుద్ధుడు ఒకే జన్మలో వంద నుండి రెండు వందల భవిష్యత్ జన్మల అనుభవములను పొంది నిర్వాణ స్థితిని పొందెను. అట్లే జీసస్ క్రీస్తు మూడు వందల జన్మల అనుభవములను యోగ విధానములో పూర్తిచేసి ఉత్తమోత్తమ స్థితిని పొందెను. ఇస్లాం మత స్థాపకుడైన మహమ్మద్ దేహములోని అంగములన్నింటిని స్వతంత్ర దేహములుగా పనిచేయించ గలిగెను. దీనినే ఖండ యోగ మందురు.

ఈ భ్రిక్తరహిత తారక రాజయోగ ప్రత్యేకత యేమిటంటే గ్రహ కారకత్వముల, రాశి గ్రంధుల, రాశి చక్ర పరిధుల, నూతన గ్రహ కారకత్వముల , లింగ నిర్మాణ, బుద్ధిస్థాన , కర్మ స్థానములలో ప్రమేయము కల్పించి మార్పులు కలిగించుటయే. పరపూర్ణ మానవ నిర్మాణమునకు యీ మార్పులు చాలా ఆవశ్యకము. ఈ నూతన యోగ విధఅనము వలన మార్పులు జరిగి పరిపూర్ణ మానవుడుద్భవించెను. ఇతర యోగములలో యీ మార్పులు ఊహకుకూడా అందనివై యున్నవి. ప్రతివానికి వంద సంవత్సరములాయుర్దాయమున్న దనుకొనిన, 50 సం॥ల కొక విధముగాను, మిగిలిన 50 సం॥లు మరియొక విధముగాను వుండును. 100 సం॥ల అనుభవములు పొందుటకు వీలుకలదు. ఆ విధముగా ఈ జన్మ పరంపరలను పూర్తి చేసిన మానవ స్థితిని ధాతుకళ అని అన్నారు. ఈ ధాతుకళా విధానమే బుద్ధాదులు వుపయోగించిరి . ప్రతి జీవి మొత్తము మీద 2020 జన్మలను పొందును. రెండు భాగములుగా చీలి కర్మానుభవమునకు వచ్చిన అణువు ఒక్కొక్క దానికి 2020 చొప్పున రెండింటికి కలిపి 4040 తీసికొనును. ఇవియే నాడీ అంశములు. మన దేశములో ఈ నాడీ అంశలపై ఆధఅరపడి అనేక నాడీ గ్రంధములు పూర్వ ఋషులచే వ్రాయబడినవి. ఇవి వ్రాయబడిన కాలమునకు, యిప్పటికి చాలా అంతరము కలదు. అందువలన భూతకాలము గురించి చెప్పినంత రూఢిగా భవిష్యత్ జన్మల గురించి చెప్పబడుటలేదు. చెప్పిననూ జరుగుట లేదు. దీనికి కారణము ప్రకృతిలో జరుగుతున్న పరిణామ క్రమమును అర్ధము చేసికొన లేనందువల్లనే, జీవి పూర్ణ అస్వతంత్రుడు కాదు . ఒక పని చేయుటలో ఎక్కువ స్వతంత్రములేదు. దేశము, కాలము, సమఘము అనునవి జీవి స్వతంత్రతను తగ్గించును లేక కట్టడి చేయును . కాని ఒక పని మానుకొనుటకు మానవుడు ఎప్పుడూ స్వతంత్రుడే. అనగా పాజిటివ్ కర్మలో స్వతంత్రత ఎక్కువ. ఈ యోగాధ్యాయము పుర్ణ ప్రజ్ఞ, చిరజీవనము, పూర్ణ స్వాతంత్ర్యము, అస్వతంత్రత అనేది బ్రహ్మత్వ లక్షణము కాదు. ఏ అవధులు వుండకూడదు. అయితే స్వతంత్ర్యత అనునది బాధ్యత రహిత స్థితి కాదు.

స్వైరవిహారము కాదు. విశ్వ కళ్యాణమునకై , సమస్త ప్రాణులకై, యివ్వబడే ఒక ప్రతిపత్తి మాత్రమే .

**మాష్టరుగారు నడిపిన యోగవిధానము** :

ఈ యోగమును మాష్టరుగారు 1910 సంII మే నెల 29 వ తేదీన ప్రారంభించిరి. మాష్టరుగారు యీ యోగమును మిత్రమండలి అని అన్నారు. ఆయనను మొదటి మీడియంగా వ్రాసుకొని వున్నారు. మాష్టరుగారికి సలహా యిచ్చుట అనేది M. T. A అనే వారిచేత జరిగినది. కాని, మాష్టరుగారు నోట్సునందు M. T. A ను ఒక వ్యక్తిగా కాక ఒక లెవెలుగా చెప్పియున్నారు, అయితే సింబల్‌లో M. T. A కు ఒక ప్రత్యేక స్థానమున్నది. మాస్టర్ M. T. A మాష్టర్ C. V. V నమస్కారమ్స్ అని ప్రార్ధనలు చేసిరి. కాబట్టి మాష్టరుగారికి M. T. A మాష్టరుగాను, యోగమీడియములకు C. V. V గారు మాష్టరుగను వ్యవహరించిరి. యోగములో చేరిన వారందరికి మీడియమ్ అని పేరు పెట్టిరి. మాష్టరుగారి వద్దకు వచ్చి యోగోపదేశము పొందినవారు 750 మంది. తరువాత వచ్చిన వారికి లింక్ యిచ్చిరే కాని మీడియములుగా చేర్చుకొనలేదు, పరోక్షముగా 250 మంది యీ యోగములో మీడియములుగా పనిచేసిరి, అందరు కలిసి 1000 మంది. ఈ వేయిమందిని సహస్ర దళ పద్మములోని వెయ్యి రేకులుగా తీసికొంటే సహాస్రారములోని కేంద్రవర్తి యగు పరబ్రహ్మయే మాష్టరుగారుగా గుర్తించవలెను. ఇందులో కొంత తికమక వున్నది. మాష్టరుగారు ఆదిబ్రహ్మయా ? పరబ్రహ్మయా ? ఆదిబ్రహ్మతత్వము వచ్చిననూ పరబ్రహ్మ స్థానములో కూర్చుని సాంప్రదాయ పద్ధతిలో సాగించిరి . ఇది సాంప్రదాయము .

గురుర్విష్ణు, గురుబ్రహ్మ, గురుదేవో మహేశ్వరః, గురుసాక్షాత్ పరబ్రహ్మ, తస్మై శ్రీ గురవే నమః . ఇది సాంప్రదాయ గురుపూజా విధానము . ఇచట కూడా అంతే . మాష్టరుగారు 1910 లో వచ్చిన కామెట్ ద్వారా విశేష శక్తిని పొందియుండిరి. ఆశక్తి వారి కుండలిని స్థానములో ప్రతిష్టితమైనది. వారు కుండలిని యోగ విధానములో దీనిని మీడియముల కందరకు పంచియిచ్చి యీ యోగ విధానమున వారిలోనే వుండి నడిపినవారైరి. యే "వ్యూ"తో లేక వుద్దేశ్యముతో లేక ధ్యేయముతో వారు మనుజ జన్మను తీసుకున్నారో , దానిని మీడియముల కుండలినీలలో ప్రతిష్ఠితము చేసియున్నారు. ఈ యోగ విధానములో వైబ్రేషన్ అనగా కంపనములు యేర్పడును. ఈ కంపనముల ద్వారా మీడియముల దేహములలో యోగవిధానము పనిచేయుచున్నది. కుండలినిలో వున్న ప్రకృతి సంబంధమైన కర్మలను బయటకు వెళ్ళ గొట్టడముతో నాడీమండలము వుత్తేజితమై ప్రకంపనలు యేర్పడును. ప్రాకృతిక సంబంధమగు అన్ని కర్మల విశేషములు తొలగి, ఆది సంకల్పము మాత్రమే కుండలిని కేంద్రమందు మిగిలిన ప్రకంపనలు అగును. కనుక ఈ వైబ్రేషన్ అనేది యోగవిధాన సూచకములే కాని యోగ ధ్యేయము కాదు. కుండలిని కేంద్రమందు ఆదిస్థితి ఏర్పడిన ఆనందమే కాని చలనము వుండదు. ఈ ఆదితత్వమునే "మైత్రి" అని అన్నారు . ఈ సృష్టిలో వున& ద్వంద్వ ములు అన్నియు వాటంతట అవియే నశించి పూర్ణమానవస్థితిని అభ్యాసకులు పొందుచున్నారు. మానవుని యందు, ప్రకృతియందు పూర్ణత్వమేగాని , నిర్గుణము గాని, శూన్యముగాని వుండదు, అంతా లోపరహిత సగుణమే అగుచున్నది. దానివలన అమృతత్వ సిద్ధి కలుగుచున్నది. దీనివల్ల పూర్ణ స్వతంత్రత ఏర్పడుచున్నది. పూర్ణప్రేమతత్వము వికసించు చున్నది. ఈ యోగ సాధన చేసిన వారందరు యీ స్థితికి వచ్చినారు అని చెప్పుటకు వీలు లేదు. కాలక్రమమున అందరకు ప్రాప్తించును. ఇంకను వ్యవధి వున్నది. ఏ ప్రకృతి తత్వము దీనిని పొందవలెనో ఆ ప్రకృతి తత్వము దీనికనుగుణముగా మారవలయును కదా. ఇట్లగుట మాత్రము నిశ్చయము, ఆదిబ్రహ్మ సంకల్పమునకు ఆదిశక్తి తోడ్పాటు కలదు. అయితే అనేక లెవెల్స్ కలవు. సృష్టిలో శూన్యము, నిర్గుణము, యేదో ఒకటి దీని కడ్డుగనే వున్నది. ఇంతవరకు యిట్లానే జరుగుచున్నది. ఎప్పుడైతే ప్రకృతి ద్వారా కామెట్ వచ్చి భౌతికమునకు ఆనందశక్తిని యిచ్చినదో అప్పటినుండి ప్రకృతితత్వ సంఘీభావము ఏర్పడినట్లు మనము గ్రహించవచ్చును. ఈ కామెట్ వలన వచ్చిన మహాశక్తిని భూమి గ్రహించి, మానవుడు గ్రహించి నూతన మానవ నిర్మాణమునకు నాంది పలుకుచున్నాడు. కనుక ఇది శుభసమయము. మృత్యువును జయించదలచుకొనిన వారు యీ యోగవిధానము ననుసరించుట అవస్యకర్తవ్యము. మృత్యు రహిత స్థితికి, పూర్ణ స్థితికి యింతకానా& గొప్ప మార్గము లేదు. పూర్వ యోగవిధానము లన్నియూ కుండలినీ

శక్తిపై ఆధారపడియున్నవి. ఈ యోగ మార్గములో కుండలిని పూర్ణ నిర్మాణ క్రియ వున్నది. ఈ యోగ విధానము వలన తొలుత మారవలసినది కండలినియే. మారుట అనేది యిప్పటివరకు కుండలిని స్వభావము. మారుట అనేది లేకుండా స్థిరత్వము కలిగియుండుట బ్రహ్మతత్వము. మారుటలో సత్యము స్థిరముగా నిలువదు. కనుక కుదలిని శక్తికి పూర్ణత్వము యిచ్చి మార్పులేని సృష్టివిధానము నిర్మించుట యీ యోగధ్యేయము.

ప్రకృతి సంబంధముగా సృష్టి జరిగినంతకాలము మార్పు సహజము. ఈ మార్పు వల్లనే కాలము, దూరము, దేశము ఏర్పడుచున్నవి. లోకాలోకము లేర్పడుచున్నవి. మార్పులేని స్థితి వచ్చినచో లోకాలోకములు నశ్వరము, అస్వతంత్రత, అసంపూర్ణత్వము, విధి అనునవివయిక యీ మానవ వర్గమునకుండవు. ఈ యోగము మానవ మేధస్సు కందనిది. అభ్యసించి తెలుసుకోవలసినదే కాని తర్క మీమాంసల కవకాశము లేదు. కార్య కారణ వ్యత్యాసములేదు. కొందరు ప్రశ్నించవచ్చును. ఈ మానవ వర్గమునకు మీరు చెప్పిన పూర్ణత్వము వచ్చినచో ఆ తరువాత ఏమగును అని, ఇంతకుముందు జరిగిన సృష్టికి మానవ సమ్మతిని తీసికొనబడి వుండలేదు. విశ్వములో మానవులే కాక అనేక ప్రాణు లున్నవి. అనేక బ్రహ్మాండము లున్నవి. ఎక్కడ ఎట్లా యీ సృష్టి విధానము జరుగవలెనో, ఆది సంకల్పమెట్లున్నదో అట్లే జరుగును . ఇప్పటినుండి ఆ విషయములను తర్కించ నక్కరలేదు. తర్క విజ్ఞానము, విజ్ఞాన విశేషమైనదే కాని పదార్ధ మునకు సంబంధించినది కాదు. తర్కము మనస్సునకు సంబంధించినది లేక బుద్ధిక సంబంధించినది. సృష్టి భౌతిక మునకు సంబంధించినవి. పంచేంద్రియములున్నవి. పంచ భూతములున్నవి. ఉన్నవాటిని వున్నట్లు వుంచుకొనుట మంచిది. యెందుకు వున్నది అనే ప్రశ్న వల్ల ప్రయోజనమేమిటి కనుక యీ యోగమునకు అనుష్టానమే ప్రధానము. వాదప్రతివాదములతో కాలము వృధా చేసికొనుట మంచిది కాదు. మానవుడు ప్రకృతిని శోధించి , రహస్యములను తెలిసికొని, మారణాయుధములను తయారుచేసి తన వునికకే భంగము కలుగజేసుకొనుచున్నాడు. మానవుడు తన లోపములను తెలిసికొని పూర్ణస్థితిని పొందుటకు ప్రయత్నించిన కాని, సృష్టి నిలువదు. మానవుని మనుగడకై భూమి వుండవలెను. యే సుగుణసంపత్తిచే మానవుడు పూర్ణుడగునో అవి, అభివృద్ధి పొందవలెనుగాని, రాక్షసత్వ లక్షణములను పొందికాదు. ఇప్పుడున్న విధానము ఆత్మహత్యాసదృశము. మానవుడే మానవతకు మానవ మనుగడకు స్వస్తిచెప్పి మారకుడగుచున్నాడు. అందువలన మానవుని మనో ప్రవృత్తులు మారవలెను. మానవునిలో దివ్యత్వము ఏర్పడవలెను. ప్రేమ సంఘీభావము, నిష్కపటత్వము , నిర్మలత్వము పొంది మానవుడు తాన్ను తాను వుద్ధరించుకొనవలెను.

## 15. మాష్టరుగారు యోగము నడిపిన పద్ధతి.

మాష్టరుగారు యీ యోగమును కుంభకోణములో 1910 మే నెల చివరినుండి 1922 మే నెల ముదటి వారము వరకు నడపిరి. ప్రథమములో ఏడుగురు మీడియములు యోగమును8 ప్రారంభించిరి. క్రమతః మీడియముల సంఖ్య పెరిగినది. మీడియములు మాష్టరుగారికి కొంత ఫీజు చెల్లించి ప్రతినెల 0–50 పైసల చొప్పున చందాయిచ్చి యోగమును ఒక స్కూలు వలె నడుపుటకు సహాయపడిరి. మాష్టరుగారి యింటి ఎదురుగావున్న స్థలములోనే యీ యోగ స్కూలును నడిపిరి. ఇప్పటికినీ ఆ యోగా స్కూలు అచటనే వున్నది. ప్రథమములో ఫీజు రూ.7–00 మాత్రమే. చివరకు రూ.15–00 ల బరకు పెంచవలసి వచ్చినది. మీడియముల కందరకు ప్రింటెడ్ పేపర్ యిచ్చెడివారు. వాటిలో మీడియములు తమ అనుభవములను, ప్రతి దిము వారు చేసిన కోర్సులు వ్రాసెడి వారు. సంవత్సరమున కొక పర్యాయము పిలువబడే "మేకాల్" సందర్భములో డైరీలు కూడా తీసికొని వచ్చెడి వారు. వాటిని చూచి ఎవరు ఎవరు ఎంత అభివృద్ధిచెందిరో తెలిసికొని వారిలో యేవైనాట డిఫెక్ట్స్ అనగా లోపములు మానసికమైననూ, దైహికమైననూ వుంటే రెక్టిఫై చేసెడివారు. బాధలు నివారణలయ్యేడివి. యేదైననూ సలహాలవసరమైన చెప్పెడివారు. ప్రవర్తన విషములో కూడా శ్రద్ధ వహించెడివారు. అందరూ కలిసి ఒకసారిగా మాట్లాడుటఇ గుంపులుగాచేరి ప్రశ్నలు వేయుట సహించెడి వారు కాదు. ఒకరు మాట్లాడుచున్నప్పుడు మరియొకరు మాట్లాడుటకు వీలులేదు. శ్రీవారి ఎదుట లోకాభిరామాయణము కాని రాజకీయములుకాని మాట్లాడనిచ్చెడివారు కాదు. ఇతరులను విమర్శించుట, నిరసించుటకు వీలులేదు. స్వంత విషయములు మాట్లాడ దలచికొనినచో ఏకాంతముగా మాట్లాడెడివారు. ఇతరుల ప్రస్తావనలను రానిచ్చెడివారు కాదు.

ఎవరెవరు వచ్చినది, ఎవరు రానిది తెలిసికొనుటకు అటెండెన్స్ రిజిష్టర్ వుండెడిది. ఎవరు ఏఏ కోర్సులకు హాజరు అయినది తెలిసికొనుటకు మరియొక రిజిస్టరు వుండెడిది. అందరకు వర్తించు సలహాలను ప్రింటుచేసిన పేపరు ఇచ్చెడివారు. ప్లానెటరీ ముదలైన అన్ని కోర్సులను కుంభకోణములోనున్న వాణీ ప్రెస్‌లో ప్రింటు చేయించి మీడియముల కందరికు ప్రింటెడ్ పేపర్లు యిచ్చిరి. జనరల్ కాల్ సమయమున యోగ విషయములను గురించి ఉపన్యసించెడివారు. స్వంత డైరీ కూడా మెయిన్‌టెయిన్ చేసిరి. దానిలో యోగ సంబంధమైన ప్రతి విషయమును గురించి వ్రాసెడివారు. వాటి ఆధారముగనే యోగానోట్సును తయారు చేసిరి. చివర నాలుగు సంవత్సరములలో అనగా 1918 సం॥లో యోగా నోట్సు వ్రాయుట ప్రారంభించినటుల తెలియుచున్నది. అందువలన యోగా నోట్సులో కొంత కన్‌ఫ్యూషన్ ఏర్పడినది. 1910 సం॥లో జరిగిన సంగతులు 1918 – 1920 సం॥లో వ్రాయడమువలన కొంత తికమక ఏర్డడినది. అయితే మాష్టరుగారు వున్న రోజులలో మీడియములు ఎవరు యీయోగా నోట్సును శ్రద్ధగా చదివినట్లు కనిపించుటలేదు యోగవిషయములు చెప్పుటకు మాష్టరుగారు తొందరపడిరేగాని శిష్యులు మాత్రము త్వరపడలేదు. యోగ విధానము నందుచూపవలసిన శ్రద్ధకన్నా శిష్యులు మాష్టరుగారియందు ఎక్కువ భక్తి శ్రద్ధలు చూపినట్లు కన్పడుచున్నది. శ్రీవారి వ్యక్తిత్వ ప్రభావము వలన యోగశాస్త్ర చర్చ , యోగ విషయక విమర్శలు , విమర్శనాత్మక పరిశోధనలు మృగ్యమైనవి.

1922 వసం ॥లోశ్రీవారు భౌతికమును వదలిన తర్వాత చాలామంది మీడియములు యోగానుష్టానమును మానుకొనిరి . ఈ యోగమును గురించికూడా ఒక వ్యక్తిగత విషయముగా భావించిరి. ఇది ఒక కొత్త యోగమని గాని, ఆర్యయోగమని గానియిది పునరుద్ధరింప బడినదనిగాని మీడియములు అనుకొనలేదు.

మాష్టరుగారి మరణానంతరము కొన్ని సంవత్సరములకు కాని తిరిగి యోగానుష్టానము ప్రారంభింపలేదు.. చేరిన వారందరు తిరిగి యోగానుష్టానము చేయుటలేదు. శ్రీవారి మరణానంతరముకూడా యధావిధిగా యోగానుభవములు వచ్చుట వలన, తలచినంతనే శారీరక బాధలు తొలగుట వలన, వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యము చేకూరుట వలన నూతనో త్సాహముతో చాలామంది మీడియములు యీ యోగమును పునః ప్రారంభించిరి. అప్పటినుండి వారు మాష్టరుగారి కాతకములు, వారి వారి జాతకములు, సంహితులలో, హొరా శాస్త్రాదులలోను, నాడీ గ్రంధములలోను, చూచుకొని శ్రీవారి ఆది బ్రహ్మత్వమును తెలిసికొని, యీ యోగమహత్తును తెలిసికొని, యోగమును ప్రచారము చేయ మొదలిడిరి. ఈ యోగతత్వవిచారణ బహు క్లిష్టము . దైవమునకు మానవుడే పనిముట్టు. అందువలన మానవునథే దీనిని సాధించ గలడు. మాష్టరుగారు దీనిని రెండు మాటలలో చెప్పియున్నారు. ఆరిజన్ నెంబరు 2 భూమిపైనున్న ఒక మానవుడు. ఆరిజన్ నెంబరు 1 చలనము కలిగి మారుచున్న ఆదితత్వము. ఆరిజన్ నెంబరు 2 సంకల్పము వలన ఆరిజన్ నెంబరు 1 లో మార్పు రావలయును. మానవునుకున్న కుండలిని శక్తి "టు హార్స్ పవర్" 1910 సం ॥లో 1000 మందికి, అంటే 1000 హార్స్ పవర్‌గా పనిచేయడమటనది. దానిని అనంత హార్స్ పవర్‌గా మార్చినపుడు యీ సృష్టిలో పూర్ణత్వము, మృత్యుంజయత్వము ఏర్పడును. కనుక ఈ అనంత తత్వమును మానవుడు గ్రహించి, కుండలిని నింపి, ఒక అనంతుడు గాభూమిపై నిలచినచో యీ యోగలక్ష్యము పూర్తి అయినట్లే. ఇట్లు జరుగునా, జరుగదా, అని ఆలోచించవలసిన పనిలే దు.తప్పక జరిగి తీరును. అంతకన్నా గత్యంతరము లేదు.

మానవులు మరణానంతరము సాధించునది ఏదియులేదు – దేహములు మనకు సాధనములు. అవి వుండగనే సాధన ప్రారమభింపవలయును. ఇది ఆత్మా? అనాత్మా? విద్యా? అవిద్యా? అనే శుష్కసిద్ధాంతములు అప్రయోజనము. ఉన్నదానిని వుపయోగించుకొనుము. శరీరము క్షణికము, క్షుద్రము అని పక్కకు నెట్టివేయుట మంచిదికాదు. ఇట్లు చేయుటఆర్యేయ సాంప్రదాయముకాదు. సుఖజీవనము ఆనందము, గమ్యములు కాని యితరములు కావు. వేదములు యిట్టి మార్గములను ప్రోత్సహించుటలేదు. జ్ఞానము వల్లగాని, కర్మవల్లగాని అన్ని లోకములలో అన్ని శరీరములలో ఆనందము,జ్ఞానము పూర్ణముగా అనుభవించుట వేదసమ్మతము. నిజము చెప్పవలెనంటే అన్న మత మార్గములు యీ యోగమార్గమునేసూచించుచున్నవి. ప్రపంచయుద్ధమే వచ్చినచో, ఈ అగ్రరాజ్యములు అణుబాంబులను ప్రయోగించును. అందువలనరేడియేషన్ ఏర్పడి మానవుని, భూమిని నశింపజేయును. దీనిని కట్టుకొని మానవుడు భూమిమీద వుండవలెనంటే అణుశక్తికన్నా బలమైన శక్తిని పొందవలయును.

అట్టి శక్తిని పొందుటకు యోగమే శరణ్యము. ఈ భ్రిక్త రహిత తారకరాజ యోగవిధఅనము వలన ఈ శక్తిని పొందవచ్చును. మాష్టరుగారి నామమందు, వారు యిచ్చిన కోర్సులందు మహత్తర దివ్య శక్తి గలదు. కావున బ్రతుకు మీదఆశకలిగిన ప్రతి మానవునకు ఈ యోగానుష్టానము ఆవశ్యము, ఆచరణీయము.

## 16) మాష్టరుగారి మరణానంతరము మీడియములు యీ యోగమును నడపిన పద్ధతి :

సామాన్యులకు కావలసినది దేహ సంబంధమైన వ్యాధి నివారణ. మాష్టరుగారి జీవితకాలములో కూడా ట్రీట్మెంట్ అనగా వ్యాధి నివారణ యెక్కువగా జరుగుతూ వుండేది. అదే విధానము కొలది మార్పులతో మీడియములలో కొందరుతిరిగి ప్రారంభించిరి. అందువలన ఈ యోగమార్గము ప్రజాదరణ పొందినది. మాష్టరుగారి వద్ద చేరిన వారిలో 100 కి70 మంది రోగనివారణకై యోగాభ్యాసము చేయువారైన, తరువాత 100 కి 99 మంది రోగనివారణకే యీ యోగములోచేరుట జరిగినది.

యోగమిత్రులు ఎక్కువైనారు. సంఖ్యాబలము పెరిగినది. తమిళనాడులో **యన్ఆర్బీవీ** అనేవారు యీ యోగమునునడిపి యున్నారు. ఆంధ్రప్రదేశ్లో వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, మైనంపాటి నరసింహం పంతులుగారు యీ యోగమునుపునః ప్రారంభించి వ్యాప్తిలోనికి తెచ్చిరి.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు - తిరుపతి - యోగాస్కూలు పద్ధతి:

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు మాత్రము మాష్టరుగారి నామము జపించి ట్రీట్మెంట్ చేసెడివారు. వారు యోగా స్కూలు నడుపుట , కోర్సులు చేయించుట అనేది పెట్టుకొనలేదు.

## మైనంపాటి నరసింహంగారు యోగాస్కూలు ఒంగోలులో నడిపిన పద్ధతి :

మాష్టరుగారి అనుగ్రహము వలన , ప్రబోధముల వలన , ట్రీట్మెంట్ ప్రారంభించి , క్రమతః పరిస్థితుల ప్రభావము వలన **యంయన్** గారు (మైనంపాటి నరసింహం పంతులుగారు) యోగా స్కూలును కుంభకోణములో శ్రీవారునడపినట్లే నడపి యున్నారు. కుంభకోణములో వలెనే క్రొత్తవారికి యినిషియేషన్ యిచ్చి కోర్సులను చేయించి యీ యోగమార్గముగనే వుంచగలిగిరి. అయితే యోగవిధాన తత్పరతకన్న , రోగనివారణాసక్తులే హెచ్చుగా వుండిరి. గూడూరునమశ్శివాయగారు **యంయున్** గారిని గురించి "మా గురుదేవులు" అనే గ్రంధమును వ్రాసియున్నారు . అది చదివిన**యంయన్** గారి సంగతి పూర్తిగా పాఠకులకు , జిజ్ఞాసువులకు వివరములు తెలియును .

## 17) మాష్టరుగారి నోట్స్ -- 3-3-1920 తేదీ మాష్టరుగారు చెప్పిన టి కోర్స్ వివరణ :

అచలమైన , అంతులేని , ఆదిలోనే అనేక అణువులు స్థిరముగ వున్నవి. ఒక అనువు బయలుదేరి తనలో వున్న అనుభవ సత్యమును బహిర్గతము చేసెను. తనలో యిముడ్చుకొన్న జ్ఞానమును , యింకను యిముడ్చుకొనుటకంటే బయటకు వదలుటయే సులభము కనుక అది అట్లా జరిగినది.

దానిలోని పూర్ణ ప్రేమతత్వమే దీనికి కారణము. అందువలననే పరిణామము అన్నది మొదలైనది. ఒక అణువు , ఇంకొక అణువు , ఇంకొక అణువు మధ్యవున్న సన్నిహితదూరములే దీనికి నిదర్శనము.

ఇద్దరు ప్రేమికులు దగ్గరై తిరిగి దూరమౌతున్నారు. గ్రహించుటకు రెండవవాని దగ్గర , మొదటి దానికి యేమీ లేనపుడు దూరము జరుగును. అది తిరిగి మొదటి స్థితికి రావలెనని ప్రయత్నము చేయును. పైనుండి వచ్చిన కొత్త అణువులు ఆ స్థానమునకు వచ్చినందువలన అచ్చట స్థానములేక దూరమైన అణువు వేరు మార్గములో ప్రయాణించుచున్నది. అది వర్టికల్గా అనగా, నిలువుగా వున్న స్పేస్లో నిలచి **M.T.A** యొక్క ప్రథమ స్థితిగా మారుచున్నది. ఇట్లా 84 సార్లు జరిగినది. అదియే **.T.A** అణువు. ఆ ప్రథమ అణువు పొందిన అనుభవమే దానికి కోటింగ్ , లేక ఆవరణలై నిలచుచున్నది. అనగా ప్రథమ అణువుకు యిప్పుడు 3½ కోటింగులు ఏర్పడినవి. మూడు కుండలినులు, మూడు ఆవరణలైతే నాల్గవ కుండలినిలో సగమువరకు వచ్చిన సృష్టి దీనికి 3½ ఆవరణలు కల్పించినది. అందుకనే మనము 3½చుట్లు చుట్టుకొనివున్న కుందలినిగా ఆ ప్రథమ అణువును పిలుచుచున్నాము. 4వ కుండలినికి రాక మునుపుఆ మూడు ఆవరణలుకల కుండలినిలుగా అది నిలచి, మానవునియందు "హితు" అనే జాగాలలో నిలచి 4వ

కుండలిని అనుభవమును పొందుచున్నది. దీనిని " **K** త్రి " అందురు. మనము సాధారణముగా కుండలిని అని చెప్పుకొను చున్నదిమూలాధారమున వున్న కుండలిని. దీనిని "ద్విపతి" అందురు. **K** త్రి యొక్క సన్నిహితుల దగ్గరినుండి క్రింది కుండలినిలకుపనులను నిర్దేశించి ఆ పనులు చేయించుటయే. దీనిని "ప్రకటన" అందురు. "జటరాశి" అనే ఈథర్ ఫిల్డ్ మెంటల్ లెవెలులోరూపస్థితి వరకు పనిచేయుచున్నది. సంయమము అంటే తనలో వున్న ప్రజ్ఞతో మరియొక దాని అనుభవమును పొందుట.

మానవుని చరిత్ర హితులోవున్న **K** త్రి అనగా మూడవ కుండలినితో ప్రారంభమగుచున్నది. సాధారణముగా 4వ కుండలినిలో పొందిన అనుభవములను యిది బయలు పరచక గుప్తముగనే వుంచుచున్నది. కుండలిని భూమిగను మానవునిగను పనిచేయుచున్నది. ఒక ప్రళయము వచ్చి భూమి నశించిన , మానవుడుకూడా నశించుచున్నాడు. **T** కోర్స్ అనేదిమానవుని చరిత్రను చెప్పుచున్నది, సాధారణముగా ఈ కుండలిని విధానము (కరిగినది కాని, జరుగపోవు నదికాని) తెలుసుకొనుటకు వీలులేదు. అయితే యిప్పుడు ఈ యోగ విధానము ద్వారా తెలుసుకొనుటకు వీలుపడును. పైన చెప్పబడిన "ద్విపతి"అనే దానికి రెండు విధానములు కలవు. ఇచ్చిన పని చేయుట ఒకటైతే కొత్త పరిణామమునకు దారిచూపుట రెండవది. ఈ పరిణామములో అణువు ప్రదర్శించిన దానిని , అనగా అణువులో బహిర్గతమైనదానిని అంశ అందురు. దీనిలోయిమిడివుండి యికమీదట జరుగవలసిన పనిచేయువానిని "ఆది అంశం" అందురు.

యిది ఒక విరాటు. దానిలో ఏడు లెవెల్సు . త్రిమూర్తి స్థానము , అష్ట దిక్పాలకులు, అష్ట దిగ్గజములు, అష్ట ఆలయములు అనే ఎనిమిది కార్డినల్ పాయింట్స్ (Cardinal Points) అనేవికూడా చూపబడినవి. ఈ ద్విపతి అనే కుండలిని మానవిని కిచ్చిన జ్ఞానము. ఇదంతా నశ్వరము. శాశ్వతము కానిది. కానీ, శుద్ధ ఆత్మతత్వములో అట్లుకాదు. స్థూలము స్థిరముగా వుండవలెనని దాని సంకల్పము. అట్లు వుండుటకు కావలసిన యేర్పాటు చేయవలె. ఆత్మకు ఎట్టి ఏర్పాటు అవసరము లేదు. ఒక లెవెలులో పైనుండి పనిచేసేది ద్విపతి అయితే ఆ లెవెలులోనే క్రిందనుండి పనిచేసేది "మిత్రతి" అవుతుంది. ఈ మిత్రతి శరీరమును తయారు చేస్తుంది. ఇది శరీరములోని దివ్య శక్తులను తీసికొనివచ్చి వాటిద్వారా జాగ్రత్త స్థితిలోనే అనేక సెంటర్స్ యేర్పరచి , ఒక నూతన మానవ నిర్మాణమునకు దారిచూపుచున్నది. కుండలిని అనే ద్విపతి హితువరకు, అనగా **K** త్రి వరకు వెళ్ళగలుగును. ఆపైకి పోలేదు. హితు అనేది మానవునిలో 40వ సం ||లో ఏర్పడుచున్నది. C. V. V గారి శిష్యులలో మాత్రము ఉపదేశానంతరము మూడు సంవత్సరములలోనే ఏర్పడుచున్నది. ఈ సృష్టిలో యింతవరకు ఏర్పడిన ప్రాణికోటిలో మానవుడు ఉత్తమోత్తముడు. మూడవ కుండలిని యొక్కవర్కులో రెండు పద్ధతులు కలవు. అవి కామెట్ వల్ల ఏర్పడినవి. ఆ కామెట్‌ను సులోచన అనియు ధూమకేతువనియు పిలువవచ్చును. సులోచన అనేది ఆత్మ విషయకమైనది. ధూమకేతువు అనేది స్థూల విషయకమైనది. కనుక సృష్టిలో**K** త్రి పనిచేసినట్లే కామెట్‌కూడా మానవునిలో హితునుండి పనిచేయును.